మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 10.08.2026 | సంపుటి : 01 | సంచిక : 219 | పేజీలు : 12 | వెల : 2/- |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RAJANNA SIRICILLA | MONDAY | 10.08.2026 | Volume : 01 | Issue :219 | Pages : 12 | Cost : 2/- |


Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006



# గిరిజన అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం

- విజయవాడలో కార్యక్రమం... హాజరైన సీఎం చంద్రబాబు
- ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సీఎం పిలుపు
- జీవో నెంబర్ 3ను చట్టపరంగా కాపాడతామని ఆదివాసులకు భరోసా
- అరకు కాఫీ తరహాలో స్థానిక గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్

**అమరావతిఆగస్టు 9**
అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. దేశభక్తి అంటే కేవలం సరిహద్దుల్లో పోరాడటం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వృత్తిలో విజయం సాధించి, సమాజానికి సేవ చేయడమే నిజమైన దేశభక్తి అని ఉద్బోధించారు. ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడ అంబేద్కర్ కళావేదికలో జరిగిన సభకు చంద్రబాబు ముఖ్య

మిగతా 2లో.



స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా'

# కొత్త శక్తినిచ్చింది

- క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందన్న ప్రధాని
- ఉద్యమకారుల ధైర్యసాహసాలు, త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య
- 'డూ ఆర్ డై' సంకల్పాన్ని దేశప్రజల్లో నింపిందని గుర్తు చేసుకున్న అమిత్ షా
- ఉద్యమకారులకు నివాళులర్పించిన ప్రధాని, కేంద్ర హోంమంత్రి, యూపీ సీఎం



**ఢిల్లీ ఆగస్టు 9:**
చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య సంగ్రామానికి కొత్త శక్తిని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉద్యమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధాని పేర్కొన్నారు.ఆగస్టు విప్లవంలో పాల్గొన్న నేతలను, సమరయోధులను స్మరించుకుంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "మహాత్మా గాంధీ నాయకత్వ స్ఫూర్తితో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం

మిగతా 2లో.

# మమతా బెనర్జీ కారుపై రాళ్ల దాడి

- మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లగా ఘటన
- పోలీసుల సమక్షంలోనే దాడి జరిగిందని మమత ఆరోపణ
- దాడిని ఖండించిన బీజేపీ, తమకు సంబంధం లేదని వెల్లడి
- మరణాన్ని రాజకీయం చేస్తున్నారంటూ మమతపై సువేందు అధికారి విమర్శ



**కోల్‌కతా ఆగస్టు 9:**
పశ్చిమ బెంగాల్‌లో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న కారుపై నిరసనకారులు దాడికి పాల్పడ్డారు. కోల్‌కతా సమీపంలోని ఉత్తర 24 పరగణాల జిల్లా హాలిసహర్‌లో ఈ ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆమె కాన్వాయ్‌పై కొందరు రాళ్లు, ఇటుకలు, వాటర్ బాటిళ్లు విసిరారు.

మిగతా 2లో.

పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి

# కేసీఆర్ పరామర్శ..



- రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేత
- నల్లబెల్లిలో దివంగత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ
- హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్
- రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చెక్కులు అందజేత
- సుదర్శన్‌రెడ్డితో అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగం
- పార్టీ అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా

**నర్సంపేట ఆగస్టు 9 :** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ ప్రకటించిన రూ. 2. 25 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను కేసీఆర్ స్వయంగా

మిగతా 2లో.

రాజమండ్రి ఘటనలో గాయపడిన

# ప్రియాంక మృతి

- సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన వైనం
- మరణాన్ని ధ్రువీకరించిన వైద్యులు
- ప్రమాదానికి కారణమైన ఇద్దరు నిందితులు ఇప్పటికే అరెస్ట్



**హైదరాబాద్ ఆగస్టు 9:**
రాజమండ్రిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెడికో ప్రియాంక మృత్యువుతో పోరాడి ఓడిపోయింది. గత ఐదు రోజులుగా సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం తుదిశ్వాస విడిచింది. ఓ వైద్యురాలిగా ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రియాంక అర్ధాంతరంగా తనువు చాలించడంతో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

మిగతా 2లో.

# క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- మంత్రులకు లోకేశ్ కీలక ఆదేశాలు
- 14 రోజుల్లో 40 లక్షల కుటుంబాలను కలిసిన టీడీపీ శ్రేణులు
- కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలకు వివరణ




2లో.

# బస్సు-లారీ ఢీ..

## 35 మందికి గాయాలు!

- పామిడి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు.. 15 మంది పరిస్థితి విషమం
- బ్రిడ్జిపై నుంచి కిందకు పడిన వాహనాలు



2లో.

# నేటితో సర్ ఆఖరు

- హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు గల్లంతు?.. ఓటర్ల జాబితా సర్వేతో భారీ మార్పులు!
- సుమారు 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగింపు అంచనా
- సొంతూరిలో ఓటు హక్కుకే వలసదారుల మొగ్గు
- సనత్‌నగర్‌లో అత్యధికంగా 45శాతం ఓట్ల రద్దుకు అవకాశం
- ఆగస్టు 17న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితా




2లో.

# గిరిజన అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**మొదటిపేజీ తరువాయి**

అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... గిరిజన సమాజానికి సమగ్ర అభివృద్ధి, సంక్షేమంపై పలు కీలక హామీలు ఇస్తూ, వారి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు.

సాధారణ ఆదివాసీ కుటుంబంలో పుట్టి, అనేక కష్టాలను అధిగమించి, దేశ ప్రథమ పౌరురాలిగా అత్యున్నత శిఖరాలను అధిరోహించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని చంద్రబాబు అన్నారు. ఆమె స్ఫూర్తితో గిరిజన యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. జాతీయ జెండాతో పాటు మీ అజెండా కూడా ఉండాలని పిలుపునిచ్చారు.

"సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు. ద్రౌపది ముర్ము, అబ్దుల్ కలాం, బీఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్, నరేంద్ర మోదీ వంటి మహనీయులంతా సాధారణ కుటుంబాల నుంచి వచ్చినవారే. 'నేను ఏంటి? ఎలా ఎదగాలి? ఈ సమాజానికి, దేశానికి నేనేం ఇవ్వాలి?' అనే లక్ష్యంతో పనిచేయాలి. మీ విజయం దేశ విజయమవుతుంది.." అని ఆయన పేర్కొన్నారు. ఈ స్ఫూర్తిని వ్యాపింపజేసేందుకు ఆగస్టు 9 నుంచి 15 వరకు 'అనే నేను' పేరుతో ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్.. అరకు కాఫీ ఒక సక్సెస్ స్టోరీ**

గిరిజన ప్రాంతాల్లోని ఆర్థిక స్వావలంబనపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. తాను 25 ఏళ్ల క్రితం ఒక చిరు ప్రయత్నంగా ప్రారంభించిన అరకు కాఫీ, నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచడాన్ని ఆయన గుర్తుచేశారు. "అరకు కాఫీకి నేనే పేరు పెట్టాను. దానిని మార్కెటింగ్ చేసి, ప్రధాని నరేంద్ర మోడీ నుంచి ఆస్ట్రేలియా ప్రధాని వరకు బహుకరించి, గ్లోబల్ బ్రాండ్‌గా నిలబెట్టాను. ఇవాళ పారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాళ్లు ఉన్నాయి" అని గర్వంగా ప్రకటించారు.

ఇదే స్ఫూర్తితో సీతంపేట పసుపు, రంపచోడవరం రబ్బర్, పార్వతీపురం పైనాపిల్, తేనె, తాటిబెల్లం వంటి స్థానిక ఉత్పత్తులకు విలువ జోడించి, బ్రాండింగ్ చేసి, మార్కెటింగ్ చేసే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లోని రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సంస్థలతో 19 అవగాహన ఒప్పందాలు



(ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.

**మౌలిక వసతులు, విద్య, వైద్యానికి పెద్దపీట**

గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి నాలుగు కీలక రంగాలపై దృష్టి పెడుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, ఆదాయ మార్గాల పెంపునకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

మౌలిక వసతులు: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 2,336 గిరిజన ఆవాసాలకు మిషన్ మోడ్‌లో రోడ్ కనెక్టివిటీ కల్పిస్తామన్నారు. 'జల్ జీవన్ మిషన్' కింద 2027 డిసెంబర్ నాటికి ప్రతి గిరిజన ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాలకు సైతం టెలికాం కనెక్టివిటీ అందించి, డోలీ మోతలు లేని సమాజాన్ని నిర్మిస్తామన్నారు.

విద్య: 'తల్లికి వందనం' కింద 4.92 లక్షల మంది గిరిజన విద్యార్థులకు రూ.650 కోట్లు అందించామని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విశాఖలోని మేకవారిపాలెంలో 600 మంది విద్యార్థులతో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేసి, ఐఐటీ వంటి జాతీయ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఏటా కనీసం 100 మంది గిరిజన విద్యార్థులు జాతీయ స్థాయి సంస్థల్లో సీట్లు సాధించడమే లక్ష్యమన్నారు.

వైద్యం: పాడేరులో మెడికల్ కాలేజీతో పాటు పార్వతీపురం, రంపచోడవరం, శ్రీశైలం వంటి ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మిస్తామన్నారు. 'సంజీవిని' ప్రాజెక్ట్ ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేస్తామని, సికిల్ సెల్ అనీమియా బాధితులకు రూ.10,000 పింఛను అందిస్తూ, వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రకటించారు.

**జీవో నెంబర్ 3 పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం**

గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలు స్థానికులకే దక్కాలనే ఆశయంతో ఎన్టీఆర్ హయాంలో పురుడుపోసుకుని, తాను 2000 సంవత్సరంలో తీసుకొచ్చిన జీవో నెంబర్ 3ను కాపాడతామని చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు. సుప్రీంకోర్టులో ఈ జీవోను కొట్టివేయడానికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శించారు. "ఈ జీవోను చట్టపరంగా, రాజ్యాంగబద్ధంగా నిలబడేలా పటిష్టమైన కార్యాచరణ రూపొందిస్తాం. ఆదివాసుల హక్కుల పరిరక్షణకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆవేశంతో కాకుండా ఆలోచనతో, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని దీనిపై ముందుకు వెళతాం" అని భరోసా ఇచ్చారు.

గిరిజన ప్రాంతాలను కేవలం వెనుకబడిన ప్రాంతాలుగా కాకుండా, అపార అవకాశాలున్న ప్రాంతాలుగా చూస్తున్నామని, అక్కడి పచ్చదనం, స్వచ్ఛమైన వాతావరణాన్ని ఉపయోగించుకుని టూరిజం హబ్‌లుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రతి గిరిజన ఇల్లు 'అతిథి గృహం'గా మారాలని, తద్వారా ప్రపంచానికి ఆతిథ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి 'వికసిత్ భారత్', 'స్వర్ణాంధ్రప్రదేశ్' లక్ష్యాలను సాధించడంలో ఆదివాసీలు కీలక పాత్ర పోషించాలని, వారి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# రాజమండ్రి ఘటనలో గాయపడిన ప్రియాంక మృతి

**మొదటిపేజీ తరువాయి**

వివరాల్లోకి వెళితే, ఆగస్టు 3వ తేదీన తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలోని ప్రసాదిత్యమాల్ ప్రాంతంలో ప్రియాంక తన స్కూటర్‌పై వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపిన సురవరపు దశ్వంత్, ఆంద్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్ అనే ఇద్దరు యువకులు ఆమె స్కూటర్‌ను ఉద్దేశపూర్వకంగా మూడుసార్లు ఢీకొట్టారు. ఈ ఘటనలో ప్రియాంక తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను రాజమండ్రిలోని స్థానిక ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని కిమ్స్‌కు తరలించారు.

అక్కడ ఆమెను కాపాడేందుకు వైద్యులు తీవ్రంగా శ్రమించారు. అయినప్పటికీ ఆమె కోలుకోలేకపోయింది. శుక్రవారం మధ్యాహ్నం 3:25 గంటలకు ప్రియాంక తుదిశ్వాస విడిచినట్లు కిమ్స్ వైద్యులు ప్రకటించారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులు దశ్వంత్, ఆంద్రూలను ఇప్పటికే అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు.

కాగా, తన కుమార్తె మృతికి కారణమైన వారిపై సాధారణ ప్రమాద కేసు కాకుండా, హత్య కేసు నమోదు చేయాలని ప్రియాంక తండ్రి డిమాండ్ చేశారు. ఇది కేవలం ప్రమాదం కాదని, ఉద్దేశపూర్వకంగా చేసిన హత్యేనని ఆయన ఆరోపిస్తున్నారు. పోలీసులు కూడా సీసీటీవీ ఫుటేజీ పరిశీలించిన అనంతరం, కావాలనే ఢీకొట్టినట్టు గుర్తించారు. హత్యాయత్నం సెక్షన్లతో కేసును మరింత పకడ్బందీగా మార్చారు. ప్రియాంక స్వస్థలం తెలంగాణలోని గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్ పూర్. ఆమె ఎంబీబీఎస్ అనంతరం రాజమండ్రిలో పీజీ చేస్తోంది. ఇప్పుడు ఆమె మృతితో స్వగ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

**మెడికో ప్రియాంక కుటుంబానికి రూ.20 లక్షల సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు**

రాజమండ్రిలో కారు ఢీకొట్టిన ఘటనలో మృతి చెందిన వైద్య విద్యార్థిని ప్రియాంక కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 20 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆమె మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని, ఈ ఘటన అత్యంత విషాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి తక్షణమే రూ. 20 లక్షల సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై తాను ఇప్పటికే జిల్లా అధికారులతో సమీక్షించానని గుర్తుచేశారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ కేసులో నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి జైలుకు పంపినట్టు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న వారికి కఠిన శిక్ష పడేలా బలమైన సెక్షన్లు నమోదు చేయాలని సూచించారు.

# బస్సు-లారీ ఢీ.. 35 మందికి గాయాలు!

**పామిడి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం**

**ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు.. 15 మంది పరిస్థితి విషమం**

**బ్రిడ్జిపై నుంచి కిందకు పడిన వాహనాలు**



**పామిడి, ఆగస్టు 9:**

పామిడి మండలంలోని పొగరూరు గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఆదివారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేట్ బస్సు, ఐచర్ లారీ ఢీకొనడంతో అదుపుతప్పి బ్రిడ్జిపై నుంచి కిందకు పడిపోయాయి. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 35 మంది ప్రయాణికులు గాయపడగా.. వారిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

హైదరాబాద్ నుంచి బెంగళూరుకు సుమారు 35 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేట్ బస్సు ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో పొగరూరు సమీపంలోని 44వ జాతీయ రహదారిపైకి చేరుకుంది. అదే సమయంలో వచ్చిన ఐచర్ లారీని బస్సు ఢీకొట్టింది. దీంతో రెండు వాహనాలు అదుపుతప్పి బ్రిడ్జిపై నుంచి కిందకు పడిపోయాయి. ప్రమాదం జరిగిన వెంటనే బస్సులోని ప్రయాణికులు భయాందోళనకు గురై కేకలు వేయడంతో పరిసర ప్రాంతాల్లో కలకలం రేగింది.

**క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు**

సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహకారంతో బస్సులో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మొత్తం 35 మంది ప్రయాణికులకు చికిత్స అందించగా.. 15 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

**క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్లు**

ప్రమాద తీవ్రతకు రెండు వాహనాల క్యాబిన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇద్దరు డ్రైవర్లు క్యాబిన్లలో ఇరుక్కుపోవడంతో పోలీసులు, సహాయక సిబ్బంది గ్యాస్ కట్టర్ల సాయంతో వాహన భాగాలను తొలగించి వారిని బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు డ్రైవర్లను కూడా మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి తరలించారు.

**నిద్రమత్తే కారణమా?**

అతివేగంగా ప్రయాణించడం, డ్రైవర్లు నిద్రమత్తులోకి వెళ్లడం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే ప్రమాదానికి అసలు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ప్రమాదంలో ఎవరూ మృతి చెందలేదని, క్షతగాత్రులందరికీ వైద్య చికిత్స అందుతున్నట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా' కొత్త శక్తినిచ్చింది

**మొదటిపేజీ తరువాయి**

మన స్వాతంత్ర్య పోరాటానికి నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది. వలస పాలన నుంచి విముక్తి పొందాలన్న మన ప్రజల అచంచల సంకల్పాన్ని ఇది ప్రతిబింబించింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ స్మరించుకుంటున్నాను. వారి ధైర్యం ప్రతి భారతీయుడికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే" అని మోదీ తన సందేశంలో తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా క్విట్ ఇండియా ఉద్యమకారులకు నివాళులర్పించారు. ఈ ఉద్యమం దేశప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిందని, 'డూ ఆర్ డై' (చేయండి లేదా చావండి) అనే సంకల్పాన్ని, అద్వితీయమైన ధైర్యాన్ని వారిలో నింపిందని ఆయన గుర్తు చేసుకున్నారు. జాతి ప్రయోజనాలకు ప్రథమ స్థానం ఇస్తూ, స్వదేశీని ప్రోత్సహిస్తూ ఆత్మనిర్భర్, వికసిత భారత్ లక్ష్యాల కోసం పనిచేయడానికి ఈ రోజు స్ఫూర్తినివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సైతం ఉద్యమకారుల ధైర్యాన్ని, త్యాగాలను స్మరించుకున్నారు. 'డూ ఆర్ డై' నినాదంతో సమరయోధులు జాతీయ చైతన్యాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటానికి ఒక నిర్ణయాత్మక దిశను చూపారని ఆయన పేర్కొన్నారు. 1942 ఆగస్టు 8న బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 'క్విట్ ఇండియా' తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత ఈ ఉద్యమం ప్రారంభమైంది. అప్పుడు మహాత్మా గాంధీ 'డూ ఆర్ డై' అనే చారిత్రాత్మక పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం కఠినంగా అణిచివేసినప్పటికీ, దేశవ్యాప్తంగా నిరసనలు, సమ్మెలు వెల్లువెత్తాయి. భారత స్వాతంత్ర్య పోరాట తుది దశలో ఇది ఒక మహోద్యమంగా నిలిచింది.

## పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ..

**మొదటిపేజీ తరువాయి**



సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. నల్లబెల్లిలోని నివాసానికి చేరుకున్న కేసీఆర్, తొలుత సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. సుదర్శన్‌రెడ్డి అత్యంత సాదాసీదా జీవితం గడిపారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంచి నేత అని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లల పేరున చెరో రూ.1 కోటి, ఆయన తల్లి అమృతమ్మ సంరక్షణ కోసం రూ.25 లక్షల చెక్కులను కేసీఆర్ అందించారు. పిల్లల చదువులు, భవిష్యత్తుతో పాటు కుటుంబ సంక్షేమ బాధ్యతలను పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

కేసీఆర్ రాక సందర్భంగా నల్లబెల్లికి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసం వద్ద జనం కిక్కిరిసిపోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి, పరిస్థితిని అదుపులోకి తెచ్చి కేసీఆర్ కాన్వాయ్‌కు దారి కల్పించారు. కేసీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# మమతా బెనర్జీ కారుపై రాళ్ల దాడి

**మొదటిపేజీ తరువాయి**

పోలీసు కస్టడీలో మరణించినట్లు భావిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కార్యకర్త బిర్జూ కియోట్ కుటుంబాన్ని పరామర్శించేందుకు మమతా బెనర్జీ వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. దోపిడీ ఆరోపణలపై అరెస్టయిన బిర్జూ, పోలీసుల కస్టడీలో మరణించాడు. ఈ నేపథ్యంలో, మమత పర్యటనను వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఆమె కారును చుట్టుముట్టి, దానిపై బురద పూశారు. "చోర్ భగావో" (దొంగను తరిమేయండి) అంటూ నినాదాలు చేశారు.

ఈ దాడిపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. పోలీసుల సమక్షంలోనే గుర్తుతెలియని వ్యక్తులు తన వాహనంపై రాళ్లతో దాడి చేశారని ఆమె ఆరోపించారు. "కారు అద్దాలు మూసి ఉండటంతో ప్రాణాలతో బయటపడ్డాను. లేదంటే ఆ రాళ్లు తలకు తగిలి నా తల పగిలిపోయేది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, వారు కేవలం అధికార బీజేపీకి మాత్రమే రక్షణ కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఆమెతో పాటు ఉన్న లోక్‌సభ ఎంపీ కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ ఎంపీ డోలా సేన్ కూడా అధికారుల వైఫల్యాన్ని విమర్శించారు. ఈ ఘటనను రాష్ట్ర బీజేపీ చీఫ్ సమీక్ భట్టాచార్య ఖండించారు. ఈ దాడితో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను డిమాండ్ చేశారు. అయితే, సీఎం సువేందు అధికారి దీన్ని మమత సృష్టించిన డ్రామాగా అభివర్ణించారు. కస్టడీ మరణాన్ని రాజకీయం చేసేందుకే మమత బలవంతంగా ఆ ప్రాంతానికి వెళ్లారని ఆరోపించారు. మృతుడి కుటుంబ సభ్యులు అధికారుల తీరుపై సంతృప్తి చెందారని, మరణానికి కచ్చితమైన కారణం తెలియాలని మాత్రమే వారు కోరుకుంటున్నారని తెలిపారు. తన పర్యటనతో మమత ప్రజా జీవితానికి ఆటంకం కలిగించారని విమర్శించారు.

ఇటీవలే మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై కూడా ఆయన నియోజకవర్గంలో దాడి జరిగిన నేపథ్యంలో, తాజా ఘటనతో రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి

# నేటితో సర్ ఆఖరు

**హైదరాబాద్ ఆగస్టు 9:**

రాజధాని హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (రా×=) కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రేపటితో ఈ సర్వే కార్యక్రమం ముగియనుండగా, నిన్నటి వరకు ఉన్న సమాచారం ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో దాదాపు మూడో వంతు ఓట్లు రద్దయ్యే సూచనలు కనిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ ఆది, సోమవారాల్లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ) నుంచి ఉన్నతాధికారుల వరకు విధుల్లోనే ఉంటారని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని ఓటర్లు ఎవరైనా ఉంటే వెంటనే అందజేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసి, ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించేందుకు అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**సనత్‌నగర్‌లో సగానికి పైగా ఓట్లు రద్దు!**

ఓట్ల తొలగింపు ప్రభావం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇది అత్యధికంగా ఉంది. ముఖ్యంగా సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,030 ఓట్లు ఉండగా, వాటిలో ఏకంగా 1.16 లక్షల ఓట్లు (45.68%) రద్దయ్యే అవకాశం ఉందని అంచనా. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో 44.21%, ఎల్బీనగర్‌లో 42.19%, ఉప్పల్‌లో 40.05%, మహేశ్వరంలో 40.03% ఓట్లు జాబితా నుంచి తొలగిపోవచ్చని అధికారులు చెబుతున్నారు. అత్యల్పంగా ఇబ్రహీంపట్నంలో 21.43% ఓట్లు రద్దయ్యే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో ఈ సంఖ్యల్లో స్వల్ప మార్పులు మాత్రమే ఉండొచ్చని భావిస్తున్నారు.

**ఓట్ల తొలగింపునకు కారణాలేంటి?**

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది హైదరాబాద్‌కు వలస వస్తుంటారు. ఇక్కడే స్థిరపడి ఓటరుగా నమోదు చేసుకుంటారు. అయితే, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓటరు సర్వే జరుగుతున్న నేపథ్యంలో.. సొంత ఊరితో పాటు హైదరాబాద్‌లోనూ ఓటు హక్కు ఉన్నవారు తమ ఓటును సొంతూరిలోనే కొనసాగించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో నగరంలో ఎన్యుమరేషన్ ఫారాలను చాలామంది అధికారులకు తిరిగి ఇవ్వలేదని తెలుస్తోంది. ఇదే ఓట్ల సంఖ్య భారీగా తగ్గడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

మరోవైపు కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమకు ఇప్పటికీ ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని లక్షలాది మంది ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారంతా ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సోమవారం గడువు ముగిసిన తర్వాత తుది లెక్కలు తేలనుండగా, ఆగస్టు 17న వెలువడనున్న ముసాయిదా జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**మంత్రులకు లోకేశ్ కీలక ఆదేశాలు**

**అమరావతిఆగస్టు 9:**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం 2 ఏళ్ల నమ్మకం' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, సంక్షేమ ఫలాలను ప్రజలకు నేరుగా వివరించే ఈ కార్యక్రమం ఆదివారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. గడిచిన 14 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు 40.74 లక్షలకు పైగా కుటుంబాలను నేరుగా కలుసుకుని రికార్డు సృష్టించాయి. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3.53 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 'సూపర్ సిక్స్' హామీల అమలు తీరును, ఇతర సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అందుతున్న ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి వివరిస్తున్నారు.

ఈ కార్యక్రమ పురోగతిపై టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు ఆయన పార్టీ శ్రేణులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో తప్పనిసరిగా పర్యటించాలని, ప్రజలతో మమేకమై ప్రభుత్వ విజయాలను వివరించాలని స్పష్టం చేశారు. క్లస్టర్, మండల స్థాయి నాయకులను ఫోకస్ బూత్‌లకు అనుసంధానించి, సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి గ్రామ స్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో సమష్టిగా పాల్గొంటున్నారని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పటిష్ఠం చేయాలని టీడీపీ భావిస్తోంది.

## నల్ల పోచమ్మకు ఆషాఢ మాసం పురస్కరించుకొని ఘనంగా బోనాల ఊరేగింపు



**చిలిపిచెడ్.ఆగస్టు 9 ప్రజా వాణి :**మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం ఫైజాబాద్ గ్రామంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని నల్ల పోచమ్మ, అమ్మవార్లకు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ బద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ వీధుల్లో నిర్వహించిన బోనాల ఊరేగింపులో డప్పు వాయిద్యాల సందడి,పోతురాజుల సందడి భక్తుల జైజైధ్వానాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా బోనాల నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షిస్తూ ప్రతి సంవత్సరం బోనాల వేడుకలను మరింత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**రాయికల్;ఆగస్టు 09(ప్రజావాణి) :**ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఆదివారం నాయక్ పోడ్ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గ్రామ నాయకులు,యువకులు కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ "ఆదివాసీ జాతుల చరిత్ర, సంస్కృతి, త్యాగాల పట్ల సమాజంలో అవగాహన కల్పించేందుకే ప్రతి ఏటా ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం నిర్వహిస్తున్నామని,కొమురం భీమ్ లాంటి వీరుల స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి,ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి,వార్డు సభ్యుడు బిచ్చల ధనంజయ్,నాయక్ పోడ్ సంఘ అధ్యక్షుడు గోపి ప్రసాద్,చంచు రాజేందర్,బొమ్మెన ముత్తన్న, ఉత్కం సాయ గౌడ్, సామల్ల వేణు, రాజేందర్ గౌడ్,ఏలేటి జలంధర్ రెడ్డి,మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, కనపర్తి శ్రీనివాస్, గ్రామ సేవా సమితి సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను కలిసిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కార్యక్రమం అనంతరం చివరి రోజు బోనాల పండుగ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఇరువురు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాయికల్: ఆగస్టు09 (ప్రజావాణి) :**రాయికల్ పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ కూడలిలో ఆదివారం 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రాజేష్ యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యువతకు రాజకీయ, సామాజిక రంగాల్లో స్థానం కల్పిస్తూ ప్రజా సమస్యలపై యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాడుతోందని అన్నారు. యువతను చైతన్యవంతం చేసి కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలుసు సాయికుమార్, కర్నే భూమరెడ్డి,బొద్దుల శివ కుమార్,ఇర్ఫాన్,పడిగెల నరసింహ,కొత్తపెల్లి అరవింద్,ఇప్ప శ్రీకాంత్, కటకం సాయి తదితర యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 09**కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలే బలమైన పునాదులని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ అన్నారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొంకూరి అవినాష్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని అన్నారు. యువతను రాజకీయంగా చైతన్యవంతులను చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం యూత్ కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు యూత్ కాంగ్రెస్ కార్యక్రమాల నిర్వహణలో పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు సరైన మార్గదర్శకత్వం అందిస్తూ, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్నారని అవినాష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రావణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి రాజు, గుమ్మడి ప్రసాద్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తిరుమలేష్, జనరల్ సెక్రటరీ ఆయుబ్ మహమ్మద్, రాకేష్, ఓదెల, జూలపల్లి మండలాల అధ్యక్షులు రాహుల్, దేవేందర్‌తో పాటు పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి అందరూ సహకరించాలి

- డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య పిలుపు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 09**జీడీ నగర్: జీడీ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో నిర్మిస్తున్న భక్తాంజనేయ స్వామి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు గ్రామ ప్రజలు, కుల సంఘాల నాయకులు, దాతలు ఐక్యంగా ముందుకు రావాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య పిలుపునిచ్చారు. వార్డు సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకుల ఆహ్వానం మేరకు సూర సమ్మయ్య ఆలయాన్ని సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనుల్లో ఇప్పటికే సుమారు 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన 20 శాతం ఎలివేషన్ పనులను ఇటీవల ఎన్నికైన సర్పంచ్, వారి బృందం పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి వచ్చే విరాళాలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారితో కూడిన ఆలయ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయ పేరుతో ప్రత్యేక బ్యాంకు ఖాతా ప్రారంభించి దాతలు అందించే ప్రతి రూపాయిని అందులో జమ చేయాలని అన్నారు.



ఆ నిధులను ధూపదీప నైవేద్యాలు, పూజా కార్యక్రమాలు, ఆలయ నిర్వహణ, భవిష్యత్ అభివృద్ధి పనులకు వినియోగించాలని సూచించారు. ఈ నెల 23న గ్రామ ప్రజల సమక్షంలో ఆలయ కమిటీని ఏర్పాటు చేసి, తదుపరి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు సూర సమ్మయ్య తెలిపారు. గ్రామంలోని దాతలతో పాటు క్రషర్లు, క్వారీలు, వివిధ సంస్థలు, వ్యాపారవేత్తలు ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఆలయం ముందు ఉన్న భూమిని కొనుగోలు చేయడం, కమిటీ హాల్ నిర్మించడం, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. భవిష్యత్‌లో ఆంజనేయ స్వామికి మాలలు వేసుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గతంలో రెండు గుంటల భూమి మాత్రమే ఉండగా, ఆలయ అభివృద్ధి కోసం ప్రస్తుతం దాదాపు నాలుగున్నర గుంటల స్థలాన్ని సమకూర్చినట్లు తెలిపారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి రాముల కళ్యాణం, ఆంజనేయ స్వామి జయంతి తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించే స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. మిగిలిన ఎలివేషన్ పనులను సర్పంచ్, వారి బృందానికి అప్పగిస్తూ, ఇతర అభివృద్ధి పనులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమష్టిగా చేపట్టాలని సూచించారు. గ్రామ ప్రజలు, దాతలు, కుల సంఘాల నాయకులు ఐక్యంగా కృషి చేస్తే ఆలయాన్ని అంగరంగ వైభవంగా నిర్మించవచ్చని సూర సమ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కంకటి శ్రీనివాస్, సూర చిన్న మల్లయ్య, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చింతకింది భూమయ్య, మాజీ వార్డు సభ్యులు సట్ల లాల్ గౌడ్, పురెళ్ల చందు, నేరెళ్ల ప్రవీణ్, వేగ్గిలపు నరేష్, బూడిద కుమార్, నామాల రాయమల్లు, సోలాంకి స్వామి, నరేష్, రాజేందర్, సూర సంతోష్, బీమానపెల్లి చంద్రయ్య, చీకటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా ఆగష్టు 10న జైల్ బరోను జయప్రదం చేయండి

- సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.
- సిఐటీయూ ఆధ్వర్యంలో నర్సాపూర్ లో 2k రన్.

**నర్సాపూర్.ఆగస్టు 9 ప్రజా వాణి** కార్పొరేట్ కంపెనీలు, విదేశీ స్వదేశీ సంస్థలకు లాభాలు తెచ్చే విధంగా, సాధారణ ప్రజలు కార్మికులను మోసం చేసే విధంగా తయారుచేసిన కార్మిక కోడులు, నూతన విత్తన చట్టం, వ్యాపార ఒప్పందాలు, విబిజి రాంజీ పథకం రద్దు చేయాలని సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి బస్సు స్టాప్ వరకు 2ఏ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగష్టు 10న జైల్ బారో కార్యక్రమం జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలు కార్మికులు రైతాంగం కోసం కాకుండా కార్పొరేట్ కంపెనీలు, విదేశీ సంస్థల కోసం పనిచేస్తుందని, అందుకు ఈ చట్టాలు, పథకాలు



ఉదాహరణ తెలిపారు. నిత్యవసర సర్కుల ధరలు, విద్యా వైద్యము రోజు వారి ఖర్చులు రేపు ప్రజలు అల్లాడుతుంటే జీతాలు పెంచకుండా కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే విధంగా చట్టాలు మార్పు చేసిందని కేంద్రంలో మానవత్వం లేని ప్రభుత్వం ఉందని అన్నారు. పరిశ్రమలో, రోజువారి వీధుల్లో భద్రత ప్రమాణాలు లేకుండా చేసిందని, హెయిర్ అండ్ ఫైర్ విధానంతో కార్మిక ఉద్యోగ భద్రత ఉప్పు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత పని ప్రాంతంలో కాంట్రాక్టు నేమ్స్ నాట్స్ స్టాఫ్ పేరుతో కనీస ప్రమాణాలు పాటించకుండా ఉద్యోగ భద్రత లేని కార్మికులను నియమించుకోవాలని తెలిపిందని మండిపడరు. వ్యాపార ఒప్పందాలతో పత్తి, కోడి, పామాయిల్, బిస్కీన్ వివిధ రకాల సరుకులను పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవడానికి ఒప్పందం కుదుర్చుకొని భారత రైతులను ఆర్థికంగా దివాలా తీయించి భూమి నుండి రైతును వేరే చేసే విధంగా కుట్రలు చేస్తుందని అన్నారు. ఎరువులకు యాప్స్ తెచ్చి సబ్సిడీ తొలగించిందని, పత్తి కొనుగోలు ఎకరానికి ఏడు క్వింటాళ్లు మాత్రమే, వరిని కొనుగోలు చేయమని రైతులకు వ్యతిరేకంగా నిర్ణయాలు చేసి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పని దినాలు ఫోటోలు రాకుండా ఏర్పాటుచేసి పేదల ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసిందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రూపాలు రాయితీలు సబ్సిడీలు రుణమాఫీలు చేస్తున్న ప్రభుత్వం పేదలు కార్మికులు రైతాంగాన్ని రోడ్న వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 10 న జరిగే జైల్ భరో కార్యక్రమంలో కార్మికులు రైతాంగం ఉపాధి కూలీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాములు, ఎల్లం, శంకరయ్య, నాగయ్య, అశోక్, కుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా ఆషాఢ బోనాలు

**నంగునూరు, ఆగస్టు 9:** మండల కేంద్రంలో పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఆషాఢ బోనాల వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సమాజం మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను నెత్తిన పెట్టుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఈ సందర్భంగా పద్మశాలి సమాజం అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఆషాఢ



బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సమాజ సభ్యులంతా ఐక్యంగా ఉండి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. బోనాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. మహిళలు భక్తిగీతాలు, బోనాల పాటలు పాడుతూ ఉత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సమాజం నాయకులు,సభ్యులు,మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దాసరి రామలింగం రచ్చ సిద్దు అరగొండ శశికుమార్ పోతన వినోద్ దాసరి శ్రీనివాస్ దాసరి రవి వేముల రాజమౌళి దాసరి నర్సింలు కారకుడు మధు నాగుల గోపి గాజర్ల శ్రీనివాస్ ధర్నా హరిప్రసాద్,దీకొండ భాను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ హృదయ కలశ యాత్ర

- ధర్మపాలన, దేశ రక్షణ కోసం ప్రత్యేక పూజలు

**రాయికల్;ఆగస్టు 09 (ప్రజావాణి)**శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల్లో భాగంగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "శ్రీరామ హృదయ కలశ యాత్ర" ఆదివారం రాయికల్ మండలంలోని కట్కాపూర్ గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వికాస తరంగిణి బాధ్యులు చిలుకమర్రి శ్యామ సుందరాచారి, మాలెపు ఆంజనేయాచార్య, చెరుకు మధు శర్మ, వేల్పుల స్వామి యాదవ్ కలశాన్ని,జీయర్ స్వామివారి చిత్రపటాన్ని సర్పంచ్



పడాల పూర్ణిమ తిరుపతి,సల్లూరి తిరుపతి,న్యాయవాది మాదం మల్లేష్ యాదవ్ లకు అందజేశారు."జై శ్రీరామ్" నామస్మరణలతో గ్రామపంచాయతీ నుండి ఆలయం వరకు ఊరేగింపుగా బయలుదేరారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, వికాస తరంగిణి బాధ్యులు మాట్లాడుతూ జూలై 29 నుంచి అక్టోబర్ 26 వరకు 90 రోజులపాటు గ్రామాల్లో శ్రీరామ పాదయాత్ర,సత్సంగాలు,విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో వర్షాలు కురవాలని, ధర్మపాలకులు రక్షించబడాలని, భారత్ విశ్వగురువుగా ఎదగాలని ఈ యాత్ర ఉద్దేశమన్నారు. ఈ కలశాలను హైదరాబాద్‌లో జరిగే జీయర్ స్వామివారి సప్తతి ఉత్సవాల్లో 1008 కలశాలతో మహాభిషేకానికి సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాకం నర్సయ్య, కొంగరి మల్లేశం,భారతపుకిషన్,పొనకంటి దేవయ్య,మాలెపు ఆంజనేయులు, సల్లూరి కవిత, బొడ్డు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

- యూత్ కాంగ్రెస్ నాయకుల భారీ ర్యాలీ.
- హాజరైన ఎంపీ చామల కిరణ్,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎమ్మెల్యే కుంభం అనిల్.

**ఆగస్టు 09 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు:**యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదాద్రి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులందరికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా నుండి స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వాళ్ళు ప్రసంగించారు కార్య క్రమంలో






యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ గిరీష్ , జిల్లా ఇన్చార్జి కైసర్ , జిల్లా ఉపాధ్యక్షులు సాయి వరుణ్ , మున్సి పల్ వైస్ చైర్మన్ పోతాం శెట్టి మంజుల , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షు రాలు నీలం పద్మ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్ , బర్రె జాంగిర్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు,

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యువజన వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

- బెజ్జంకిలో ఘనంగా ఏఐవైఎఫ్ మండల 4వ మహాసభ
- యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి-కనుకుంట్ల శంకర్







**బెజ్జంకి,ఆగస్టు 9 (ప్రజావాణి)**కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమయ్యాయని ఏఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల శంకర్ విమర్శించారు. యువత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు నిర్దిష్ట కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ మండల 4వ మహాసభ మండల మాజీ అధ్యక్షుడు బోనగిరి శ్రావణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ ఏఐవైఎఫ్ జెండాను ఎగురవేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచడం, కాంట్రాక్టీకరణ--ఔట్‌సోర్సింగ్‌ను ప్రోత్సహించడం, నియామకాల్లో జాప్యం, విద్యా--వైద్య రంగాల వాణిజ్యీకరణ వంటి విధానాలతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని శంకర్ అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను వేగవంతం చేసి, ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.యువత హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో జరగనున్న ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు యువజన సమస్యలు, విద్య--ఉపాధి హక్కులు, రాజ్యాంగ విలువలు,ప్రజాస్వామ్య--లౌకిక భారత నిర్మాణంపై నూతన కార్యాచరణకు రూపకల్పన చేయనున్నాయని తెలిపారు.అనంతరం నూతన కమిటీ ఎన్నికమహాసభలో ఏఐవైఎఫ్ మండల నూతన కమిటీనిఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో సీపీఐ బెజ్జంకి మండల కార్యదర్శి బోనగిరి రూపేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్తో పాటు నాయకులు మిద్దె రవి, నరేష్, రాకేష్, బాబు, చరణ్, లక్ష్మణ్, బాలమల్లు, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డ్రగ్స్ రవాణాపై యాదాద్రి పోలీసుల పంజా...

- నలుగురు నిందితుల అరెస్ట్.
- 54 కోట్ల 27 కిలోల మెఫెడ్రోన్ స్వాధీనం.
- అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్.






**ఆగస్టు 09 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు**యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఆదేశాల మేరకు , జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ తయారీ , రవాణా , విక్ర యాలను అరికట్టేందుకు పోలీసులు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా బీబీనగర్ పోలీసులు , యాదాద్రి ఎస్ఓటి పోలీసులు సంయుక్తంగా భారీ ఆపరేషన్ చేదించారు. ఈ ఆపరేషన్‌లో 27 కిలోల నిషేధిత మెఫెడ్రోన్ డ్రగ్‌ను , సుమారు రూ. 54 కోట్ల విలువైన మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకుని , అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు 08.08.2026 శనివారం రోజున కొండమడుగు గ్రామ శివారులో ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, వీఎ-49-జఔ-1313 నంబర్ గల ఫార్చ్యూనర్ కారును పోలీసులు అడ్డు కుని తనిఖీ చేశారు. వాహనంలో 27 కిలోల మెఫెడ్రోన్‌తో పాటు డ్రగ్ తయారీలో ఉపయోగించే సుమారు 40 కిలోల అసిటోన్ లిక్విడ్ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల వివరాలు ఇలా..

ఏ1:- చేతన్ మధుకర్ మెష్రామ్ , వయస్సు 49, నాగ్‌పూర్ , మహారాష్ట్ర.
పాత్ర: డ్రగ్ తయారీకి ఆర్గనైజర్ , ఆర్థిక సహకారం అందించిన వ్యక్తి.

ఏ2:- ముజామల్ హక్, వయస్సు 25, మారిగావ్ , అస్సాం.
పాత్ర: డ్రగ్ తయారీలో సహకరించిన వ్యక్తి.

ఏ3:- ఆకాశ్ అశోక్ గవాండే , వయస్సు 31, నాగ్‌పూర్, మహారాష్ట్ర.
పాత్ర: డ్రగ్ అక్రమ రవాణాలో సహకరించిన వ్యక్తి.

ఏ4:- ఉపద్రష్ట రమణ మూర్తి,వయస్సు 65, చందానగర్, హైదరాబాద్.
పాత్ర: వేటుకూరి ల్యాబ్స్ ఇన్‌చార్జిగా వ్యవ హరించిన వ్యక్తి.

పరారీలో ఉన్న నిందితులు.

ఏ5:- ఎం.డి. అయూబ్ అలీ-అస్సాం ల్యాబ్ ఏర్పాటు,ముడి పదార్థాల సమీకరణ , కెమిస్ట్‌ను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర.

ఏ6:- చందా ప్రదీప్ ఠాకూర్-నాగ్‌పూర్
డ్రగ్ పెడ్లర్.

ఏ7:- గోపాల్ సిర్పట్ పటేలియా-నాగ్‌పూర్
డ్రగ్ పెడ్లర్.

ఏ8:- యేటుకూరి రామరాజు-వేటుకూరి ల్యాబ్స్ యజమాని, పీర్జాదిగూడ,మేడిపల్లి
ల్యాబ్ యజమాని. పరారీలో ఉన్న నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగు తున్నాయి.

స్వాధీనం చేసుకున్నవాటి వివరాలు..

27 కిలోల మెఫెడ్రోన్ సుమారు రూ. 54 కోట్ల విలువ , 40 కిలోల అసిటోన్ లిక్విడ్ , 06 సెల్‌ఫోన్లు , వీఎ-49-జఔ-1313 నంబర్ గల ఫార్చ్యూనర్ కారు. వేటుకూరి ల్యాబ్స్‌లోని రియాక్టర్, సెంట్రిఫ్యూజ్ , ఇతర డ్రగ్ తయారీ పరికరాలు

కేసు వివరాలు ఇలా...

నిందితులను విచారించగా, 5-8-2026 నుంచి 7-8-2026 వరకు కొండమడుగు గ్రామంలోని వేటుకూరి ల్యాబ్స్‌లో ఇతర సహచరుల సహకారంతో మెఫెడ్రోన్‌ను అక్రమంగా తయారు చేసి నట్లు వెల్లడించారు. తయారు చేసిన డ్రగ్‌ను కొండమడుగు నుంచి నాగ్‌పూర్‌కు తరలించి అక్కడ పంపిణీ చేసేందుకు ప్రయత్నిస్తు న్నట్లు ఈ విచారణలో తేలింది. నిందితుల సమాచారం మేరకు పోలీసులు వేటుకూరి ల్యాబ్స్‌కు వెళ్లి తనిఖీ చేయగా , డ్రగ్ తయారీలో ఉపయోగించిన రియాక్టర్, సెంట్రిఫ్యూజ్ తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. చట్టపర మైన ప్రక్రియ పూర్తయిన అనంతరం కంపెనీని చట్ట ప్రకారం సీజ్ చేయడానికి చర్యలు తీసుకో బడతాయి. ఈ మొత్తం ఆపరేషన్‌ను ఎన్డిపిఎస్ చట్టంలోని నిబంధనలను పాటిస్తూ , పంచుల సమక్షంలో , చట్టపరమైన విధానాలను అనుసరిస్తూ నిర్వహించారు. అరెస్ట్ చేసిన నిందితులను కోర్టులో హాజరుపరచగా, తదుపరి దర్యాప్తు కొన సాగుతోంది.

జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ సందేశం...యాదాద్రి-భువనగిరి జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ తయారీ , రవాణా మరియు విక్రయాల పై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు. యువత ను డ్రగ్స్ బారిన పడ కుండా కాపాడటం మనందరి బాధ్యత. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన వెంటనే పోలీసు లకు తెలియజేయాలి. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ ఆపరేషన్ బి. శ్రీనివాస్ నాయుడు , ఎస్డిపిఓ యాదాద్రి డివిజన్ , ఇన్‌చార్జ్ భువనగిరి డివిజన్ వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించాలి. ఈ ఆపరేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి. ప్రవీణ్ బాబు , యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఓటి ఎం. ప్రభాకర్ రెడ్డి , ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. కృష్ణయ్య , ఎన్. రమేష్ , ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తూనే ఉంటారని జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ తెలిపారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ వ్యతిరేక విధానాల పై రైతులు ఐక్య పోరాటాలను నిర్వహించాలి

- పోకల వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు



**గరిడేపల్లి ఆగస్టు 9(ప్రజావాణి)** గరిడేపల్లి మండల కేంద్రంలో ఈ రోజు జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావం ఉన్నప్పటికీ కృష్ణా నది పరివాహ ప్రాంతంలో కుండపోతగా వర్షాలు కురుస్తున్నందున కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులన్నీ నిండి జలకళను సంతరించుకుంటున్న ఈ సమయంలో కూడా, సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుకు నీటి విడుదల తేదీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించకపోవడం శోచనీయమని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నీటి విడుదల తేదీలను ప్రకటించి రైతులలో నెలకొన్న గందరగోళంను తీర్చాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నాగర్జున సాగర్ ఎగువన ఉన్న ప్రాజెక్టులన్నీ నిండి నాగార్జున సాగర్ కు కూడా వరద వస్తున్న ఈ సమయంలో ప్రభుత్వం వేరే కారణాలు చెప్పకుండా వెంటనే నీటి విడుదల తేదీలను ప్రకటించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు సాగర్ ప్రాజెక్టు కు ఎగువన వున్న ప్రాజెక్టులకు నీళ్లు రావటం తోనే, సాగుకు నీటిని విడుదల చేసినారని,మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎల్ ని నో కారణం చూపిస్తూ సాగర్ నీటిని విడుదల చేయలేమని,ఆరుతడి పంటలు వేసుకోమని చెప్పటం ఏ మాత్రం కరెక్ట్ కాదని,శ్రీశైలం నిండి సాగర్ కు నీళ్లు వస్తుంటే, వరి పంట వద్దు ఆరుతడి,పంటలేసుకోమని చెప్పటం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతా రాహిత్యం కిందికి వస్తుందని,మరియు రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చులకన భావానికి నిదర్శనమని ఆయన అన్నారు. ప్రభుత్వానికి సాగుకు నీళ్లు విడుదల చేయటం ఇష్టం లేకుంటే వెంటనే క్రాఫ్ హాలిడేను ప్రకటించి రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు బావులు, బోర్ల క్రింద ఇప్పటికే వేలాది ఎకరాలలో వరి పంట సాగు చేసుకొని వున్నారని ఆయన అన్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని భూములు వరి పంటకు అలవాటు పడినాయని వేరే పంటలు వేస్తే పండే పరిస్థితి లేదని,ఆరుతడి పంటలు అసలే పండవని, ఈ పరిస్థితులన్నిటినీ గమనంలోకి తీసుకొని ప్రభుత్వం నీటి విడుదల తేదీలను ప్రకటించాలని లేదా,క్రాఫ్ హాలిడేను ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెట్టుబడిదారీలకు వేల కోట్ల రూపాయల సబ్సిడీలు ఇస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులకు ఆర్థికంగా సహాయం చేసే విషయానికి వచ్చేటప్పటికి , ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు బాగా లేవని చెప్పడంఅలవాటుగా మారిందని, ఈ పద్ధతి మంచిది కాదని,అందరికీ అన్నం పెట్టే రైతుకు ఆర్థిక సహాయం చేయటం వలన దేశానికే మంచి జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య ఏఐటియుసి జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజన్ రెడ్డి, ప్రతాన్ని సైదులు, మండల రైతు సంఘం నాయకులు కుందూరు వెంకటరెడ్డి,పోకల ఆంజనేయులు,అంబటి వెంకటరెడ్డి,షేక్ నబి సాయిబు, పంగ గోవిందు, జానపటి శ్రీనివాస్, పీర్ సాయిబు, తాళ్ల తిరుపయ్య,మెండే వెంకన్న,పోకల సాంబయ్య, ముండ్ల కోటయ్య, పంగ సైదులు, పంగ సైదయ్య, సోమయ్య, నర్సింహారావు, మెండే లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాలు

- కౌన్సిలర్ మంథని నర్సింగ్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి: ఆగస్టు 09**ఆషాఢ మాసం చివరి ఆదివారం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ముత్యాల పోచమ్మ వాడ ప్రజల ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను ఎత్తుకొని డప్పు మేళాలు, నృత్యాల నడుమ ముత్యాల పోచమ్మ వాడ నుంచి మజీద్ మెయిన్ రోడ్, జెండా మీదుగా ముత్యాల పోచమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా తరలివెళ్లారు.అనంతరం ముత్యాల పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి పట్టణ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ బోనాల కార్యక్రమంలో ముత్యాల పోచమ్మ వాడ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. డప్పు మేళాలు, మహిళల నృత్యాలతో వాడలో పండుగ వాతావరణం నెలకొంది.

# చలో హుజూర్నగర్......




**గరిడేపల్లి ఆగస్టు 9 (ప్రజావాణి)** బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక రైతు చట్టాలు తీసుకువచ్చి భారత దేశ రైతులు కార్మికుల సంపదను విదేశీ పెట్టుబడిదారులకు లాభం చేకూరే విధంగా చేస్తుందని సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ అన్నారు రేపు ఉదయం ఆగస్టు 10 9:30 గంటలకి హుజూర్నగర్ రావాలని కార్మికులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు

# బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 9 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎచ్ బి కాలనీ డివిజన్‌లోని పలు ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.బోనాలు కేవలం అమ్మవారికి సమర్పించే నైవేద్యం మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తి విశ్వాసాలకు, తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పోతరాజుల వీరత్వం, డప్పుల దరువులు, అమ్మవారి ఘటాల ఊరేగింపులు, ఆడపడుచుల భక్తిశ్రద్ధలు తెలంగాణ జీవన సంస్కృతికి సజీవ రూపాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా మన సంస్కృతి, భాష, యాస, పండుగలు ప్రజలను ఏకం చేసిన శక్తిగా నిలిచాయని గుర్తుచేశారు.

ఈ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులను కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచులందరికీ, ప్రజలందరికీ బోనాల పండుగ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలను అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు ప్రభుదాస్ శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పరమేశ్వర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 9 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** నాచారంలో సందడిగా బోనాలు బోనాలను పురస్కరించుకొని నాచారంలో శ్రీ మహంకాళి అమ్మవారికి ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి , మెతుకు శ్రీనివాస్ రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు.ఆదివారం పరమేశ్వర్ రెడ్డి నాచారంలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ ఛైర్మన్ మెతుకు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు.అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారుఅనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, సునీల్ రెడ్డి,బాలరాజు, కృష్ణ యాదవ్, తన్నీరు రాకేష్, నర్సింగ్ రావు, ఉమ, డివిజన్ అధ్యక్షులు నూతలకంటి రాజు, సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి , రామ్ రెడ్డి మామిడాల రాజ్ రెడ్డి ,రమేష్ గౌడ్,మోహన్, శ్రీకాంత్ గౌడ్,బండారి రఘు, సంతోష్ రెడ్డి,చందు నాయక్, పూర్ణిమ, నందులాల్, షహీన్, నజ్మా, కలావతి, విజయ, జూపల్లి రాజేష్, బొల్లం నరేష్, బద్రయ్య, అశ్వత్థామ రెడ్డి, భావన గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కొత్త వెంకటేష్ గౌడ్, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# బోనాలు వేడుకలు సమగ్రతకు ప్రతీకలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 9 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** శాస్త్రీయత తో ముడిపడ్డ బోనాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలి ఎమ్ ఎల్ ఏ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు సికింద్రాబాద్ బోనాలు వేడుకలు సనాతన తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని, శాస్త్రీయత కూడా ఉన్న ఈ వేడుకలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ పరిధిలో బోనాలు సందర్భంగా వివిధ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చారిత్రాత్మక చిలకలగూడా కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. ఆలయం మర్యాదలతో పద్మారావు గౌడ్ కు అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ తెలంగాణ సంస్కృతికి బోనాలు దర్పణం పడుతుందని అన్నారు. రాజకీయాలు, కుల మతాలకు అతీతంగా బోనాలు వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. కట్ట మైసమ్మ దేవాలయానికి నిధులను సమకూర్చడంతో పాటు విస్తరణకు తగిన స్థలాన్ని కూడా సమకూర్చామని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరిగే బోనాలు వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని పద్మారావు గౌడ్ సూచించారు. నియోజకవర్గం పరిధిలోని సుమారు 212 దేవాలయాలకు దాదాపు రూ. కోటీ 12 లక్షలకు పైగా నిధులను మంజూరు చేయించమని తెలిపారు. బీ. ఆర్. ఎస్. యువ నేతలు తీగుళ్ళ కిశోర్ కుమార్, రామేశ్వర గౌడ్, తాజా మాజీ కార్పొరేటర్లు సామాల హేమ, కంది శైలజ, రాసురి సునీత, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు. మద్యం మత్తులో. మైనార్టీ యువతకు బండి ఇవ్వడం నేరం . తల్లిదండ్రులారా గమనించండి.



**గరిడేపల్లి ఆగస్టు 9 (ప్రజావాణి):** హుజూర్ నగర్ నియోజకవర్గం గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోక్సో కేస్ మరియు మాదకద్రవ్యాలు పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నాము. ముఖ్యంగా గరిడేపల్లి మండలంలో. చట్టాలపై అవగాహన లేక. ఎంతోమంది మైనర్లపై అనేక రకమైన లైంగిక ఏ దింపులు హనీ ట్రాప్స్. జరుగుతున్నాయి. కావున ప్రజల్లో అవగాహన కల్పించడం మా యొక్క కర్తవ్యం. కావున గ్రామాల్లో. యువతీ యువకులు చదువుకున్నవారు విద్యావంతులు చైతన్యమై ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేయగలరు. అట్టి కార్యక్రమానికి సంబంధించి. గౌరవనీయులైన గరిడేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ను మాకు సహకరించవలసిందిగా పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాం. కలిసి గరిడేపల్లి కి వచ్చాము. స్టేషన్లో ఉన్న అధికారికి వినతి పత్రం ఇస్తూ ప్రతి గ్రామంలో సదస్సుకు చీఫ్ గెస్ట్ గా హాజరు కాగలరని విన్నపించుకున్నాము స్టేషన్ అధికారులకు. యువకులు హాజరైన వారు. చేగువేరా ఫౌండర్ గణేష్ అంజయ్య సుధాకర్ . గణేష్ రమేష్ కృష్ణ, పాల్గొన్నారు.

## బోనాల జాతర తెలంగాణ సంస్కృతికి ప్రతీక





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 9 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకునే సాంప్రదాయ పండుగ అని బి ఆర్ ఎస్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి.అన్నారు ఆదివారం నాడు బోనాల జాతర సందర్భంగా ఆషాడ మాసం చివరి ఆదివారం మేకల మధుసూదన్ రెడ్డి ఉప్పల్ భగాయత్ లోని శ్రీశ్రీశ్రీ బొప్పన్ చెరువు కట్ట మైసమ్మ అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి బోనం సమర్పించి, ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోనాల జాతర.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిక అని పేర్కొన్నారు.అనంతరం ఉప్పల్ భగాయత్ ఫేజ్ 2 లోని అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు శ్రీ మైసమ్మ దేవాలయం లో మైసమ్మ తల్లినీ దర్శించుకుని,అదేవిధంగా ఉప్పల్ హిల్స్, కురుమ నగర్ లోని పలు దేవాలయాలను సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్ల దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది.

## ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తాళ్ళగొమ్మూరు సర్పంచ్ గుమ్మడి. కృష్ణవేణి





**బూర్గంపాడు/మన ప్రజావాణి (09 ఆగస్టు 26):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజున బూర్గంపహాడ్ మండలం తాళ్ళగొమ్మూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ గుమ్మడి. కృష్ణవేణి ఆదివాసి నాయకులతో కలిసి ఆదివాసీ జెండా ఆవిష్కరణ చేసి, ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవితో ముడిపడిన జీవితం, ప్రకృతిని దైవంగా భావించే ఆచారంతో తరతరాలుగా ప్రకృతికి హాని చేయకుండా జీవిస్తూ, జీవ వైవిధ్యాన్ని కాపాడుటలో కీలక పాత్ర పోషిస్తున్న ఆదివాసీల హక్కులను, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుటలో మనం అందరం భాగస్వాములవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించేందుకు నల్లబెల్లి కీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కు. ఘన స్వాగతం

- గుడెప్పాడు వద్ద కార్యకర్తలతో వేచి ఉన్న బివంగల నారాయణరెడ్డి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు..





**భూపాలపల్లి నియోజకవర్గం, హనుమకొండ జిల్లా, కొప్పుల:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నల్లబెల్లి కీ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు నల్లబెల్లి కు వస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పెద్ది సుదర్శన్ రెడ్డి తన ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో త్యాగాలు చేశారని, ఉద్యమ సమయంలో ఒక కన్ను కూడా కోల్పోయినప్పటికీ తెలంగాణ సాధన కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడని పలువురు కొనియాడారు. ఆయన మరణం తెలంగాణ ఉద్యమానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయనకు నివాళులర్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు, కార్యకర్తలు నల్లబెల్లి కీ చేరుకున్నారు.ఈ క్రమంలో హనుమకొండ జిల్లాలోని కొప్పుల గ్రామానికి చెందిన శాయంపేట మండల మాజీ జెడ్పీటీసీ రమాదేవి--నారాయణరెడ్డి దంపతులు తమ గ్రామం, మండలం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను సమీకరించి నర్సంపేటకు తరలివెళ్లారు. ప్రజా సేవా కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యలు, హక్కుల కోసం నిరంతరం కృషి చేసే నాయకుడిగా వంగల నారాయణరెడ్డి మంచి గుర్తింపు పొందారని కార్యకర్తలు తెలిపారు.కేసీఆర్ రాక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు వంగల నారాయణరెడ్డి తన కార్యకర్తలతో కలిసి రహదారి మార్గమధ్యంలోని గుడెప్పాడు వద్ద వేచి ఉన్నారు. తమ అభిమాన నాయకుడు కేసీఆర్కు ఘనస్వాగతం పలికేందుకు, ఆయనను కలిసేందుకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు.పెద్ది సుదర్శన్ రెడ్డి వంటి త్యాగశీలి నాయకుడికి నివాళులర్పించేందుకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం ఆయనపై ఉన్న అపారమైన అభిమానానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. కేసీఆర్ రాక సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొనగా, నల్లబెల్లి కి పరిసర ప్రాంతాలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సందడిగా మారాయి.

## జల్. జంగిల్.. జమీన్... కొమరం భీమ్ ఆశయాలు

- ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవాన్ని ం కాపాడుకుందాం : మంత్రి సీతక్క
- భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి
- ఆదివాసీ యువత విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- అశ్వారావుపేటలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (09 ఆగస్టు 26):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దానసరి అనసూయ (సీతక్క) హాజరయ్యారు. జిల్లాకు విచ్చేసిన మంత్రి సీతక్కకు ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, కొమ్ము డాన్సలతో ఆదివాసీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సీతక్క, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ తదితరులు ఆదివాసీ ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా అశ్వారావుపేట ప్రధాన కూడలికి చేరుకున్నారు. అశ్వారావుపేట ప్రధాన కూడలిలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి ఆవిష్కరించారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం కొమరం భీమ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అశ్వారావుపేటలో కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆదివాసీ జేఏసీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఆదివాసీల పోరాట చరిత్ర ఎంతో గొప్పదని మంత్రి తెలిపారు. కాకతీయుల పాలనకు వ్యతిరేకంగా సమ్మక్క-సారలమ్మ చేసిన పోరాటం నుంచి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు, నిజాం పాలనకు వ్యతిరేకంగా కొమరం భీమ్ చేసిన పోరాటాల వరకు ఆదివాసీలు తమ హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి అన్నారు. ఏ కులానికీ, ఏ ప్రాంత ప్రజలకూ వ్యతిరేకంగా ఆదివాసీలు లేరని, తమకు న్యాయంగా రావాల్సిన హక్కుల కోసం మాత్రమే పోరాడుతున్నారని స్పష్టం చేశారు.అడవిపై హక్కులు, భూమిపై హక్కులు, విద్య, ఉపాధి, గృహాలు తదితర ప్రాథమిక అవసరాలు ఆదివాసీలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆదివాసీ ప్రాంతాల నుంచి తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చే ప్రజలను అధికారులు గౌరవంగా చూడాలని మంత్రి సూచించారు. పేదలు, చదువు లేని వారు తమ సమస్యలతో వచ్చినప్పుడు వారిని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరి వినతిని ఓపికగా విని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు . ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు వివిధ శాఖల ద్వారా సుమారు రూ.1,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాల శాఖల ద్వారా నియోజకవర్గానికి అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులను మంజూరు చేయించేందుకు తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

కొమరం భీమ్ "జల్, జంగల్, జమీన్" నినాదంతో పోరాటం చేశారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు ప్రధాన అంశాలుగా నిలిచాయని తెలిపారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణలో ఆదివాసీ బిడ్డలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ యువత విద్యారంగంలో మరింత ముందుకు వెళ్లాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత అభివృద్ధి చెందితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, గోత్రాలు, జీవన విధానమే వారి అస్థిత్వమని మంత్రి సీతక్క అన్నారు. ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా తమ మూలాలను, మాతృభాషను, సంస్కృతిని, సంప్రదాయాలను మరచిపోకూడదని సూచించారు. మన భాష, మన వేషం, మన సంస్కృతి, మన సంప్రదాయాలే మన గుర్తింపు. వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలి అని మంత్రి పిలుపునిచ్చారు. కొమరం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆదివాసీ సమాజ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి సీతక్క తెలిపారు. ఆదివాసీ సమాజ విద్యాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదివాసీ సమాజంలో ఐక్యత, చైతన్యం, విద్యాభివృద్ధి పెంపొందించాలనే లక్ష్యంతో అనేక సంవత్సరాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆదివాసీ సమాజానికి స్ఫూర్తినిచ్చే కార్యక్రమమన్నారు. ఆదివాసీ యువత విద్యారంగంలో మరింత ముందుకు వెళ్లాలని, ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో కొమరం భీమ్ పేరుతో ఏర్పాటు చేయనున్న అర్బన్ పార్కును మరింత అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష ఉందన్నారు. ఆదివాసీల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం భావితరాలకు తెలిసేలా మ్యూజియం,గిరిజన విద్యా వికాశం భవనం ఏర్పాటు చేయడానికి అవసరమైన సహకారం అందించాలని మంత్రి సీతక్కను కోరారు.

ఆదివాసీ సంక్షేమం, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యత : కలెక్టర్ అంకిత్

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఆదివాసీ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. కొమరం భీమ్ వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. కొమరం భీమ్, రాంజీ గోండు, సమ్మక్క-సారలమ్మ వంటి ఆదివాసీ వీరుల పోరాట చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు విద్య, వైద్యం, మౌలిక వసతులు, ఉపాధి తదితర రంగాల్లో అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యం, ఐక్యతను పెంపొందించడంతో పాటు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పిస్తాయని కలెక్టర్ అన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగ లక్ష్మి, మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు,ఆదివాసీ జేఏసీ నాయకులు,వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు, కొండరెడ్డి, నాయకపోడు తదితర గిరిజన వర్గాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,అధికారులు,ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆభరణాల కోసం వృద్ధురాలి హత్య

- ఇద్దరు నిందితుల అరెస్టు...!
- రూ.1.50 లక్షలకు బంగారు చైన్ తాకట్టు
- ఆన్‌లైన్ బెట్టింగ్‌తో అప్పులు
- వివరాలు వెల్లడించిన ఏసీపీ తిరుపతిరెడ్డి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** బంగారు ఆభరణాల కోసం వృద్ధురాలిని హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులను కూసుమంచి సర్కిల్ పోలీసులు అరెస్టు చేశారు. పిండిప్రోలు గ్రామంలో జూలై 17 అర్ధరాత్రి జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ఆదివారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.పోలీసుల కథనం ప్రకారం.. పిండిప్రోలు గ్రామానికి చెందిన ఐతనబోయిన ప్రశాంత్ (26) చికెన్ షాప్ నిర్వహిస్తున్నాడు. మద్యపానం, ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడు. తన షాప్ సమీపంలో నివసించే వృద్ధ దంపతులను గమనిస్తూ.. వృద్ధురాలు సుగుణ మెడలో బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించాడు. వాటిని దోచుకోవాలని నిర్ణయించుకున్నాడు. జూలై 17 అర్ధరాత్రి వృద్ధురాలి ఇంట్లోకి ప్రవేశించి ఆభరణాలు దోచుకునేందుకు ప్రయత్నించాడు. ఆమె ప్రతిఘటించడంతో వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్డుతో దాడి చేసి హత్య చేశాడు. అనంతరం ఆమె మెడలోని బంగారు చైన్, నల్లపూసల చైన్‌కు సంబంధించిన బంగారు బిళ్లలను తీసుకో ని పరారయ్యాడు.దొంగిలించిన బంగారు చైన్‌ను తన వరుసకు బామ్మర్ది అయిన మహబూబాబాద్ జిల్లా మర్రిపెడ మండలం బాలినిధర్మారం గ్రామానికి చెందిన సరగండ్ల మహేష్ (20)కు ఇచ్చాడు. బ్యాంకులో తాకట్టు పెట్టి నగదు తీసుకురావాలని చెప్పాడు. మహేష్ ఖమ్మంలోని ఓ బ్యాంకులో తన పేరుతో చైన్‌ను తాకట్టు పెట్టి రూ.1.50 లక్షల రుణం పొందినట్లు దర్యాప్తులో తేలింది.

నాలుగు బృందాలతో దర్యాప్తు....?

కూసుమంచి సీఐ సంజీవ్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. కే. జగదీష్, పి. సంతోష్, జె. నాగరాజు, హరికృష్ణ, ఎస్ఐ దివ్య తదితరులు సమన్వయంతో దర్యాప్తు చేసి నిందితులను ఆదివారం ఉదయం తిరుమలాయపాలెం రోడ్డులో అరెస్టు చేశారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన సిబ్బంది పూర్ణచందర్‌రావు, శ్రీలత, కిషన్, రాంబాబు, తొంట శ్రీనులను ఉన్నతాధికారులు అభినందించారు. కేసుకు సంబంధించిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని ఏసీపీ తెలిపారు.

## మానకొండూరు కు ఎమ్మార్పీఎస్ కొత్త జోష్... మండల అధ్యక్షుడిగా మారుతిరాజు





**మానకొండూరు, ఆగస్టు 9:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎలుకపల్లి మారుతిరాజు మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగ జాతి హక్కుల సాధన కోసం మూడు దశల్లో సాగిన ఉద్యమం ఎన్నో ఫలితాలను సాధించిందన్నారు. ఎమ్మార్పీఎస్‌కు సుదీర్ఘ పోరాటాల చరిత్ర ఉందని, గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు నూతన కమిటీలను ఏర్పాటు చేసి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఎస్సీ వర్గీకరణతో పాటు 9 శాతం రిజర్వేషన్ల అమలు వంటి కీలక ఫలితాలు ఉద్యమ పోరాటాల ద్వారానే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో విద్యార్థులు, యువత ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ జాతీయ నాయకుడు రుద్రారపు రామచందర్ మాదిగ, మానకొండూరు మండల ఇన్‌చార్జి ఎలకపల్లి పౌలు మాదిగ, రోడ్డ ఆంజనేయులు మాదిగ, జేరిపోతుల సునీల్ మాదిగ, బోడ రాజశేఖర్ మాదిగ, కొండ్ర ఉదయ్ మాదిగ, రోడ్డ సునీల్ మాదిగ, కొండ్ర సునీల్ మాదిగ, ఆలకుంట అనిల్, మొరంపల్లి అశ్విత్ మాదిగ, గాజర్ల వెంకటేష్ మాదిగ, ఎలుకపల్లి అరుణ్ మాదిగ, కనకం వంశీ మాదిగ, రోడ్డ శ్రీకాంత్ మాదిగ, కొండ్ర ప్రశాంత్ మాదిగ, మహంకాళి ఆంజనేయులు మాదిగ, కొండ్ర సాయి ప్రణీత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.కావాలంటే దీనికి ఇంకా ఆకర్షణీయమైన మెయిన్ హెడ్డింగ్, సబ్ హెడ్డింగ్‌తో పత్రికలో వచ్చే విధంగా కూడా తయారు చేస్తాను.

# ఆదివాసీ సంస్కృతి పరిరక్షణకు ఐక్యంగా కృషి చేయాలి

- ఉప్పుసాకలో ఘనంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలు,.
- సర్పంచ్.వరస.మంగమ్మ , ఉపసర్పంచ్ పోదాం సుధాకర్






**బూర్గంపాడు,( ప్రజావాణి )న్యూస్ ఆగస్టు 9:**బూర్గంపాడు మండలం, ఉప్పుసాక గ్రామపంచాయతీలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ వర్స.మంగమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణపై నాయకులు ప్రసంగించారు. అనంతరం కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఆదివాసి దినోత్సవం జరుపుకున్నారు.ఆదివాసీల ప్రత్యేక సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాయకులు పేర్కొన్నారు. ఆదివాసీ సమాజ అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని, విద్య, వైద్యం, ఉపాధి తదితర రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ వరస మంగమ్మ, ఉప సర్పంచ్ పోదాం సుధాకర్, మాజీ సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కొరసా వెంకటేశ్వర్లు, అజ్మీర బాబురావు, బొల్లి రామకృష్ణ, మడకం అరుణ, ఆదివాసీ నాయకులు సబ్కం నాగేశ్వరరావు, వరస లక్ష్మయ్య, కొరసా వెంకటేశ్వర్లు, ఎడమ రామారావు, సోడే తిరుపతి, తాటి వెంకటేశ్వర్లు, పాయం సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్ లో ఎల్లమ్మ మైసమ్మ గుళ్ల ప్రారంభోత్సవం...

- అమ్మవార్ల గుళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**ఆగస్టు 09 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు**బోనాల పండుగను పురస్కరించుకొని ఆదివారం రోజున భువనగిరి పట్టణంలోని స్థానిక రైతు బజార్ లో నూతనంగా నిర్మాణం చేసిన ఎల్లమ్మ , మైసమ్మ అమ్మవార్ల గుళ్లను ప్రారంభించి ఆ తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు యాట నాగరాజు , ఉపాధ్యక్షులు దుర్గమ్మ , సత్తెమ్మ , కిష్టమ్మ , అనురాధ , అంజయ్య , వై. కృష్ణ , డి. కృష్ణ , జనరల్ సెక్రెటరీ బరిగె భాస్కర్ , జాయింట్ సెక్రటరీలు శ్రీను , శ్రీకాంత్ , కృష్ణ , ట్రెజరర్ వీరేశం , సభ్యులు నరసింహ , వెంకటేష్ , బాలరాజు , నరేందర్ , శ్రీనివాస్ , జహంగీర్ , మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు , మార్కెట్ డైరెక్టర్లు , మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , మండల , పట్టణ నాయకులు , ప్రజా ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈరోజు సాయంత్రం ఎల్లమ్మ మైసమ్మలకు బోనాలను సమర్పి స్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# కొత్త దుస్తులు లేవు.. స్వాతంత్ర్య దినోత్సవానికి విద్యార్థుల నిరీక్షణ!

- జాడలేని యూనిఫాంలు.. పాత దుస్తులతోనే బడిబాట పట్టిన చిన్నారులు



**హనుమకొండ జిల్లా,** నడికూడ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కొత్త యూనిఫాంల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం బడుల్లో చదివే విద్యార్థులకు ప్రతి విద్యా సంవత్సరంలో ఉచితంగా రెండు జతల యూనిఫాంలు అందించాల్సి ఉన్నప్పటికీ, ఇప్పటివరకు దుస్తులు అందకపోవడంతో చిన్నారులు పాత దుస్తులు లేదా సివిల్ డ్రెస్సులతోనే పాఠశాలకు హాజరవుతున్నారు.ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై సుమారు 50 రోజులు గడిచినా యూనిఫాంల పంపిణీపై స్పష్టత లేకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు అయోమయానికి గురవుతున్నారు. ముఖ్యంగా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సమీపిస్తున్న వేళ కొత్త యూనిఫాంలు అందుతాయా లేదా అన్న సందేహం నెలకొంది.

రంగుల మార్పుతో ఆలస్యం

ఈ విద్యా సంవత్సరంలో యూనిఫాం వస్త్రం రంగుల్లో మార్పులు చేయడం వల్ల సరఫరాలో ఆలస్యం జరిగిందని అధికారులు చెబుతున్నారు. బాలురు, బాలికలకు వేర్వేరు నమూనాల్లో యూనిఫాంలు కుట్టాల్సి ఉండటంతో ప్రక్రియ మరింత ఆలస్యమైనట్లు సమాచారం.

టెస్కో నుంచి వస్త్రం సరఫరా

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని మండలాలకు టెస్కో నుంచి యూనిఫాం వస్త్రాన్ని నేరుగా సరఫరా చేస్తున్నారు. అనంతరం ఆయా మండలాల ఏపీఎంల సమక్షంలో పొదుపు సంఘాల మహిళలకు వస్త్రాన్ని అప్పగిస్తున్నారు. సమైక్య సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు దుస్తులు కుట్టే బాధ్యతను అప్పగించారు.

జిల్లాలో 981పాఠశాలలు

హనుమకొండ వరంగల్ జిల్లావ్యాప్తంగా సుమారు 981 పాఠశాలలు ఉండగా, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు చదువుతున్నారు. వీరందరికీ రెండు జతల చొప్పున యూనిఫాంలు అందించాల్సి ఉంది.

అధికారుల సమాచారం ప్రకారం, యూనిఫాం వస్త్రం రెండు మూడు రోజుల్లో జిల్లాకు చేరే అవకాశం ఉంది. ఆ తర్వాత దుస్తుల కుట్టింపు వేగవంతం చేసి, మొదటి జతను వీలైనంత త్వరగా, రెండో జతను నెలాఖరులోగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు.

అయితే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నాటికైనా కొత్త యూనిఫాంలు చిన్నారుల చేతికి అందుతాయా అన్నది ఇప్పుడు తల్లిదండ్రుల్లో ప్రధాన చర్చగా మారింది. పాత దుస్తులు, సివిల్ డ్రెస్సులతోనే పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం వెంటనే యూనిఫాంలు అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రపంచం ఆదివాసి దినోత్సవం లో పాల్గొన్న మంత్రి సీత అక్క మరియు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ






**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్,ఆగష్టు 09:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు రింగ్ రోడ్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా కొమరం భీమ్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ అంకిత్ స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ ఆదివాసీ సమాజానికి ప్రత్యేకమైన జీవన విధానం సంస్కృతి సంప్రదాయాలు దేశానికి గొప్ప వారసత్వమని పేర్కొన్నారు.అడవిని తల్లిగా భావించి ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీల జీవన విధానం ఎంతో విశిష్టమైనదని అన్నారు.అడవులు కొండలు వాగులు వనరులను కాపాడటంలో ఆదివాసీల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన కొమరం భీమ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు జల్ జంగల్ జమీన్ కోసం కొమరం భీమ్ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు ఆదివాసీ సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ప్రతి కుటుంబం తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని కోరారు ఉన్నత విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో అశ్వారావుపేట నియోజకవర్గం ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ం

# తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు...

- అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరికీ సంపూర్ణంగా ఉండాలి
- అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పిస్తూ నిర్వహించుకునే వేడుక బోనాల పండుగ : గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి





**శేరిలింగంపల్లి,ఆగస్ట్ 09(మన సమగ్ర ప్రజావాణి):-**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి,ఎన్టీఆర్ నగర్,రాయదుర్గం గ్రామాల్లో ఆషాఢ బోనాల పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజలు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.ఆషాడ, శ్రావణ మాసాల్లో బోనాల పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తితో నిర్వహిస్తారని తెలిపారు.మన సంస్కృతి,సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక అన్ని అన్నారు.అమ్మవారికి నైవేద్యం సమర్పించి చీడ పీడల నుంచి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ భక్తులు గ్రామ దేవతను మొక్కుకుంటూ ఘనంగా నిర్వహించే వేడుక బోనాలు అని అన్నారు.అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు అన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీ అధ్యక్షులు,బీజేపీ పార్టీ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# లోక కళ్యాణం కోసం శ్రీరామ హృదయ కలశ పూజ

- మన ఊరు మన గుడి ట్రస్ట్ చైర్మన్ వేణుమాధవ్
- మేచరాజుపల్లిలో ఘనంగా శ్రీరామ కలశ స్వాగత యాత్ర



**ప్రజావాణి,నెల్లికుదురు:** లోక కళ్యాణం కోసం శ్రీరామ హృదయ కలశ పూజ వికాస తరంగిణి వారు నిర్వహిస్తున్నట్లు మన ఊరు మన గుడి ట్రస్ట్ చైర్మన్ నాళ్ళ వేణు మాధవ్ తెలిపారు. పాడి పంటలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఊరూరా సంబంధిత కలశ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వికాస తరంగిణి సంస్థ వారు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వద్ద నుంచి తీసుక వచ్చిన శ్రీరామ హృదయ కలశానికి నెల్లికుదురు మండలంలోని మేచ రాశి పల్లి లో మన ఊరు మన గుడి ట్రస్ట్ చైర్మన్ వేణుమాధవ్, స్థానిక సర్పంచి తూర్పాటి శంకర్ ఆధ్వర్యం లో గ్రామస్తులు మంగళ హారతులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ నామస్మరణతో గ్రామం మారుమ్రోగింది. రైస్ మిల్ సమీపం నుంచి స్థానిక హనుమాన్ ఆలయం వద్దకు ఊరేగింపుగా రామనామ స్మరణలో తీసుకువచ్చి శ్రీరామ హృదయ కలశాన్ని ఆసీనపరిచారు. గ్రామస్తులు ఒక్కో ఇంటి నుంచి 108 చొప్పున బియ్యపు గింజలను మంగళహారతులు పూజా ద్రవ్యాలతో సహా తీసుకువచ్చి శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ భక్తితో కలశంలో సమర్పించారు.సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆరోగ్యవంతమైన జీవితాలతో వెలసిల్లాలని భక్తులు భగవంతుని వేడుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి వెంకన్న గౌడ్,నాళ్ళ నళిని వేణుమాధవ్,వికాస తరంగిణి ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు

# పరకాల సీఎం సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేద్దాం

- బూత్ స్థాయి నుంచి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి





**ప్రజావాణి ఆత్మకూరు ఆగస్టు 9:**ఆత్మకూరు: ఈ నెల 16వ తేదీన పరకాల పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభను అత్యంత విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేసి, ప్రజలను పెద్ద ఎత్తున సభకు తరలించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.ఆత్మకూరు మండల కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్స్‌లో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బీఎల్ఏలు, సర్పంచులు, గ్రామ పార్టీ నూతన, పాత అధ్యక్షులు, కాంటెస్టెంట్ సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, సీనియర్ నాయకులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమిట్‌మెంట్‌తో కూడిన బలమైన ఆర్గనైజేషన్‌తో ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో సమన్వయంతో పనిచేస్తే పరకాల సీఎం సభ చారిత్రాత్మక విజయాన్ని సాధిస్తుందని అన్నారు. సభ ఏర్పాట్లు, ప్రజల రవాణా, ప్రచార కార్యక్రమాలు, బాధ్యతల కేటాయింపు తదితర అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ప్రతి కార్యకర్త తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టి భారీ సంఖ్యలో ప్రజలను సభకు తరలించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ నెల 16న జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# వడ్లగూడెం గ్రామం లో ఘనంగా ఆదివాసుల దినోత్సవం

- కొమురం భీం పోరాట స్ఫూర్తిని స్మరించుకున్న ఆదివాసులు



**వడ్లగూడెం, ప్రజావాణి న్యూస్ ఆగష్టు 09:** ప్రపంచ ఆదివాసుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దమ్మపేట మండలం వడ్లగూడెం గ్రామం లో ఆదివాసులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి దిమ్మ దగ్గర జెండా ఆవిష్కరించి కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి గిరిజనులు తమ ఐక్యతను చాటుకున్నారు.గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం పోరాడిన గొప్ప ఆదివాసీ యోధుడు కొమురం భీంను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన పోరాటానికి ప్రతీకగా నిలిచిన "జల్--జంగల్--జమీన్" నినాదాన్ని గుర్తు చేసుకుంటూ గిరిజన హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సమాజం అభివృద్ధితో పాటు తమ హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఆదివాసుల ఐక్యత, ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ధనావత్ శివకు ఘన సన్మానం

- గిరిజన సంక్షేమం, సామాజిక సేవకు గుర్తింపు



**చిన్నశంకరంపేట,ఆగస్టు09, మన ప్రజావాణి :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని ఖాజాపూర్ తాండ గ్రామానికి చెందిన సానీక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ధనావత్ శివను ఘనంగా సన్మానించారు.గిరిజన సంక్షేమం, సామాజిక చైతన్యం, యువతలో బాధ్యతా భావం పెంపొందించడం, గిరిజనులహక్కులు--సంక్షేమంపై అవగాహన కల్పించడంలో చేస్తున్న సేవలను గుర్తించి ఈ సన్మానం అందించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ కుమార్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, శ్రీ సేవాలాల్ మహారాజ్ ఏడవ తరంవారసుడు ఎస్.కే. సుబ్రహ్మణ్యం నాయక్, బంజారా ఫౌండేషన్ చైర్మన్ కమల్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ధనావత్ శివ మాట్లాడుతూ గిరిజనుల విద్య, ఉపాధి, ఆరోగ్యం, హక్కుల పరిరక్షణతో పాటు యువతలో నాయకత్వ లక్షణాల పెంపొందింపునకు తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. "మన ఊరు--మన బాధ్యత" అనే ఆలోచనతో గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యమన్నారు.తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి గిరిజన సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న సామాజిక, సాంస్కృతిక అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# భువనగిరి ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎంపీ ఎమ్మెల్యే...

● చామల కిరణ్ కుమార్ రెడ్డి,కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**ఆగస్టు 09 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ శివారు లోగల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు తోటకూర వెంకటేష్ యాదవ్ ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా పడి రైతుల జీవితాలలో వెలుగులు నిండాలని ఎల్లమ్మ తల్లి అనే ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ నాయకులు , కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కోడిమ్యాల లో యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



**మన ప్రజావాణి చొప్పదండి నియోజకవర్గం ఆగస్టు 09:** యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అజయ్ గౌడ్ మాట్లాడుతూ యువత హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేయడానికి పోరాడుతోందని అన్నారు. యువతలో నూతన ఉత్సాహాన్ని నింపుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి, మండల అధ్యక్షుడు కడారి మల్లేశం, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు చిలువేరి నారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోల్కొండ రాజు, నాయకులు కవ్వం మధు,ఆరే మధు, తిరుపతి రెడ్డి, కడారి లడ్డు, పవన్, అంతడ్పుల జలంధర్, గడ్డమీది గంగయ్య, పిడుగు లక్ష్మారెడ్డి, చిర్ర చింటూ, కోలపురం రమేష్, కంబల్ల రాజమల్లు, గుడి రమణారెడ్డి, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట 13వ వార్డులో ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు



**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 09(జోగిపేట )సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** ఆషాఢ మాసం చివరి ఆదివారం సందర్భంగా జోగిపేట పట్టణంలోని 13వ వార్డులో వెలసిన బంగారు మైసమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు బోనాలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోనాల ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో కౌన్సిలర్ పట్లూరి శివశేఖర్, మాజీ ఏఎంసీ చైర్మన్ డి.బి. నాగభూషణం, చాపల వెంకటేశం, అల్లే మహావీర్, పట్నం మురళి, పి. సత్యం, అల్లే యాదగిరి, బరుడి వీరేశం, అల్లే మహేష్, డాకూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడలో ఘనంగా 66’వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొత్తగూడ మండల ప్రతినిధి:- ఆగస్టు 09. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొప్పరి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ రూపు సింగ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, యువజన విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేసిన నాయకుల సేవలను గుర్తు చేసుకున్నారు. ?ముఖ్య అతిథిగా హాజరైన మండల అధ్యక్షుడు బానోత్ రూపు సింగ్ మాట్లాడుతూ... దేశంలో యువత పాత్ర అత్యంత కీలకమైందని, రాబోయే రోజుల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజల సమస్యలపై పోరాడుతూ పార్టీకి వెన్నుముకలా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని సూచించారు. ?యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొప్పరి కుమార్ మాట్లాడుతూ, మండలంలో యువతను ఏకం చేస్తూ.. పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ అప్పగించే ప్రతి బాధ్యతను క్రమశిక్షణ తో నెరవేరుస్తామని తెలిపారు. ?ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు సుంకర బోయిన మొగిలి, జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వర్రావు, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, కాయితోజు ఉపేంద్ర చారి, నోముల ప్రశాంత్, బోయినేని ప్రశాంత్ రెడ్డి, సిరిగిరి సురేష్, కుంజా రాకేష్, వజ్జ సాగర్, యాదగిరి కిరణ్, బోడ ఈర్య, భూక్యా రాజు, వినోద్, మోహన్, ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**శేరిలింగంపల్లి,ఆగస్ట్ 09(మన సమగ్ర ప్రజావాణి):-** ఎన్టీఆర్ నగర్ లో నల్ల పోచమ్మ తల్లి అమ్మవారి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నల్లగండ్ల డివిజన్ పల్లపు సురేందర్ మరియు రాజు నాయక్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నల్లగండ్ల డివిజన్ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

# సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాల సంక్షోభం

● సంక్షేమం పేరుకేనా? విద్యార్థుల భవిష్యత్తు సంగతేంటి?

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 9, ప్రజావాణి:** విద్య ప్రతి ఒక్కరి హక్కు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్నారు. ఇవి కేవలం వసతి గృహాలు కాదు.. పేద విద్యార్థుల ఆశలకు, వారి భవిష్యత్తు కలలకు పునాదులు.అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూస్తే అనేక హాస్టళ్లు సమస్యలతో సతమతమవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మౌలిక వసతుల కొరత, సిబ్బంది ఖాళీలు, నిర్వహణ లోపాలు, నాణ్యత లేని ఆహారం, తాగునీటి సమస్యలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. చదువుపై దృష్టి పెట్టాల్సిన విద్యార్థులు కనీస వసతుల కోసం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంటే వారి విద్యా ప్రగతి ఎలా మెరుగుపడుతుంది?

**పెరుగుతున్న విద్యార్థులు.. పెరగని వసతులు**

ప్రతి ఏడాది హాస్టళ్లలో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ అందుకు అనుగుణంగా వసతులు విస్తరించడం లేదనే విమర్శలు ఉన్నాయి. కొన్ని చోట్ల గదుల కొరతతో పరిమిత స్థలంలో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉండాల్సి వస్తోంది. పడకలు, స్టడీ హాల్స్, లైబ్రరీలు, డిజిటల్ సౌకర్యాలు వంటి అవసరాలు కూడా అన్ని హాస్టళ్లలో సమృద్ధిగా అందుబాటులో లేవు.

కొత్త హాస్టల్ భవనాల నిర్మాణంతో పాటు ఇప్పటికే ఉన్న భవనాల మరమ్మతులు, సామర్థ్య విస్తరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

**అద్దె భవనాలకు ఎప్పుడు స్వస్తి?**



ఇప్పటికీ కొన్ని సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఇరుకైన గదులు, తగినంత వంటశాల లేకపోవడం, నీటి సౌకర్యాల సమస్యలు, పరిశుభ్రత లోపాలు, భద్రతకు సంబంధించిన ఇబ్బందులు విద్యార్థులను వెంటాడుతున్నాయి. అన్ని హాస్టళ్లకు దశలవారీగా సొంత భవనాలు నిర్మించేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.

**భోజనం విషయంలో రాజీ వద్దు**

విద్యార్థులకు అందించే భోజనం వారి ఆరోగ్యంతో నేరుగా ముడిపడి ఉంటుంది. నిర్ణయించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ భోజనం అందుతున్నదా? గుడ్లు, పాలు, పండ్లు సక్రమంగా ఇస్తున్నారా? బియ్యం, పప్పులు, కూరగాయలు నాణ్యంగా ఉన్నాయా? వంటశాలలు పరిశుభ్రంగా ఉన్నాయా? అనే అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం.

ప్రస్తుత ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను సమీక్షించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, బడ్జెట్ పెంపుతో పాటు నిధుల వినియోగంపై పారదర్శకత కూడా ఉండాలి. జిల్లా అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విద్యార్థుల నుంచి నేరుగా అభిప్రాయాలను సేకరించాలి.

**వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలి**

హాస్టల్‌లో విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, విద్య, ఆరోగ్యం, ఆహారం వంటి అంశాలను పర్యవేక్షించడంలో వార్డెన్‌ది కీలక పాత్ర. అయితే ఖాళీ పోస్టులు, ఇన్‌చార్జ్ బాధ్యతలు, ఒకే వ్యక్తికి అదనపు హాస్టళ్ల బాధ్యతలు అప్పగించడం వంటి పరిస్థితులు ఉంటే పర్యవేక్షణపై ప్రభావం పడే అవకాశం ఉంది.

మంజూరైన పోస్టులు ఎన్ని? ఖాళీలు ఎన్ని? ఏ జిల్లాలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి? అనే వివరాలను ప్రభుత్వం పారదర్శకంగా వెల్లడించి, ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి.

**బాలికల హాస్టళ్లకు ప్రత్యేక భద్రత**

బాలికల హాస్టళ్ల విషయంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళా వార్డెన్లు, సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, శానిటరీ నాప్‌కిన్ వెండింగ్ సౌకర్యాలు, ఆరోగ్య పరీక్షలు వంటి వసతులు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

**పర్యవేక్షణే కీలకం**

హాస్టళ్ల నిర్వహణలో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ అవసరం. విద్యార్థులు, తల్లిదండ్రులు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసేలా ఫిర్యాదు వ్యవస్థను బలోపేతం చేయాలి. హాస్టళ్ల పనితీరు, ఆహార నాణ్యత, వసతులు, సిబ్బంది పరిస్థితిపై కాలానుగుణంగా నివేదికలు విడుదల చేయడం కూడా పారదర్శకతకు దోహదం చేస్తుంది.

సంక్షేమం అంటే కేవలం పథకాలు ప్రకటించడం కాదు.. వాటి ఫలాలు అర్హులైన విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా చూడటం. ఒక పేద విద్యార్థికి హాస్టల్ గది కేవలం నివాస స్థలం కాదు.. అతని భవిష్యత్తును నిర్మించుకునే వేదిక.సంక్షేమ హాస్టళ్లు బాగుపడితే పేద విద్యార్థుల భవిష్యత్తు బాగుపడుతుంది. విద్యార్థుల భవిష్యత్తు బాగుపడితే సమాజం అభివృద్ధి చెందుతుంది. అందుకే సంక్షేమ హాస్టళ్ల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# జాతి ఆచార వ్యవహారాలను పాటించడంలో ఆదివాసి గిరిజనులకు ప్రత్యేక స్థానం

- భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు
- గిరిజనుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నాం ఐటీడీఏ పీవో బి. రాహుల్
- గిరిజనులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలి.

**భద్రాచలం/మన ప్రజావాణి (09 ఆగస్టు 26):** కొండ కోనల్లో నివసించే ఆదివాసి నివాసి గిరిజనులు ఇతిహాస, నాగరికత, సంస్కృతి సాంప్రదాయాలను పాటించడంలో ప్రపంచ స్థాయిలో ప్రత్యేక స్థానం ఉందని, అడవులలో నివసిస్తూ వాగులు, వంకలు, అటవీ సంపదను కాపాడుకుంటూ జీవనాన్ని పొందుతారని, అటువంటి ఆదిమవాసుల గిరిజనులను ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశ జనాభా సంస్కృతి, సాంప్రదాయాలు పాటించి ఆదివాసి తెగ అంతరించిపోకుండా కాపాడుకున్న వారమవుతామని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.



ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజున భద్రాచలంలోని ఆదివాసి గిరిజన భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, గంటల దొర, మల్లుదొర, కొమురం భీం వంటి ఎందరో ఆదివాసుల ప్రాణ త్యాగాల ఫలితంగా 1982వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి నెదర్లాండ్ లో ఆదివాసీలు స్వేచ్ఛ స్వాతంత్ర్యంగా జీవించడానికి 140 దేశాల ప్రతినిధులు పాల్గొని ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ఆగస్టు 9వ తేదీ నాడు తీర్మానం చేసినందున, ఆరోజు నుండి ప్రపంచం మొత్తం మంది ఆదివాసి తెగల గిరిజనులు వారి వారి సంస్కృతి సంప్రదాయాల పరంగా పండుగల ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. ఆదివాసీల సంక్షేమానికి ఐటీడీఏ ఎంతో కృషి చేస్తుందని, ఐటీడీఏ పీవో రాహుల్ బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్య వైద్యం వ్యవసాయం మౌలిక వసతుల కల్పనకు ఎనలేని కృషి చేశారని, చిన్నారుల విద్యాభ్యాసం పునాది నుండి బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ మరియు ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థులు భవిష్యత్తులో వారి మనసులో ఉన్న గోల్ సాధించడానికి కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం అదేవిధంగా సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహణ అభ్యాసానికి పునాదులు వేశారని అన్నారు. చదువుతోపాటు క్రీడలలో ప్రావీణ్యం పొందడానికి క్రీడా మైదానాలు ఐఐటీలో సీటు సంపాదించిన విద్యార్థులకు ల్యాప్టాప్ లు అందజేతతో పాటు, పై చదువులకు ఆర్థిక సహాయం అందించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించడంతో వారు చదువులో ముందుకు వెళుతున్నారని అన్నారు. మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనుల వైద్యం పరంగా అనేక చర్యలు తీసుకుంటున్నారని, ముఖ్యంగా చర్లలో లక్షల రూపాయల వ్యయంతో ఆసుపత్రికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించి, గిరిజనులకు అన్ని రకాల వైద్య సేవలు అందే విధంగా డాక్టర్ల ఏర్పాటు అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూశారని, సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా గిరిజన మ్యూజియం, గిరిజన మహిళలకు చేయూత అందించడానికి భద్రగిరిమార్ట్, ఆదివాసి గట్టు, గోత్రాలు తెలిసే విధంగా ఇలవేల్పుల పుస్తకం రూపొందించి, గిరిజనుల గోత్రాలు తెలుసుకునే విధంగా చర్యలు తీసుకున్నారని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గిరిజనులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నందున ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఏమైనా భూ సమస్యలు ఉంటే ప్రత్యేక కమిటీని నియమించి, భూ సమస్యలు పరిష్కరించి ప్రతి పేద గిరిజనులకు పట్టాలు అందేలా చూస్తామని, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించడానికి నా వంతు సహకారం అందిస్తానని, ఏజెన్సీలో ఉన్న చట్టాలు పరిరక్షిస్తామని, ప్రతి పేదవానికి తాగునీరు, సాగునీరు ఇండ్లు, అలాగే సీతారామ ప్రాజెక్టు ద్వారా ప్రగల్లపల్లిలో ప్రత్యేక డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ప్రతి గ్రామానికి తాగునీరు, సాగునీరుతో పాటు కరెంటు సౌకర్యం కల్పిస్తామని, ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకొని రావచ్చని ఆయన అన్నారు.

అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ మాట్లాడుతూ ఐటీడీఏ పీవోగా బాధ్యతలు చేపట్టి నుండి ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తు కొరకు అనేక విధాల కృషి చేశానని, చిన్నారుల విద్యాభ్యాసం బలోపేతానికి ఉద్దీపకం ఒకటి రెండు ప్రవేశపెట్టడంతో పిల్లల యొక్క చదువు మెరుగు పడటంతో పాటు ఈ సంవత్సరం జిపిఎస్ పాఠశాలలో కొత్తగా 800 మంది పిల్లలు చేరారని అన్నారు. ఈ సంవత్సరం విద్యార్థుల యొక్క చదువు మెరుగుపడడానికి ఉద్దీపకం వర్క్ బుక్ మూడు ప్రవేశపెట్టి పిల్లలకు కాంటెజ్ ను పరీక్షలకు సిద్ధమయ్యేలా అన్ని రకాల అంశాలు ఉద్దీపకం వర్క్ బుక్ 3లో పొందుపరచడం జరిగిందని అన్నారు. అలాగే కెరీర్ గైడెన్స్ ప్రతి పాఠశాలలో ప్రారంభించి ప్రత్యేకంగా ఒకరోజు పిల్లలతో కెరీర్ గైడెన్స్ సంబంధించిన అంశాలు ఉపాధ్యాయుల చేత బోధించడం జరుగుతుందని, పిల్లలలో దాగివున్న మేధాశక్తిని వెలికి తీయడానికి టిఎల్ఎం మేళా కార్యక్రమం ఏర్పాటు చేశామని, అలాగే తెలుగు భాష దినోత్సవం రోజున క్విజ్ పోటీలు ఏకపాత్రాభినయాలు వివిధ రకాల వేషధారణలతో పిల్లలకు కవిత్వము వంటి పోటీలు నిర్వహించామని అన్నారు. ఐటీసీ సహకారముతో ఎన్ఐటి ఐఐటి సీట్ తెచ్చుకున్న పిల్లలకు 30 ల్యాప్ ట్యాబులు అందించడం జరిగిందని, దాంతోపాటు పై చదువులు చదివే పిల్లలకు 30 వేల రూపాయల నుంచి 50 వేల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. కోయ భాష ప్రతి పిల్లలు అర్థం చేసుకునే విధంగా కోయ భాష అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశామని, దాంతో చాలామందిలో మార్పు వచ్చి దరఖాస్తులు గాని, సర్టిఫికెట్లు కానీ, ఇన్విటేషన్లు గాని పోయే భాషల్లోనే ప్రచురిస్తున్నారని అన్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధమైన యువత యువకులకు గ్రంథాలయాల అభివృద్ధి కొరకు బిల్డింగుల నిర్మాణం పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టామని, ఆశ్రమ పాఠశాల గురుకులలో పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు మెడికల్ కిట్లు అందించామని, నేటి తరం యువతీ యువకులు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవడానికి తెలుసుకునే విధంగా ట్రైబల్ మ్యూజియం, భద్రగిరి మార్ట్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేత ప్రారంభించామని, మ్యూజియంకు, భద్రగిరి మార్కు మంచి ఆదరణ లభిస్తుందని, గిరిజనుల యొక్క గట్టు గోత్రాలు కట్టుబాట్లు తెలుసుకునే విధంగా కోయా ఆదివాసుల ఇలవేల్పుల చరిత్ర పుస్తకాన్ని రూపొందించి, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కచేత ప్రారంభ చేసామని అన్నారు. అలాగే ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేసిన సంవత్సరంలోనే బెస్ట్ రూరల్ టూరిజం అవార్డు, గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లి బిస్కెట్లు తృణధాన్యాలతో తయారు చేస్తున్న ఇతర రకాల ఆహార పదార్థాలకు దేశంలోనే ప్రచారము పొంది ప్రధానమంత్రి చేత మనకేబాతులో మన ప్రస్తావన రావడం జరిగిందని, దాంతోపాటు ఐటీడీఏ భద్రాచలం తరపున చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించి భారతదేశంలోని అన్ని ఐటీడీఏల కంటే మన ఐటీడీఏకు ఉత్తమ ఐటీడీఏగా ఎంపిక అవడంతో రాష్ట్రపతి చేతులు మీదుగా ఐదు లక్షల రూపాయల అవార్డు తీసుకోవడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ రంగ







సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి 2000 మందికి వృత్తి నైపుణ్యాలలో శిక్షణలు అందిస్తున్నామని దీనిని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

భద్రాచలం ఐటిడిఏ పరిధిలో ఉన్న గిరిజన గ్రామాలలో ఉన్న ప్రతి గిరిజన కుటుంబాలకు ఐటీడీఏ ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందించి వారి జీవనోపాధికి ప్రత్యేకంగా కృషి చేస్తామని ఆయన అన్నారు. అంతకుముందు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, వివిధ ఆదివాసి సంఘాల నాయకులతో కలిసి స్థానిక అంబేద్కర్ కూడలి దగ్గర ఉన్న ఆదివాసి తెగల గిరిజనుల కోసం పోరాడిన అమరవీరుల స్థూపాలకు పూలమాలవేసి, ఆదివాసి గేయము, ప్రతిజ్ఞ చేసి ఆదివాసి జెండా ఆవిష్కరణ చేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఐటీడీఏ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన క్యాలెండర్ను ఆవిష్కరించారు.

గిరిజన గ్రామాలలో విశిష్ట సేవలు, గిరిజన సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తున్న భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు, ఐటీడీఏ పీవో బి.రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బందికి గిరిజన ఐక్య కార్యవేదిక కార్యాచరణ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఏవో సున్నం రాంబాబు, ఏసీఎంఓ రమేష్, ఏటిడిఓ రాధమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, డిఎం జిసిసీ సమ్మయ్య, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మాజీ ఎంపీ మీడియం బాపూరావు, భద్రాచలం సర్పంచ్ పూణెం కృష్ణ దొర, గిరిజన సంఘాల నాయకులు పాయం రవి వర్మ, శరత్ బాబు, మురళి, రమేష్, పుల్లయ్య, వీరస్వామి, కుంజా ధర్మ, సుధారాణి, అరుణ, వెంకటరావు వీరభద్రం వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజన సంఘాల నాయకులు, పాఠశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంటలో శిథిలావస్థలో బీసీ హాస్టల్

- నూతన ఇంటిగ్రేటెడ్ వసతి గృహాన్ని నిర్మించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డిడిమాండ్.చేశారు
- సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు



**జమ్మికుంట ఆగస్టు 9 (ప్రజావాణి)** జమ్మికుంటమండల కేంద్రంలో ఐదు దశాబ్దాల క్రితం నిర్మించిన బీసీ బాలుర వసతిగృహం శిథిలావస్థకు చేరుకుందని వెంటనే బాలుర హైస్కూల్ ఆవరణలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డిడిమాండ్.చేశారుఆదివారం రోజున సిపిఎం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారుఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ 56 మంది విద్యార్థులు వసతి గృహంలో ప్రతిక్షణం బిక్కుబిక్కుమంటూ భయం భయంగా కాలం వెళ్లదీస్తున్నారని హాస్టల్ భవనం మొత్తం స్లాబు గోడలు పెచ్చులూడుతున్నాయన్నారు స్లాబ్ పై నుండి వర్షం నీరు రూముల్లోకివస్తున్నాయన్నారుడోర్లు లేని రూములు ఉండడం నిజంగాసిగ్గుచేటుఅన్నారు కిటికీలకు డోర్లు లేకపోవడం విద్యార్థులే వారి బట్టలను అడ్డుగా ఏర్పాటు చేసుకొని బస చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారుబడుగు బలహీన వర్గాల విద్యార్థులే హాస్టల్ లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారని వారికి కనీస సౌకర్యాలు కల్పించకుండా పాలక ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం శోచనీయమన్నారు 56 మంది విద్యార్థులకు కేవలం రెండు బాత్రూంలే ఉండడం మిగతా బాత్రూంలో అన్ని పనిచేయకపోవడం తో విద్యార్థులు ఆరు బయటనే స్నానాలుచేస్తున్నారన్నారువెంటనే యుద్ధ ప్రాతిపదికన మరో భవనంలోకి విద్యార్థులను తరలించాలని డిమాండ్ చేశారు స్లాబ్ పెచ్చులూడి విద్యార్థులకు ఏమైనా ప్రమాదాలు జరిగితే అధికారులే బాధ్యత వహించాల్సిఉంటుందన్నారుఇంత ప్రమాదకరంగా ఉన్న హాస్టల్ను జిల్లా అధికార యంత్రాంగం స్థానిక ఎమ్మెల్యే ఎంత మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారుప్రమాదాలు జరిగిన తర్వాత సమీక్ష చేస్తారా అని ప్రశ్నించారుపాలకవర్గ పార్టీలు రాజకీయాలు పక్కన పెట్టి విద్యార్థుల శ్రేయస్సు కోసం స్పందించాలన్నారుబాలుర హైస్కూల్ పక్కనే సువిశాలమైన ఖాళీ స్థలం ఉందని అందులోనే ఇంటిగ్రేటెడ్ నూతన హాస్టల్ నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనిడిమాండ్.చేశారుఇప్పటికిప్పుడు ఖర్చులు అంచనా వేసి రిపేర్లు చేస్తే అవి త్వరగా మళ్లీపాడైపోయేప్రమాదం ఉంటుందన్నారు ఎంతోమంది విద్యార్థులు ఈ హాస్టల్లో చదువుకొని ప్రయోజకులు అయ్యారని గుర్తు చేశారుచరిత్ర కలిగిన వసతి గృహాన్ని పాలకులు విస్మరించడంవిడ్డూరమన్నారుఈ సందర్భంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్ మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్ కమిటీ సభ్యులు దండి సతీష్ వడ్లూరి కిషోర్ కన్నం సదానందం రావుల ఓదెలు శ్రీనివాస్ మహేష్ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజిగీరి షరీఫ్ దర్గా కమిటీ నూతన ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ కరీం ఏకగ్రీవంగా ఎన్నిక





**జమ్మికుంట ఆగస్టు 9 (ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోనిబిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా ఆలై దర్గా కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ కు గత నెల 12వ తేదీనాడు దర్గా ముజావర్లు ఎన్నుకోగా నేడు పూర్తిస్థాయి దర్గా కమిటీని నియమించడం జరిగినదిదర్గా కమిటీ ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ అబ్దుల్ కరీం కార్యదర్శిగా మొహమ్మద్ ఇమ్రాన్ హుస్సేన్, కోశాధికారిగా మహమ్మద్ సర్వర్,సంయుక్త కార్యదర్శిగా మొహమ్మద్ నయీముద్దీన్,జాఫర్,షా హుస్సేన్, జబ్బర్ సభ్యులుగా మొహమ్మద్అల్తాఫ్ఇమ్రాన్,ఫరీద్ బాబాసల్మాన్,జలీల్,అలీ షరీఫ్,తాజ్,మసూద్ సమీర్,సర్వర్, గౌస్,ఖాజా పాషా, అక్రమ్ అబ్దుల్ అశు పూర్తిస్థాయి కమిటీని నేడు నియమించినట్లు ఈ కమిటీ మూడేళ్ల పాటు ఉంటుందని దర్గా ముత్తవల్లి మొహమ్మద్ అక్బర్అలీ,దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్ తెలిపినారు.ఈ సందర్భంగా దర్గా ముతవల్లి మొహమ్మద్ అక్బర్ అలీ మాట్లాడుతూ దర్గాకు వచ్చే భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలుకల్పించడంతోపాటు దర్గా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని నిరంతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన నూతన కమిటీకి పిలుపునిచ్చారు

# ఇందిరమ్మ స్ఫూర్తితో ప్రతి మహిళ ఉక్కు మహిళగా ఎదగాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ ఇతర శాఖల మంత్రి దానసరి అనసూయ
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించిన మంత్రి సీతక్క
- మహిళలు కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలి.
- మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు..
- రుణాలను సద్వినియోగం చేసుకుని ఆదాయం వచ్చే వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టాలి.
- స్థానిక వనరులను, ఆదాయ వనరులుగా మలుచుకుని మార్కెటింగ్‌పై దృష్టి సారించాలి.
- మహిళా సంఘాలు ఐక్యత, క్రమశిక్షణతో ముందుకు సాగాలి.







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (09 ఆగస్టు 26):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దానసరి అనసూయ (సీతక్క), అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదివారం రోజు అశ్వారావుపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా అశ్వారావుపేటలోని గిరిజన విద్యా వికాస కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్డిఎఫ్ 2025-26 నిధులతో రూ.25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. అనంతరం దమ్మపేట మండలం మారెప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చీపురుగూడెం గ్రామంలో 10 లక్షల నిర్మాణం వ్యయంతో నిర్మించిన స్వయం శక్తి గ్రామ మహిళా సంఘం భవనాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాయం రమాదేవి తదితరుల గృహప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి సీతక్క పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని మంత్రి తెలిపారు .

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో దమ్మపేట మండలం నాచారం గ్రామపంచాయతీ పరిధిలో రూ.1 కోటి అంచనా వ్యయంతో నాచారం గ్రామంలోని సీసీ రోడ్డు నుంచి పల్లె ప్రకృతివనం, సీతారాంపురం వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. అనంతరం నాగుపల్లి గ్రామంలో కేరళ తరహాలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని మంత్రి సీతక్క పరిశీలించారు. భవన నిర్మాణం, చిన్నారులకు కల్పించిన వసతులు, పరిసరాలు, మౌలిక సదుపాయాలను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలను చిన్నారులకు ఆకర్షణీయంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంతో పాటు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. నాగుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో రూ.12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణీ మహిళలకు మంత్రి సీతక్క చేతుల మీదుగా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం అందించడం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడం, తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర సేవలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి దానసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. మహిళలు జీవితంలో ఎదురయ్యే ఎలాంటి కష్టాలనైనా ధైర్యంగా ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మంత్రి అన్నారు. ఇందిరాగాంధీ జీవితాన్ని మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ ధైర్యంగా నిలబడి దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా ఎదిగిన ఇందిరాగాంధీని 'ఐరన్ లేడీ'గా దేశం గుర్తించిందని తెలిపారు. అదే స్ఫూర్తితో ప్రతి మహిళ కూడా కష్టాలను అధిగమించి ఉక్కు మహిళగా ఎదగాలని ఆకాంక్షించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, ఇతర సవాళ్లు ఎదురైనప్పుడు మహిళలు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని మంత్రి సూచించారు. కష్టాలు వచ్చినప్పుడు నిరాశ చెందకుండా సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని పరిష్కరించుకోవాలని అన్నారు. మహిళలు ఐక్యంగా ఉండి పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి తమ కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా మహిళలకు మౌలిక వసతులు, ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8 వేల గ్రామ సంస్థలకు (విఓలకు) భవనాల కల్పనకు చర్యలు చేపడుతున్నామని మంత్రి చెప్పారు. మహిళా సంఘాల భవనాలను కేవలం సమావేశాలకు పరిమితం చేయకుండా శిక్షణ, ఉత్పత్తి, స్వయం ఉపాధి, మార్కెటింగ్, ఇతర ఆర్థిక కార్యకలాపాలకు వినియోగించుకోవాలని సూచించారు. మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున బ్యాంకు లింకేజీలు అందించినట్లు తెలిపారు. మహిళల పేరుతో రుణాలు అందించి వారు స్వయం ఉపాధి, చిన్నతరహా పరిశ్రమలు, ఉత్పత్తి కార్యకలాపాలు చేపట్టి ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. రుణాలను వృథా చేయకుండా ఆదాయం వచ్చే వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టాలని మంత్రి సూచించారు. ప్రారంభ దశలో కొంత కష్టంగా అనిపించినప్పటికీ క్రమశిక్షణతో, ఐక్యంగా కష్టపడి పనిచేస్తే భవిష్యత్తులో మహిళలు, వారి కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడతాయని అన్నారు.ప్రతి ప్రాంతంలో అందుబాటులో ఉన్న స్థానిక వనరులను గుర్తించి వాటిని ఆదాయ వనరులుగా మార్చుకోవాలని మంత్రి సూచించారు. కారం పొడి, పసుపు, మామిడి ఆధారిత ఉత్పత్తులు, కోళ్ల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, చిన్నతరహా యంత్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను మహిళా సంఘాలు చేపట్టవచ్చని తెలిపారు. గ్రామాల్లో తయారు చేసే ఉత్పత్తులకు స్థానిక మార్కెట్‌తో పాటు హైదరాబాద్, ఇతర పట్టణాలు, ఇతర ప్రాంతాల్లో మార్కెటింగ్ అవకాశాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా తమ స్వశక్తితో సంపాదించి కుటుంబాలను నడిపించే స్థాయికి ఎదగాలని మంత్రి అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణాలు, శిక్షణ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లోని పేద, నిరుపేద, వితంతువులు, వికలాంగులు, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి ప్రభుత్వ అందించే ఆసరా పెన్షన్లు అందేలా మహిళా సంఘాలు సహకరించాలని మంత్రి కోరారు. ముఖ్యంగా అర్హులైన వారికి పింఛన్లు అందేలా జాబితాలను సక్రమంగా రూపొందించి ఎంపీడీఓల ద్వారా సంబంధిత అధికారులకు అందించాలని సూచించారు.

మహిళా సంఘాల ద్వారా ఉపాధి అవకాశాలు పెంచుతున్నాం

అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి సీతక్కకు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహిళా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. గతంలో డ్వాక్రా మహిళలు చెట్ల కింద సమావేశాలు నిర్వహించుకునే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం మహిళా సంఘాలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని ఎమ్మెల్యే అన్నారు. మహిళా సంఘాలకు భవనాలు, వడ్డీ లేని రుణాలు, సోలార్ పవర్ ప్లాంట్లు, వివిధ ఉపాధి కార్యక్రమాలు అందుబాటులోకి రావడం ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయ అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. అశ్వారావుపేటలో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దమ్మపేటలో తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్ తదితర ప్రాంతాలకు వచ్చే ప్రజలకు ఉపయోగపడేలా మహిళా సంఘాల ద్వారా సేవలు అందించే కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. అశ్వారావుపేట మండలానికి మహిళా శక్తి కార్యక్రమాల కోసం రూ.30 కోట్ల మేర నిధులు, ములకలపల్లి, అనపర్తిపల్లి, చంద్రకొండ ప్రాంతాలకు రూ.15 కోట్ల చొప్పున నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయా ప్రాంతాల్లో కోళ్ల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, చిన్నతరహా యంత్రాల ఏర్పాటు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల ద్వారా చేపట్టి ఆదాయాన్ని పెంచుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళా శక్తి కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్లడంలో మొలకలపల్లి మండలం ముందంజలో ఉందని తెలిపారు.

మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయ వనరుల కల్పనకు చర్యలు:

జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లాలో మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్మిస్తున్న 357 ఇందిరమ్మ మహిళా శక్తి భవనం పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి వచ్చే నెలలో కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు ఆదాయ వనరులు కల్పించేందుకు చేపడుతున్న సోలార్ పవర్ ప్లాంట్ పనులు తుది దశలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు అవసరమైన స్టిచ్చింగ్ పనులను మహిళా సంఘాల ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన చెల్లింపులు దాదాపు 99 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఐడీఓసీ క్యాంటీన్ తరహాలో ఇతర పట్టణ ప్రాంతాల్లో కూడా మెప్మా సహకారంతో మహిళా సంఘాలకు ఆదాయ అవకాశాలు కల్పించే కార్యక్రమాలను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడంతో పాటు స్థానిక వనరుల ఆధారంగా స్థిరమైన ఆదాయ మార్గాలను అభివృద్ధి చేసేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. చీపురుగూడెం గ్రామంలో జీవనజ్యోతి గ్రామ సమాఖ్యకు సంబంధించిన భవనంతో పాటు మరో భవనానికి కూడా మంజూరు లభించిందని, ఒక భవనం పూర్తయి ప్రారంభించామని, మిగిలిన భవనం పనులను కూడా త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ములకలపల్లి ప్రాంతంలో మహిళా సంఘాలు తమ వాటా నిధులను సమకూర్చుకుని అవసరమైన స్థలాన్ని కొనుగోలు చేసి భవనాలు నిర్మించేందుకు ముందుకు వస్తున్నాయని చెప్పారు. మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయ వనరులు కల్పించే లక్ష్యంతో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాల భవనాలు, ఉపాధి కార్యక్రమాలు, సోలార్ పవర్ ప్లాంట్లు, మార్కెటింగ్ అవకాశాలు తదితర కార్యక్రమాలను శాఖల సమన్వయంతో వేగవంతంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మహిళా సాధికారత, గిరిజన సంక్షేమం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమాల్లో డిఆర్డిఓ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా,సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తి కదిలిన మహిళలు..

- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ.. డప్పుల మోతలతో సందడి






**అమీన్‌పూర్, ఆగస్టు 9 (ప్రజావాణి):** అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీలో ఆదివారం బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని డప్పుల మోతల మధ్య ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు.కాలనీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తమ మొక్కుల మేరకు కొబ్బరికాయలు, నైవేద్యాలు సమర్పించగా, కొందరు భక్తులు కోడి పుంజులను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.బోనాల వేడుకలతో ఓడీఎఫ్ కాలనీ పండుగ శోభను సంతరించుకుంది. అమ్మవారి ఆశీస్సులతో కాలనీ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.

# సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించడమే తమ లక్ష్యం

- ఆషాఢ గోరింటాకు,గాజుల పండుగ మహోత్సవం



**రాయికల్;ఆగస్టు09 (ప్రజావాణి)** సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించడమే తమ లక్ష్యమని పద్మశాలి యువజన సంఘం నిర్వాహకులు తెలిపారు. ఆదివారం రాయికల్ పట్టణంలోని కేశవనగర్ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆషాఢమాసం పురస్కరించుకుని గోరింటాకు--గాజుల పండుగ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గోరింటాకు పెట్టుకుని, గాజులు ధరించి సంప్రదాయ దుస్తులు ధరించి,ఆటపాటలతో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.' 'ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకోవడం,గాజులు ధరించడం మన పూర్వపు ఆచారం.మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం" అని నిర్వాహకులు తెలిపారు.ఈ వేడుకలో మహిళలు,యువతులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సాంప్రదాయాలను కాపాడుతూ మహిళల ఐక్యతను చాటిన ఈ పండుగ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్నా చేస్తేనే రైతులకు సాగునీరు.

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్





**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట, ఆగస్టు 9:** బీజేపీ ధర్నా చేస్తేనే రైతులకు కడెం ప్రాజెక్ట్ నుంచి సాగునీరు విడుదలయిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేరబెల్లి రఘునాథ్ రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఐబీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంటే, మరోవైపు మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు అప్పటి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేయకుండా నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. నెల క్రితం సాగునీరు విడుదల చేయాల్సి ఉండగా నేటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కు రైతులను ఎలా దోచుకుందామనే ఆలోచన తప్ప రైతుల సమస్యలను పరిష్కరించే తీరికే లేదన్నారు.కడెం కాలువకు మరమ్మతులు చేయడంలో ప్రభుత్వం విఫలమయిందన్నారు. ప్రధాన కాలువ, పిల్ల కాలువల ద్వారా నీరు పంటలకు సక్రమంగా అందటం లేదని వాపోయారు. కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ లు రైతుల నుంచి బస్తాకు 2 నుంచి 4 కిలోల ధాన్యం కట్టింగ్ పెట్టి దోచుకున్నాయని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరపు వెంకట రమణ రావు, గోపతి రాజయ్య, మాజీ జడ్పీటీసీ ముత్తే సత్తయ్య, ఎనగందుల కృష్ణ మూర్తి, వెంకటేశ్వర్ రావు, గుండా ప్రభాకర్, వీరమళ్ళ హరి గోపాల్, సురేష్, సిద్ధార్థ, సంతోష్, వెంకట రమణ, స్వప్న రాణి తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# బ్లీచింగ్ పౌడర్ ను సద్వినియోగం చేయండి..



● సర్పంచి ప్రశాంత్

**ప్రజావాణి,నెల్లికుదురు:** బ్లీచింగ్ పౌడర్ ను పరిసరాల పరిశుభ్రత, మురుగునీరు నిల్వ ఉండే ప్రదేశాలు, అశుభ్రంగా ఉండే చోట్ల ఉపయోగించి సద్వినియోగపరచాలని సర్పంచి మాదరి ప్రశాంత్ గ్రామస్తులకు సూచించారు. నెల్లికుదురు మండలం శ్రీరామగిరిలో గ్రామస్తులకు వర్షాకాలం పురస్కరించుకొని సర్పంచి ప్రశాంత్ ఆదివారం బ్లీచింగ్ పౌడర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వర్షపు నీరు నిలువ ఉంచుకోకుండా చూడాలన్నారు. దోమలతోనే డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు విజృంభించే అవకాశం ఉన్న దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఆరోగ్యవంతమైన, పరిశుభ్ర శ్రీరామగిరి కోసం అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలోఉపసర్పంచ్ రామగిరి సుమన్, వార్డు సభ్యులు గొల్లపెల్లి వేణు,రామగిరి భీమలత,సంద లలిత కృష్ణ, గ్రామస్తులు జిపి సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాంక్ కాలనీలో అమ్మవారికి బోనం

● సమర్పించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 9 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తెలంగాణ బోనాలు సాంప్రదాయ సంస్కృతికి ప్రతీక మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆషాడ మాస బోనాల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా బ్యాంక్ కాలనీ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ బోనం అంటే కేవలం అమ్మవారికి సమర్పించే నైవేద్యం కాదు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ఆచారాలకు, సాంప్రదాయ సంస్కృతి విశ్వాసాలకు, తరతరాలుగా వస్తున్న సంస్కృతికి ప్రతీక. పోతరాజుల వీరత్వం డప్పుల దరువుల అమ్మవారి ఘటాల ఊరేగింపులు బోనాల పండుగ ప్రతి ఇంటా ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు నింపాలని ఆ అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ఆడపడుచులందరికీ, తెలంగాణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా బ్యాంక్ కాలనీ అమ్మవారు ఆలయ కమిటీ అధ్యక్షులు వారి కమిటీ సభ్యులు బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించు పోవడానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చాలా బ్రహ్మాండంగా చేశారని వారిని అభినందించారు.

# ఇసుక క్వారీ వెళ్లే దారిలో పొడవునా లారీలు ఉండటం వల్ల రైతులకు రాకపోకలకు ఇబ్బంది



● రైతులను పట్టించుకోని అధికారులు

**జమ్మికుంట ఆగస్టు 9 ( ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం లోని కొండపాక గ్రామంలో ఇసుక క్వారీ వెళ్లే దారిలో దారి పొడవునా లారీలు నిలపడం రైతులకు రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారింది ఈ క్రమంలో క్వారీ యాజమాన్యాన్ని ప్రశ్నించగా వారు మాకు ఎమ్మార్వో పర్మిషన్ ఇచ్చాడు ఇట్లానే వెళ్తాము అని అంటున్నారు ఇది రైతులు నిర్మించుకున్న తోవాకావున తగు అధికారులు చొరవ తీసుకొని కొండపాక రైతులకు రైతు కూలీలకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు చేయని యెడల ఇసుక క్వారీని అడ్డుకుంటామని రైతులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కొలుగూరి రమేష్ అనిల్ బాలయ్య రామస్వామి కాసర్ల సమ్మయ్య ఎలుకపల్లి శ్రీనివాస్ కుమార్ చందు శంకర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సాయిబాబా కాలనీలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ

● పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు

● ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చైర్మన్ అగ్గునూరి బసవేశ్వర్





**షాద్‌నగర్ ప్రజావాణి ఆగస్టు 09:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ 6వ వార్డు పరిధిలోని సాయిబాబా కాలనీలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బసవేశ్వర్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం బోనాల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. మహిళలు ఇంటింటి నుంచి బోనాలను తీసుకుని ఊరేగింపుగా ఆలయానికి తరలించారు. పోతురాజుల నృత్యాలు, డప్పుల మోతలు, ఆటపాటలతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువత, కాలనీ పెద్దలు ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు చేస్తూ బోనాల ఊరేగింపులో సందడి చేశారు. చివరకు ఆలయం వద్ద అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్లు రాజు నాయక్, శివ ఎస్‌పి, కోప్పునూరి ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు లతా శ్రీశైలం గౌడ్, సభ్యులు సయ్యద్ ఖాదీర్, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, ముబారక్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ అధ్యక్షుడు అందే బాబయ్య పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జె. శ్రీనివాసులు, కార్యదర్శి కిరణ్ కుమార్, కోశాధికారి రాజేశ్వర్, సలహాదారు తినపాక ప్రభాకర్, సమన్వయకర్త డాక్టర్ వెంకన్న బాబుతో పాటు కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ తగాదాలో ఇరు వర్గాల ఘర్షణ మహిళకు తీవ్ర గాయం

● 2015 ఒప్పంద పత్రం ఉన్నా న్యాయం జరగడం లేదంటున్న బాధితులు

● సర్పంచ్ వర్గం నుంచి ప్రాణభయం ఉందంటూ పోలీసులను ఆశ్రయించిన కుటుంబం





**జమ్మికుంటఆగస్టు 9 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం లక్మాజిపల్లి గ్రామంలో ఐదు గుంటల భూమికి సంబంధించిన వివాదం ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ కుటుంబానికి చెందిన రజితకు కాలికి తీవ్ర గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు బాధితులు తెలిపారు బాధితుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారంతమకు సంబంధించిన ఐదు గుంటల భూమి విషయంలో కొంతకాలంగా వివాదం కొనసాగుతోందన్నారు ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుని దాడి జరిగినట్లు పేర్కొన్నారుదాడిలో తన భార్య రజిత పై సర్పంచ్ శ్రీనివాస్ దాడి చేయగా కాలుకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారుఈ భూమి వివాదానికి సంబంధించి గ్రామ పెద్దమనుషుల సమక్షంలో 2015లో జరిగిన ఒప్పందానికి సంబంధించిన పత్రం తమ వద్ద ఉందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. అయినప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారుఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. తమకు న్యాయం చేయడంతో పాటు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ వల్ల తమ కుటుంబానికి ప్రాణభయం ఉందని బాధితులు ఆరోపించారు. ఈ భూ వివాదంపై పోలీసులు విచారణ జరిపి ఇరు వర్గాల వాదనలు అందుబాటులో ఉన్న పత్రాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# ఓ దిక్కున ఆంధ్రప్రదేశ్...?

■ "ఆదరణకు" నోచుకోని" అప్పల నరసింహపురం....?

■ ఏళ్లు గడుస్తున్న రెవెన్యూ గ్రామం "చెరువు మాదారం"లోనే ...?

■ సుమారు 1500 ఎకరాల విస్తీర్ణం అయినా రెవెన్యూ గ్రామం లేకపాయే...!

■ ఇబ్బందులు పడుతున్న రైతులు...!

■ అప్పల నరసింహపురం రెవిన్యూ గ్రామం ఏర్పాటుకు రైతుల డిమాండ్....

■ మన ప్రజావాణి సమగ్ర ప్రత్యేక కథనం..






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి:**ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం పరిధిలోని నేలకొండపల్లి మండలం అప్పల నరసింహపురం గ్రామం ఎన్నో సంవత్సరాల నుండి చెరువు మాదారం రెవెన్యూ గ్రామంగా కొనసాగుతుందని పలువురు రైతులు స్థానికులు అంటున్నారు. కాగా అప్పల నరసింహపురం గ్రామానికి సమీపంలో సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జగ్గయ్యపేట నియోజకవర్గం లోని గండ్రాయి గ్రామపంచాయతీ ఉన్నట్లు స్థానిక రైతులు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ సరిహద్దులో అప్పల నరసింహపురం రైతుల భూములు కేవలం కిలోమీటర్ దూరంలో సరిహద్దులో ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వ హయాం నుండి నేటి వరకు రెవెన్యూ గ్రామంగా రూపాంతరం చెందకపోవడంతో రైతులు స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న నేపథ్యం. ఖమ్మం బ్యూరో ప్రతినిధి సేకరించిన సమాచారం మేరకు ఒక ప్రాంతం రెవిన్యూ గ్రామంగా గుర్తింపు పొందడం వలన ఆ పరిధిలోని గ్రామపంచాయతీకి ప్రభుత్వ నిధులు భూమిసిస్తులు మరియు అధికారిక పన్నుల వసూళ్ల ద్వారా స్థిరమైన ఆదాయం సమకూరే అవకాశం ఉన్నదని దీని వలన గ్రామానికి కావలసిన స్థిరమైన ఆదాయం చేకూరాటంతో గ్రామ అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపులు సులువై పరిపాలన సౌలభ్యం కూడా పెరుగుతుందని ప్రభుత్వ నివేదికలు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రధానంగా ప్రభుత్వ గ్రాంట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సంఘాల నిధులు ప్రత్యేక నిధులు గ్రాంట్లు నేరుగా ఆ రెవెన్యూ పరిధికి కేటాయించే అవకాశం ఉంటుందని సమాచారం. పరిపాలన సౌలభ్యం తో పాటు మెరుగైన రెవెన్యూ సేవలు అందుబాటులో ఉండి జనన మరణ రికార్డులతోపాటు స్పష్టమైన సరిహద్దు భౌగోళిక రికార్డులు లాంటివి స్పష్టంగా ధ్రువీకరించడానికి వీలుంటుందని రెవెన్యూ నిపుణులు అంచనా వేస్తున్నారు. కాగా ఒక గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా మార్చాలంటే భౌగోళిక సరిహద్దులు తోపాటు జనాభా విస్తీర్ణం లాంటి అంశాలను పరిగణలోకి తీసుకోని భూమి రికార్డులు పాస్ పుస్తకాలు అడంగల్ పహానిలు మ్యాపులు లాంటివి పరిగణలోకి తీసుకోని వేరు చేస్తారని ఆ మేరకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి అభ్యంతరాలు సూచనలను స్వీకరించి అనంతరం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి పర్యవేక్షణలో నివేదిక తయారు చేసి సంబంధిత కలెక్టర్కు నివేదిక అందజేస్తారని అనంతరం కలెక్టర్ నివేదికను పరిశీలించి తగు సూచనలు చేస్తూ ప్రభుత్వానికి అనుమతి కోసం సిఫారసు చేస్తారని ఆ మేరకు ప్రభుత్వం అధికారిక నిర్ణయం తీసుకోని గెజిట్ ద్వారా కొత్త రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు లాంచన ప్రాయంగా ముగుస్తుందని పలువురు రెవెన్యూ పరిశీలకులు నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. కాగా గత ప్రభుత్వ హయాం నుండి రెవెన్యూ గ్రామంగా అప్పల నరసింహారావు కేటాయించాలని గ్రామస్తులు రైతులు కోరుతున్నప్పటికీ ఆచరణ దిశగా అడుగులు పడకపోవడంతో గ్రామస్తులు రైతులు అసహనం వ్యక్తం చేస్తున్న నేపథ్యం. సుమారు 1500 ఎకరాల విస్తీర్ణం కలిగిన భూములు అప్పల నరసింహపురం గ్రామ రైతులకు ఉన్నట్లు సమాచారం. రెవెన్యూ సేవలు ఇతర సేవలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. సుమారు 8 కిలోమీటర్లు పరిధిలో ఉన్న చెరువు మాదారం కు రాకపోకలు సాగిస్తూ రెవెన్యూ సేవలు పొందటం కొంత ఇబ్బందిగా ఉన్నదని పలువురు రైతులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ గ్రామానికి సమీపంలోని కట్టుకాసారం కొంగర లాంటి గ్రామాలకు కూడా రెవెన్యూ గ్రామాలుగా ఏర్పడినట్లు ఆ మేరకు రైతులకు సేవలు అందిస్తున్నట్లుఅప్పల నరసింహపురం గ్రామాన్ని కూడా రెవెన్యూ గ్రామంగా మార్చితే అభివృద్ధితోపాటు మౌలిక సదుపాయాలు కూడా అందుతాయని పలువురు స్థానికులు రైతులు అంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించి చొరవ తీసుకోని రైతుల ఆకాంక్షల మేరకు చెరువు మాదారం నుండి అప్పల నరసింహపురం గ్రామాన్ని విడదీసి కొత్త రెవెన్యూ గ్రామంగా ఏర్పడేటట్లు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు స్థానికులు కోరుతున్నారు.

# పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి కేసీఆర్ నివాళి

● స్వగ్రామం నల్లబెల్లిలో కుటుంబసభ్యులకు పరామర్శ

● పార్టీ అండగా ఉంటుందని భరోసా





**నల్లబెల్లి, ఆగస్టు 9 ప్రజావాణి :**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం వరంగల్ జిల్లా నల్లబెల్లిలోని పెద్ది నివాసానికి చేరుకున్న కేసీఆర్ సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి అశ్రునివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో, పార్టీ అభివృద్ధిలో పెద్ది సుదర్శన్‌రెడ్డి పోషించిన పాత్ర స్మరణీయమని, ఆయన మృతి పార్టీతో పాటు నియోజకవర్గానికి తీరని లోటని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ నిధి నుంచి కుటుంబానికి రూ. 2.25 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆయన ఇద్దరు పిల్లల భవిష్యత్, చదువుల కోసం ఒక్కొక్కరికి రూ. కోటి చొప్పున, వృద్ధురాలైన తల్లి అమృతమ్మ సంక్షేమం కోసం రూ. 25 లక్షలు కేటాయించనున్నట్లు వెల్లడించారు. కేసీఆర్ రాక సందర్భంగా గులాబీ శ్రేణులు, నేతలు, అభిమానులు భారీ సంఖ్యలో నల్లబెల్లికి చేరుకోవడంతో గ్రామంలో జనసంద్ర వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు మాజీ మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

● ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

● తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షుడు మొత్తం ఉపేందర్ డిమాండ్





**కొత్తగూడ మండల ప్రతినిధి:- ఆగస్టు 09. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల కమిటీ, ఆదివాసి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యం లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గాంధీనగర్ గ్రౌండ్ నుండి సాంసృతి సంప్రదాయాలతో ర్యాలీగా కొత్తగూడ సెంటర్ లో, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్ రెడ్డిలకు పూలమాలలు వేసి, కుమ్రం భీం విగ్రహం వద్దకు చేరుకొని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షుడు వట్టం ఉపేందర్ జెండా ఆవిష్కరణ చేసి, భీం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి లకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం చేస్తున్నాయని,5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంత చట్టాలను, హక్కులను జీవో లను అమలు కాకుండా ఆదివాసీలను అణిచివేతకు గురి చేస్తున్నాయి. ఏజెన్సీ ఏరియాలో చట్టాలు అమలు కాక ఆదివాసీలు నిరుద్యోగులగా మిగిలి పోతున్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం లో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున్న తుడుం దెబ్బ ఉద్యమం ఊటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏజెన్సీ లో ఐ టి డి ఏ. లను బలోపేతం చేయాలనీ, తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీల సాగులో ఉన్న 8 లక్షల పోడు సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి నాయకులు మల్లెల రాము, పూనేం సందీప్, మల్లెల రాము,కుంజ నర్సింగ రావు, ఆదివాసీ ఉద్యోగులు వట్టం సాయిలు, ముంచ సారయ్య, పూనేం రామచందర్, సువర్ణపాక సమ్మయ్య, ఏంపల్లి సమ్మయ్య, వజ్జ సారయ్య, ఈసం స్వామి, ఆదివాసి సర్పంచ్ లు మల్లెల భాగ్యమ్మ, వట్టం శ్రీను బాబు, దనసరి ముత్తయ్య, ఈసం పుష్ప, ఆదివాసీ దొర పటేళ్ళు, ఆదివాసీ యువజన సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

సోమవారం,
ఆగస్టు 10, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ
10

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 09:** రామగిరి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అరెల్లి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ హాజరై కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు తోట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ... దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు యువతను రాజకీయాల్లో భాగస్వామ్యం చేయడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. యువతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని,ప్రజా సమస్యల పరిష్కారానికి యువ నాయకులు ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, యువతకు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎల్లే రామమూర్తి,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షుడు బంధారి సదానంద్,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం,మాజీ సర్పంచ్ ఎరుకల ఓదేలు,తీగల సమ్మయ్య,



సర్పంచ్ లు వనం రామచంద్ర రావు, పుల్లెల కొమరయ్య, ఇల్లందుల సంజీవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూర్ అవినాష్, గణపతి,కాల్వ శ్రీను, మల్లేష్,రమేష్,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉప సర్పంచ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి.





**మఠంపల్లి ఆగస్టు 9 (ప్రజావాణి):**ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన గోపి రాములు (కొండా) అనే యువకుడు హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వారం క్రితం మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన భూక్య నరసింహ (19) అతని స్నేహితుడు భోజ్య తండకు చెందిన గూగులోత్ గోపి రాములు (కొండ నాయక్) (21) ద్విచక్ర వాహనంపై కోదాడకు వెళ్ళి తిరిగివస్తున్న క్రమంలో చిలుకూరు మండలం సీతారామపురం గ్రామ శివారు కోదాడ -- జడ్చర్ల జాతీయ రహదారి 167 పై ముందు ఉన్న లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న నరసింహ అక్కడే మరణించగా, వెనుక కూర్చొని ఉన్న కొండా తీవ్రంగా గాయపడ్డారు. గుగులోతు గోపి రాములు (కొండా) పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వారం నుంచి చికిత్స అందిస్తున్న ఎటువంటి ఫలితం లేకపోవడంతో ఆదివారం గుగులోతు గోపి రాములు (కొండ) మృతి చెందాడు. కొండ మృతితో అతని కుటుంబంలో తీవ్ర శోక సంద్రంలో మునిగిపోయారు. చేతికి అంది వచ్చిన కొడుకు మరణించడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఒకే ఒక్క కొడుకు లేకపోవడంతో వాళ్ళ దుఃఖానికి అవధుల్లేకుండా పోయాయి. కొండ మరణంతో భోజ్య తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఆగస్టు 15న వైకల్య ధ్రువీకరణ పొందిన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలి

- తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులతో పాటు కొత్తగా సర్టిఫికెట్లు పొందిన వికలాంగులకూ మంజూరు చేయాలి
- రాష్ట్రవ్యాప్త ఉద్యమం
- ఎన్‌పీఆర్‌డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి డిమాండ్

**షాద్‌నగర్,ప్రజా వాణి ఆగస్టు 09:**ఆగస్టు 15న తెలంగాణ ప్రభుత్వం కొత్తగా మంజూరు చేయనున్న చేయూత పెన్షన్లలో వైకల్య ధ్రువీకరణ పత్రాలు పొందిన అర్హులైన వికలాంగులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (NPRD) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించింది. ప్రభుత్వం కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఎన్‌పీఆర్‌డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి తెలిపారు. 2023 డిసెంబర్‌లో చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరించగా 24.85 లక్షల మంది, 2026 మేలో దరఖాస్తులు స్వీకరించగా 10.22 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని ఆయన



పేర్కొన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారిని పరిగణనలోకి తీసుకోకుండా మళ్లీ ఆగస్టు 15న కొత్తగా దరఖాస్తులు స్వీకరించడం వల్ల లబ్ధిదారులకు ప్రయోజనం ఉండదని, మీసేవ కేంద్రాలకు మాత్రమే ఆర్థిక లాభం చేకూరుతుందని విమర్శించారు. గతంలో దాఖలైన దరఖాస్తులనే పరిగణనలోకి తీసుకుని అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేలాది మంది వికలాంగులకు కొత్తగా వైకల్య ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయని భుజంగారెడ్డి తెలిపారు. అయితే కేవలం తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులకు మాత్రమే కొత్త పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించడం మిగతా వికలాంగులకు అన్యాయం చేయడమేనని అన్నారు. పెన్షన్ల మంజూరు కోసం జూన్ 10న సెర్ప్ కార్యాలయం ఎదుట, జూలై 20న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. చేయూత పెన్షన్లకు ఆదాయ పరిమితి, ఇతర అనవసర నిబంధనలు విధించకుండా, అర్హత ఉన్న వికలాంగులందరికీ ఎలాంటి షరతులు లేకుండా పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని భుజంగారెడ్డి హెచ్చరించారు.

# వెలుతురు భద్రమ్మ వారసుడికి బెదిరింపులు?

- వాట్సాప్ గ్రూపులో బెదిరింపులు.. చంపేస్తాం అంటూ వ్యాఖ్యలు...?
- ఖమ్మం రూరల్ పోలీసులను ఆశ్రయించిన బాధితుడు...?

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామానికి చెందిన వెలుతురు భద్రమ్మ మనవడు వీరకుమార్ ను లక్ష్యంగా చేసుకుని ఓ వాట్సాప్ గ్రూపులో బెదిరింపు వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. భూవివాదం నేపథ్యంలో బహిరంగంగా “చంపేస్తాం” అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ వీరకుమార్ వర్గీయులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తనకు ప్రాణహాని ఉందంటూ వెలుతురు వీరకుమార్ ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌ను




ఆశ్రయించినట్లు సమాచారం. వాట్సాప్ గ్రూపులో జరిగిన సంభాషణలకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లు, ఇతర ఆధారాలను పోలీసులకు సమర్పించినట్లు తెలిసింది. భూవివాదం నేపథ్యంలో సోషల్ మీడియాలో కొనసాగుతున్న ఈ బెదిరింపు వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. తనకు ఏదైనా హాని కలిగే అవకాశం ఉందన్న ఆందోళనతో వీరకుమార్ పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. బెదిరింపు వ్యాఖ్యలు చేసిన వ్యక్తులను గుర్తించి, వాటి వాస్తవికతను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వీరకుమార్ వర్గీయులు పోలీసులను కోరుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# నాగరాజుపల్లిలో వైభవంగా పోచమ్మ తల్లికి బోనాల సమర్పణ

- ఆషాఢ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు
- మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు
- సర్పంచ్ ముక్కెర లింగం, ఉప సర్పంచ్ చేర్యాల రాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 9:** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని నాగరాజుపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలను నెత్తిన ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. గ్రామానికి ఎలాంటి ఆపదలు రాకుండా చూడాలని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆషాఢ మాసంలో గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలవడం ఆనవాయితీగా వస్తోంది.



ఇందులో భాగంగా నాగరాజుపల్లిలో నిర్వహించిన బోనాల కార్యక్రమానికి మహిళలు సంప్రదాయ దుస్తుల్లో హాజరై బోనాలను సమర్పించారు. డప్పు చప్పుళ్లు, భక్తి గీతాలు, అమ్మవారి నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

**మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు**

బోనాల కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బోనాల ఊరేగింపు మార్గంలో అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు భక్తులు ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేపట్టారు. మహిళల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. గ్రామ ప్రజల సహకారంతో బోనాల కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ఏర్పాట్లను సర్పంచ్ ముక్కెర లింగం, ఉప సర్పంచ్ చేర్యాల రాజు ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. గ్రామ ప్రజలకు, బోనాల ఉత్సవానికి హాజరైన మహిళలకు అవసరమైన సౌకర్యాలు అందేలా వారు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముక్కెర లింగం మాట్లాడుతూ గ్రామదేవత పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రజలందరి సహకారంతో కొనసాగిస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ చేర్యాల రాజు మాట్లాడుతూ బోనాల ఉత్సవాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. భక్తులకు, ముఖ్యంగా మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బోనాల సమర్పణ అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# అఖిల భారత యువజన సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షులు గా బస్క పరమేష్ ను ఎన్నుకోవడం జరిగింది



**ప్రజావాణి మిర్యాలగూడ ఆగస్టు9:**అఖిల భారతీయ యువజన సమాఖ్య నియోజకవర్గ కమిటీ లో జరిగిన మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా బోస్కో పరమేష్, ఉపాధ్యక్షులుగా సత్యం, నెమ్మది కార్తీక్ ప్రధాన కార్యదర్శిగా, ఆకారపు లోకేష్ సహాయ కార్యదర్శిగా, మునగాల లోకేష్ ,పార్థు కోశాధికారిగా, దర్శనం రాజు కార్యవర్గ సభ్యులుగా ,కోటేష్, వినయ్ కుమార్ ,ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఆయనమాట్లాడుతూ ఈ భారత దేశంలో యువత నిరుద్యోగాన్ని పెంచుకోచిస్తుంది మొన్న జరిగిన ఢిల్లీలో జంతర్మంతర దగ్గర నిరుద్యోగుల కోసం ఏఐవైఎఫ్ అగ్రభాగంలో నిలబడి పోరాటాలు నిర్వహించిందని మోడీ ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి నేడు యువతని రోడ్లమీద తిరిగే విధంగా ఈ పాలకులు ఆలోచన చేస్తూ ఉన్నారని ఈ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటీకరణ వైపు చేస్తూ ఇప్పుడున్న సంస్థలను కూడా ప్రవేటు చూపేలాగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నది వీటన్నిటిమీద యువతను కలుపుకొని భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి విద్యార్థి యువజన వ్యతిరేకం మీద మేము పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అందులో మిర్యాలగూడ నియోజకవర్గంలో అఖిల భారత యువజన సమైక్యను ముందుకు తీసుకుపోయి ప్రభుత్వాలపై పోరాట నిర్వహిస్తామని అన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ విజయరామణారావు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 09**అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ.. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్‌లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును ఆదివారం స్థానిక నాయకులతో కలిసి విజయరమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన అనేక మంది పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించి, సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ఆషాఢ మాస



బోనాల పండుగ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా ప్రధాన రోడ్డులో శ్రీ కల్యాణమస్తు షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల మహోత్సవ కార్యక్రమంలో విజయరమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఆషాఢ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ బోనాల పండుగను మరింత ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయ



సహకారాలు అందించడంతో పాటు తగిన గుర్తింపు కల్పిస్తోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని విజయరమణారావు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిల్లా మల్లయ్య మంథని నర్సింగ్ మోలుమూరి కమల్ పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, భూతగడ్డ సంపత్ మస్రత్ బొడ్డుపెల్లి శ్రీనివాస్ గండు వెంకన్న కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మారబోయిన రవి యాదవ్

**శేరిలింగంపల్లి,ఆగస్ట్09(మన సమగ్ర ప్రజావాణి): -**శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని బీరప్ప టెంపుల్ పాపిరెడ్డికాలని, ఆరంభ టౌన్షిప్,ఆర్ జి కే కాలనీ,తుల్జా భవాని టెంపుల్ తారా నగర్,శ్రీ మాతాజీ టెంపుల్ హుడా ఫసె 2, హాఫీజ్పేట్ ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని,ప్రతి కుటుంబంపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని





మనస్ఫూర్తిగా ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్న సందర్భంగా రవి యాదవ్ శేరిలింగంపల్లి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,బీఆర్ఎస్ కార్యకర్తలు, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులకు నేషనల్ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దమ్మపేట, ప్రజావాణి న్యూస్ ఆగష్టు 09:**యువతే దేశ భవిష్యత్తు అనే స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగుతూ, యువత హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నేషనల్ యూత్ కాంగ్రెస్ నాయకులకు యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి, యువజన కాంగ్రెస్ నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేసిన దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్.యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ మరింత బలోపేతం కావాలని మనసారా కోరుకుంటూ,ప్రతీ సమస్య మీద యువజన కాంగ్రెస్ పోరాటం చేస్తుందని తెలిపారు,కాంగ్రెస్ పార్టీ బలోపేతం లో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తున్నదని సంతోషం వ్యక్తం చేశారు. రాజకీయాలలో నేటి యువత క్రియాశీలపాత్ర పోషిస్తున్న తరుణంలో యువతి,యువకులకు యువజన కాంగ్రెస్ మంచి వేదికని యువజన కాంగ్రెస్ లో యువకులు అందరు కలిసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేముల నరేష్,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి, సర్పంచుల సంఘం అధ్యక్షులు వంకా జానకిరాం,సర్పంచులు సోయం లక్ష్మి, పూనెం వెంకటేశ్వరరావు, కుంట రాజశేఖర్, మెచ్చు ఈదప్ప, ఉపసర్పంచ్ వట్టి వెంకట్రావ్, కట్టం ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సోయం దావీదు, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, కుర్సం శ్రీను, సోయం వెంకటేశ్వరావు, సీమోను తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువులో మహిళ మృతదేహం



**శేరిలింగంపల్లి,ఆగస్ట్09(మన సమగ్ర ప్రజావాణి):-**08 తేదీ సాయంత్రం సుమారు 19:30 గంటల సమయంలో,లేక్ పీసీ శ్రీశైలం ఒక గుర్తుతెలియని మహిళ మృతదేహం దుర్గం చెరువు లో నీటిపై తేలుతూ ఉందని తెలుపగా.ఈ సమాచారం అందుకున్న వెంటనే బ్లూ కోల్ట్స్ సిబ్బంది మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఘటన స్థలానికి చేరుకొని హైడ్రా సిబ్బంది సహాయంతో నీటిలో నుండి మృతదేహాన్ని వెలికితీశారు.మృతురాలిని పరిశీలించగా వయస్సు అందాజా 20 సం"రాల నుండి 25 సంవత్సరాల లోపు ఉంటుంది.మృతురాలు ఎరుపు రంగు లెగింగ్స్ మరియు తెలుపు చుక్కలతో నీలి రంగు టాప్ ధరించి ఉన్నది.మృతురాలు గురుంచి ఏదైనా ఆచూకీ తెలిసినచో వెంటనె మాదాపూర్ పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్ 8712663109,కు లేదా శ్రీ.K.V.సుబ్బారావు SHO మాధాపూర్ గారి సెల్ నెంబర్ 8712663100 లేదా. సిహెచ్ సంతోష్ కుమార్ ఎస్సై మాదాపూర్ మొబైల్ నెంబర్ 8712554121కు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి.

## ఇందారం ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ



**జైపూర్, ఆగస్టు 9,ప్రజావాణి:**జైపూర్ మండల పరిధిలోని ఇందారం ఎక్స్ రోడ్ జంక్షన్ వద్ద జైపూర్ ఎస్ఐ భూమేష్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీసు సిబ్బందితో కలిసి ఆకస్మికంగా వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తున్న ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనాల నంబర్ ప్లేట్లు, ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ఐ భూమేష్ మాట్లాడుతూ... వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగంతో వెళ్లకూడదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, సరైన పత్రాలు లేకపోయినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మాయిపల్లి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 9:** నంగునూరు మండల తిమ్మాయిపల్లి గ్రామంలో ఆషాఢ మాసం చివరి ఆదివారం సందర్భంగా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలతో గ్రామ దేవత పోచమ్మకు మొక్కలు చెల్లించి చివరగా పోచమ్మ తల్లికి ఊరేగింపుగా శివసత్తుల పూనకాలతో డప్పుచప్పులతో వెళ్లి వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని పోచమ్మ అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు ,రెడ్డి సంఘం సభ్యులు, మహిళలు, చిన్నారులు , తదితరులు పాల్గొన్నారు.

## ఈసీఐఎల్‌లో బోనాల సందడి పలారం బండి కార్యక్రమం

- పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 9 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఈసీఐఎల్‌లో బోనాల పండుగ సందర్భంగా బీజేపీ నేత రజినీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పలారం బండి కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పురస్కరించుకుని ఈసీఐఎల్ ప్రాంతంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# రహదారి( 167)హైవే స్ట్రీట్ లైట్ల కరెంట్ బిల్లు --- గ్రామపంచాయతీలకు ఆర్థిక భారం

- సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజిగౌడ్



**గరిడేపల్లి ఆగస్టు 8(ప్రజావాణి)** గరిడేపల్లి మండలం కేంద్రముతో పాటు పలు గ్రామాలలో జాతీయ రహదారి భద్రత ప్రశ్నార్థకంగా మారింది హైవేపై ఏర్పాటుచేసిన స్ట్రీట్ లైట్లు నెల రోజులుగా ఎలాగా పోవడంతో రాత్రి వేళల్లో ప్రయాణం ప్రాణార్థకంగా మారుతుంది అధికారుల నిర్లక్ష్యం శాఖల మధ్య సమన్వయ లోపం వెరసి ప్రజల అంధకారంలోకి నెట్టేస్తున్నాయి నెల రోజులుగా చీకటి సామ్రాజ్యం గరిడేపల్లి మండల కేంద్రశీ గీతవారి గూడెం రాయని గూడెం ఎల్.బి .నగర్ మీదుగా వెళ్లే జాతీయ రహదారి(167)పై హైవే లైట్లు ఎలిగి నెలరోజులు దాటుతుంది రాత్రి వేళల్లో ఈ మార్గమంతా చిమ్మటి చీకట్లు అలుముకోవటంతో వాహనదారులు పాదాచార్యులు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు,ప్రమాదాల ముప్పులో ప్రయాణికులు ఈ రహదారిపై రాత్రి సమయాల్లో వాహనాలను అత్యధిక వేగంతో రాకపోకలు సాగిస్తా ఉన్నారు వెల్తురు, లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు అత్యవసర సేవల వాహనాలు నడిపేవారు తీవ్ర ఇబ్బందులకు అవుతున్నారు ఏ క్షణంలో ఏం జరుగుతుందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,

ముగిసిన కాంట్రాక్టు, మారిన బాధ్యతలు

హైవేస్ సీట్ లైట్లు నిర్వహణ చూస్తున్న కేపీసీ కంపెనీ కాంట్రాక్ట్ జూన్ 30 2026 ముగిసింది దీంతో ఆ సంస్థ నిర్వాహము పూర్తిగా నిలిపివేసింది నిబంధనల పేరుతో జాతీయ రహదారుల అధికారులు ఈ భద్రతలను గ్రామపంచాయతీలకు అప్పగించాలని సర్కులర్ జారీ చేశారు అయితే నిర్వహణ దేహం భారీ విద్యుత్ బిల్లులు భరించలేక పంచాయతీలు చేతులెత్తేస్తున్నాయి ఇప్పటికైనా జాతీయ రహదారుల శాఖ అధికారులు ప్రభుత్వం స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రజలు కోరుకుంటున్నారు సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించి హైవే స్ట్రీట్ లైట్లు వెంటనే వెలిగించి ప్రాణనష్టాలను నివారించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు,

పంచాయతీలపై ఆర్థిక భారం ఇప్పటికే పంచాయతీల అభివృద్ధి పనులు సిబ్బంది జీతాల భారం అధికంగా ఉంది తనతో ఒక్కొక్క గ్రామపంచాయతీకి కేవలం హైవే విద్యుత్ బిల్లుల రూపంలోనే నెలకు 20వేల నుంచి 30 వేల వరకు చెల్లించవలసి వస్తుంది ఈ అతిక భారం మోయటంవల్ల కాదు

# యువతే దేశ భవిష్యత్తు -- యూత్ కాంగ్రెస్ నాయకత్వాన్ని బలోపేతం చేయాలి: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా 09 ఆగస్టు (మన ప్రజావాణి):-** భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే శ్రీ గండ్ర సత్యనారాయణ రావు హాజరై జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడుతున్న సంస్థ యూత్ కాంగ్రెస్ అని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువతకు సమాన అవకాశాల కోసం యూత్ కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.యువత ఐక్యంగా ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో క్రియాశీల




భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుని, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ భవిష్యత్ నాయకత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి యువ కాంగ్రెస్ కార్యకర్తకు ఎమ్మెల్యే గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్‌స్టార్ మహేష్‌బాబు పుట్టినరోజు వేడుకల్లో సేవానిరతి...!

- ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో ఉచిత అన్నదానం మెగా రక్తదాన శిబిరం
- అభిమానం అంటే సంబరాలు కావు.. అధ్యక్షులు దేవభక్తుని కిషోర్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలో ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు మిన్నంటాయి . అభిమానాన్ని కేవలం కేక్‌లు , బాణసంచా కేరింతలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సత్కార్యాలుగా మలచుకోవడమే నిజమైన కథానాయకత్వమని మహేష్‌బాబు అభిమానులు నిరూపించారు . ఖమ్మం జిల్లా సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమాన సంఘం అధ్యక్షులు దేవభక్తుని కిషోర్ బాబు నేతృత్వంలో పేదలకు , ఆపన్నులకు అండగా నిలిచే లక్ష్యంతో మానవతా దృక్పథంతో కూడిన సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు . మహ అన్నదానం వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి విపరీతమైన స్పందన లభించింది . పేదలు , నిరుపేదలు , నిరాశ్రయులకు కడుపునిండా భోజనం అందించారు . సుమారు 1,000 మందికి పైగా ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు . అభిమాన కథానాయకుడి పుట్టినరోజున సామాజిక శ్రేయస్సుకు బాటలు వేసేలా ఇటువంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు . ప్రభుత్వాసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం ఖమ్మం ప్రధాన ప్రభుత్వాసుపత్రి ఆవరణలో జిల్లా , నగర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో 'మెగా రక్తదాన శిబిరం' కన్నులపండువగా జరిగింది . ఆపదలో ఉండి అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరకక ఇబ్బంది పడే రోగుల ప్రాణాలు కాపాడేందుకు మహేష్ బాబు అభిమానులు , యువత పోటెత్తారు . పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దేవభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ అభిమానం అంటే కేవలం ఆర్భాటాలు , సంబరాలు చేసుకోవడమే కాదు.. ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికీ అండగా నిలవడమే నిజమైన అభిమానం అని అన్నారు . ఆ దిశగానే మా ప్రియతమ నటుడి పుట్టినరోజున ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు తోట రంగారావు , నగర అధ్యక్షులు మునగాల బాలు , జిల్లా కన్వీనర్ బాణాల లక్ష్మణ్ , నగర కన్వీనర్ పులిపాటి సంపత్ కుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు చింతమల్ల గురుమూర్తి , నగర సహాయ కార్యదర్శి నల్లబెల్లి గౌతమ్ , జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్ , జిల్లా సహాయ కార్యదర్శి ఏనుగు మహేష్ , నగర ఉపాధ్యక్షులు బుర్రి మోహన్ రావు , రూరల్ మండల అధ్యక్షులు పెరుమాళ్ళపల్లి వీరబాబు , తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు వద్దూరి భార్గవ్ , నేలకొండపల్లి మండల అధ్యక్షులు మర్రి శివ , రఘునాధపాలెం మండల అధ్యక్షులు దుంపటి శ్రావణ్, ధర్మేంద్ర , రామన్నపేట అజీజ్ , నరసింహారావు ,మండల అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు .






# సీపీఎస్ రద్దు.. ఓపీఎస్ పునరుద్ధరణే లక్ష్యం

- ఆగస్టు 23 చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఓ పి ఎస్ పునరుద్ధరించాలనే డిమాండ్‌తో ఆగస్టు 23న హైదరాబాద్‌లో నిర్వహించనున్న"చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఉద్యోగ జీవితమంతా ప్రభుత్వ సేవకు అంకితం చేసిన అనంతరం పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రతతో గౌరవప్రదమైన జీవితం గడపడానికి పెన్షన్ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.సీపీఎస్ ఉద్యోగులు తమ



భవిష్యత్తుతో పాటు కుటుంబ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఐక్యంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు."నేడు మనం వేసే అడుగే.. రేపటి మన భవిష్యత్తుకు బాట" అని నాయకులు పిలుపునిచ్చారు. ఆగస్టు 23న హైదరాబాద్‌లో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి వనపర్తి జిల్లా నుండి సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి సాయిచందర్ రెడ్డి, టీ ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్, టీ పి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు బౌద్ధారెడ్డి, టీ పి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, టీ పి ఆర్ యు జిల్లా అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి శశి, సి పి ఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర బాధ్యులు మోహన్ బాబు, వెంకటరమణ, రవి, హరీష్, వివిధ శాఖల సిపిఎస్ ఉద్యోగులు ఉపాధ్యాయులు మహేశ్వర చారి, శివ శంకర్ యాదవ్ ,సునీల్ ,దశరథ నాయక్, సిరాజ్, మురళీధర్ రెడ్డి ,నితిన్, బాలు, కురుమూర్తి, రాజారెడ్డి, గోపాల్ రెడ్డి, రాము వివిధ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# తొల్కట్ట ఘనంగా మైసమ్మ, పోచమ్మ బోనాలు

**తొల్కట్ట:** గ్రామంలో మైసమ్మ, పోచమ్మ అమ్మవార్ల బోనాల పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.సంప్రదాయబద్ధంగా నిర్వహించిన బోనాల కార్యక్రమంలో డప్పుల మోతలు, మంగళ వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. ఆలయాల వద్ద భక్తులతో సందడి నెలకొని గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది. అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించరు గ్రామ ప్రజలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవార్లను వేడుకున్నారు. బోనాల పండుగతో తొల్కట్ట గ్రామంలో ఆధ్యాత్మికత, భక్తి భావం వెల్లివిరిసింది. గ్రామ ప్రజల సహకారంతో వేడుకలు ప్రశాంతంగా, వైభవంగా జరిగాయి.





# ఉచితంగా మద్యం ఇవ్వలేదని వైన్‌షాప్‌లో దౌర్జన్యం గ్రిల్, ఫ్యాన్లు, మద్యం బాటిళ్లు ధ్వంసం.. హత్య చేస్తామని బెదిరింపులు

● పోలీసులకు ఫిర్యాదు చేసిన వైన్‌షాప్ నిర్వాహకుడు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 09** ఉచితంగా మద్యం ఇవ్వలేదన్న కారణంతో ముగ్గురు వ్యక్తులు వైన్‌షాప్‌లోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యానికి పాల్పడటంతో పాటు షాప్ ఆస్తులను ధ్వంసం చేసి, హత్య చేస్తామని బెదిరించిన ఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని హన్మంతునిపేటలో చోటుచేసుకుంది. వైన్‌షాప్ నిర్వాహకుడు విద్యాసాగర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. ఈ నెల 8న శనివారం రాత్రి సుమారు 7.30 నుంచి 8 గంటల మధ్య హన్మంతునిపేటలోని గెజిట్ నంబర్ 12, లక్ష్మీ గణపతి వైన్స్‌లోకి ముగ్గురు వ్యక్తులు బలవంతంగా ప్రవేశించినట్లు తెలిపారు. ఉచితంగా మద్యం ఇవ్వాలని వారు డిమాండ్ చేయగా, అందుకు నిరాకరించడంతో తనను, సిబ్బందిని అసభ్య పదజాలం తో దూషిస్తూ హత్య చేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అనంతరం షాప్ గ్రిల్‌ను ధ్వంసం చేసి కౌంటర్ లోపలికి చొరబడి మద్యం బాటిళ్లను పగులగొట్టడంతో పాటు సీలింగ్ ఫ్యాన్ రెక్కలను విరగ్గొట్టినట్లు ఆరోపించారు.ఈ ఘటనలో షాప్‌కు భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని విద్యాసాగర్ తెలిపారు.



నిందితుల బెదిరింపులతో తాను, తన సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురైనట్లు పేర్కొన్నారు.గతంలో కూడా కిరణ్ రావు అనే వ్యక్తి ఇదే విధంగా పలుమార్లు ఇబ్బందులకు గురిచేసినప్పటికీ, అప్పట్లో విషయాన్ని పెద్దది చేయకుండా వదిలేశామని తెలిపారు. అయితే ఈసారి ఆస్తి ధ్వంసంతో పాటు ప్రాణహాని కలిగించే విధంగా బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు.



ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్, ఫొటోలు, ఇతర ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అవసరమైన సమయంలో వాటిని పోలీసులకు అందజేస్తామని విద్యాసాగర్ తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తనకు, సిబ్బందికి, వైన్‌షాప్‌కు తగిన భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# బోడుప్పల్ వాసవి వైశ్య సంఘం పూర్తి కమిటీ ఏర్పాటు

- వైశ్యులు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలి
- బోడుప్పల్ వాసవి వైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తా
- వాసవి వేశ్య సంఘం అధ్యక్షుడు విశ్వేశ్వర గుప్తా

**మేడిపల్లి ఆగస్టు 09( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ వాసవి వైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా గందె విశ్వేశ్వర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వాసవి వైశ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పొద్దుటూరు నరసింహారావు,నూతన అధ్యక్షుడు విశ్వం గుప్త ఆధ్వర్యంలో పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యదర్శిగా పాలడి ప్రవీణ్ కుమార్ గుప్త,కోశాధికారిగా కె.వి శ్రీనివాస్ గుప్త,వర్కింగ్ ప్రెసిడెంట్ గా బచ్చు లక్ష్మణమూర్తి,ఇతర





కార్యవర్గ సభ్యులు నియమించబడ్డారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు విశ్వేశ్వర్ గుప్తా మాట్లాడుతూ అన్ని రంగాలలో వైశ్యులు అభివృద్ధి చెందేందుకు పార్టీలకతీతంగా అందరిని కలుపుకొని కృషి చేస్తానని అన్నారు.అదేవిధంగా అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ పెద్దలకు,ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాం

# కమలాపూర్ మండలంలో రేపే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు శ్రీకారం

- కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరుతున్న సొంతింటి కల
- మంత్రుల చేతుల మీదుగా పంపిణీ చేయనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు

**ప్రజావాణి ఆగస్టు 9** సొంతింటి కల కోసమే ఎప్పుడు అని ఎదురుచూస్తున్న కళ నెరవేరే సమయం ఆసన్నమైంది రాష్ట్రం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కూడా మాజీ చైర్మన్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం తెలిపారు ఆదివారం రోజున మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించే కార్యక్రమం ఏర్పాటును వారు స్వయంగా పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదల కలల కన్న సొంతింటి స్వప్నం నెరవేరబోయే సమయం ఇది అని కమలాపూర్



మర్రిపల్లిగూడెం గూడూరు గ్రామాల పరిధిలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు ఇస్తున్నామని వాటితో పాటు ఇప్పటికే ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3500 ఇచ్చామని రెండో విడతలో మరిన్ని ఇందిరా మిల్లు ఇచ్చి అర్హులైన పేదవారిని ఆదుకుంటామని తెలిపారు అనంతరం కమలాపూర్ మండల



కేంద్రంలో పార్టీ జెండా గద్దె ఆవిష్కరణ స్థలాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల అధ్యక్షుడు భీంపల్లి గ్రామ సర్పంచ్ వాసాల శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి కమలాపూర్ ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్ డైరెక్టర్ వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు ప్రజాప్రతినిధులు వార్డు సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# క్రాంతి యూత్ ఆధ్వర్యంలో జోగిపేటలో ఘనంగా మహంకాళి అమ్మవారి ఊరేగింపు

- ఈ కార్యక్రమంలో పాల్గొన్న జోగిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ గూడెం మల్లయ్య
- 11వ వార్డ్ కౌన్సిలర్ గూడెం కల్పన నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారి ఊరేగింపు

**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 09సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఆందోల్ నియోజకవర్గం ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలోని 11 వ వార్డులో గల మహంకాళి అమ్మవారి ఊరేగింపు క్రాంతియూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఊరేగింపులు పోతురాజు విన్యాసాలతో ఘనంగా ఊరేగింపు జరిగింది.ఈ యొక్క ఊరేగింపు క్లాక్ టవర్ మీదుగా గౌని నుండి పోచమ్మ తల్లి గుడి వద్దకు అంగరంగ వైభవంగా చేరుకుంది. ఈ సందర్భంగా క్రాంతి యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ



సంవత్సరం కూడా అమ్మవారు ఊరేగింపు ఘనంగా తీశామని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పట్లూరి శివ శేఖర్ కోరబోయిన నాగరాజు (నాని) మాజీ కౌన్సిలర్ గొల్ల శరత్ బాబు



సీనియర్ క్రాంతి యూత్ సభ్యులు గుర్రం కృష్ణ ఎర్రగోల్ల మహేష్ యాదవ్ ఊస నాగరాజు బీర్ల శంకర్ గడ్డమీది సంతోష్ కడల ప్రభు అనిల్ చారి అలాగే జూనియర్ క్రాంతియూత్ సభ్యులు అందరూ పాల్గొని ఈ యొక్క ఊరేగింపు విజయవంతం చేశారు. ఈ యొక్క ఊరేగింపులో కాలనీవాసులు ఆడపడుచులు చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మారెమ్మ గుడి దగ్గర ఆషాడ మాస బోనాల సందడి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం పట్టణం మారెమ్మ గుడి దగ్గర ఆషాడ మాసం చివరి ఆదివారం రోజున బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు . శివశక్తుల విన్యాసాలతో , పోతురాజు కోలాహలంతో , మేళతాళాలతో మరియు ఆడపడుచుల నృత్యాలు , డప్పుల శబ్దాలతో సందడిగా చుట్టుపక్కల ప్రజలందరూ కలిపి వైభవంగా ఆషాడ మాస బోనాల పండుగను జరుపుకున్నారు . ఊరి బొడ్రాయి దగ్గర నుండి మారెమ్మ గుడి వరకు ర్యాలీగా వెళ్లారు . ప్రకృతి గ్రామదేవతను ఆరాధిస్తే వర్షాలు సమృద్ధిగా పడి , పాడిపంటలు , పిల్ల జల్ల , పశుసంపద , ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉంటారని ఆనవాయితీగా వస్తున్న ఈ ఆచారాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం ప్రధాన అర్చకులు శ్రీ రామ శర్మ , శివశక్తులు గుర్రం పద్మ చిరు వరలక్ష్మి గుర్రమ్మ జావీదు నాగమణి , రంగమ్మ మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇళ్లు దగ్ధం



**జైపూర్, ఆగస్టు 9, ప్రజావాణి:**జైపూర్ మండల పరిధిలోని శివ్వారం గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు ఫ్రిజ్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన రేగళ్ల బాపు ఇంట్లోని ఫ్రిజ్‌లో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు వ్యాపించాయి. ఈ మంటలు పక్కనే ఉన్న రేగళ్ల బుచ్చమ్మ ఇంటికి కూడా వేగంగా అంటుకున్నాయి.మంటల తీవ్రతకు రెండు ఇళ్లలోని ధాన్యం, దుస్తులు, గృహోపకరణాలు, విలువైన సామగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. స్థానికులు ఆర్పేందుకు శ్రమించినప్పటికీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. సర్వస్వం కోల్పోయామని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన బాధితులు బాపు, బుచ్చమ్మ కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మిత్రుల ఆర్థిక సహాయం అందజేత

**బీర్కూర్ ప్రజావాణి ప్రతినిధి:** బీర్కూర్ స్కూల్‌లో కలిసి చదువుకున్న తోటి మిత్రుడు ఆరె అనిల్ తండ్రి అనారోగ్యం తో అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న మిత్రులు మానవత్వంతో ముందుకొచ్చారు.తమ వంతు సహాయంగా తోటి మిత్రులందరూ కలిసి రూ.30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆపద సమయంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. కష్టకాలంలో తోటి మిత్రుడికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించి ఈ సహాయం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అవారి ప్రవీణ్, బాయిని శ్రీకాంత్, మేర భరత్, గన్నారం కిరణ్, నారం హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# బాన్సువాడలో ఘనంగా తీజ్ పండుగ ఉత్సవాలు

● బంజారా సోదర సోదరీమణులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేసిన పోచారం శ్రీనివాసరెడ్డి





**బాన్సువాడ:** బాన్సువాడ గ్రామీణ మండలంలోని పోచారం తండా, రాంపూర్ తండాలలో తీజ్ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బంజారా సోదర సోదరీమణులకు పోచారం శ్రీనివాసరెడ్డి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తీజ్ పండుగలో భాగంగా సంప్రదాయ పద్ధతిలో పెంచిన గోధుమ గడ్డి బుట్టలను (తీజ్) ఎత్తుకుని, బంజారా మహిళలతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో తండాల్లో పండుగ సందడి మరింత ఉత్సాహంగా మారింది.బంజారా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే తీజ్ పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనాల జాతర మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా09 ఆగస్టు (మన ప్రజావాణి)**భూపాలపల్లి:భూపాలపల్లి మున్సిపాలిటీ లోని పైలట్ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన భూపాలపల్లి జిల్లా డాన్స్ అసోసియేషన్ బోనాల జాతర కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బోనాల జాతర తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డాన్స్ అసోసియేషన్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు కళలు, క్రీడలు మరియు సాంస్కృతిక రంగాల్లోనూ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. ఆధునికత వైపు అడుగులు వేస్తూనే మన సంస్కృతి, సంప్రదాయాలు ఎన్నటికీ మర్చిపోవద్దని పిలుపునిచ్చారు.విద్యార్థుల్లో కళాత్మక ప్రతిభను వెలికితీసేందుకు ప్రతి పాఠశాలలో డాన్స్, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ఎల్ హెచ్ పి ఎస్) లంబాడి హక్కుల పోరాట సమితి, అనుబంధ వికలాంగుల శాఖ జిల్లా అధ్యక్షుడిగా..ధరావత్ సక్రు.నాయక్ నియామకం...





**బూర్గంపాడు, (ప్రజావాణి) న్యూస్ ఆగస్టు 9:**లంబాడి హక్కుల పోరాట సమితి అనుబంధ వికలాంగుల శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా ధరావత్ సక్రు నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూక్యా మండీలాల్ నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా సక్రు నాయక్ మాట్లాడుతూ ( ఎల్ హెచ్ పి ఎస్ )లంబాడి హక్కుల పోరాట సమితి యొక్క నియమ, నిబంధనాలకు లోబడి జిల్లాలోని వికలాంగుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# మిత్రమా.! వెళ్ళిపోయావా..

● శ్రావణ్ కుమార్ పార్థివదేహానికి స్నేహితుల నివాళి..



ప్రజావాణి,ఇనుగుర్తి:పిన్న వయసులోనే తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయావా మిత్రమా అంటూ అనారోగ్యంతో కన్నుమూసిన స్నేహితుడు పోలోజు శ్రావణ్ కుమార్(29) భౌతిక కాయానికి క్లాస్మేట్స్, ఫ్రెండ్స్ భాష్పాంజలి ఘటించి ఘన నివాళు లర్పించారు. మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన ప్రముఖ జ్యోతిష్యవాస్తు పండితులు పోలోజు పూర్ణ చారి స్వర్గీయ రాజమ్మ దంపతుల కుమారుడు శ్రావణ్ కుమార్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. తల్లిదండ్రులు పూర్ణ చారి సరిత, సోదరుడు చందు తో పాటు కుటుంబ సభ్యులు, క్లాస్ మెంట్స్,స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. శ్రావణ్ కుమార్ తో కలిసి ఆడుకున్న, చదువుకున్న రోజులను,నిరంతరం మాట్లాడుకున్న మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. స్వర్గీయ శ్రావణ్ కుమార్ మహాప్రస్థాన యాత్రలో వివిధ పార్టీల నాయకులు,బంధువులు, గ్రామస్తులతో కలిసి స్నేహితులు గుడాల రాజు,బత్తెం విజయ్,వీరగోని అశోక్,నాయిని నరేష్,మాద గాని ఉమేష్,బైరు సంతోష్,కొండపర్తి సంతోష్,వడపల్లి సందీప్, ఉడుత సురేష్, బైరు వినయ్,పోలోజు నరేష్ మాదగాని సంతోష్ బైరు మురళి,మునిగంటి రమేష్,వంశీ,క్రాంతి, ఉడుత సతీష్,కొత్తపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళమ్మ ప్రత్యేక పూజలో మాజీ ఎమ్ ఎల్ ఏ మంచిరెడ్డి



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం (ప్రజావాణి ఆగస్టు 09) బోనాల పండుగ సందర్భంగా తమ స్వగ్రామమైన ఎలిమినేడు గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవంలో ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని మొక్కుకున్నానని తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# పల్లూరులో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు





ప్రజావాణి ప్రతినిధి కూనవరం, మండలం ఆగస్టు 9పోలవరం జిల్లా చింతూరు డి విజన్ కూనవరం మండలం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించు కుని కూనవరం మండలం చూచిరేవులగూడెం పంచాయతీ పరిధిలోని పల్లూరు గ్రామంలో పేసా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా పిల్లలు, మహిళలు సంప్రదాయ వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు (పటేల్) మడెం సుందరయ్య, జోడే రాజు, మడెం వెంకటేష్ (పూజారి), మడెం రామకృష్ణ (ఎపరి), పేసా కమిటీ అధ్యక్షులు మడెం బాబురావు, కార్యదర్శి మడెం విజయ్, మాజీ సర్పంచ్ కికర ముత్తయ్య, మడెం సీతారాములు, కరక సర్వేశ్వరరావుతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూనవరం లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఎగరేయడం జరిగింది





ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు. 9. పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కూనవరంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం కూనవరం నందు వీరా శ్రీమతి పాయం రంగమ్మ గారి అధ్యక్షతన ఆదివాసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ZPTC శ్రీమతి గుజ్జ విజయగారు, వైస్ యం. పి. పి శ్రీ బండారు సాంబాశివరావు గారు, ఆదివాసి నాయకులు కుంజా అనిల్, సోడె ముత్తయ్య గారు,ఆదివాసి మెడికల్ ఓహెల్త్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు గారు , పీసా కమిటీ సభ్యులు మరియు మండల పరిషత్ సిబ్బంది ఆదివాసి పాల్గొనడం జరిగింది

## రాజమహేంద్రవరం మెడికో విద్యార్థిని ప్రియాంక మృతికి నివాళులు అర్పించిన పి డి యస్ యు విజృంభణ.



పలాస ప్రజావాణి ప్రతినిధి రాజమహేంద్రవరం ప్రసాద్ ఆదిత్య షాపింగ్ మాల్ యాక్సిడెంట్ ప్రమాదంలో గాయపడి ఆదివారము. హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో మృతి చెందడం జరిగింది . ఆ విద్యార్థి మృతికి కాకినాడ జిల్లా జగ్గంపేటలో పిడి ఎస్ యు విజృంభణ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పిడి యస్ యు విజృంభణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సతీష్ మాట్లాడుతూ నిన్నటి రోజున రాజమహేంద్రవరం ప్రసాద్ ఆదిత్య మాల్ లో మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తులు అతి దారుణంగా ఆ విద్యార్థిని గుద్ది గుద్ది ప్రమాదం చేయడం జరిగింది . ఈ ప్రమాదానికి కారణమైన నిందితులను పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. యాక్సిడెంట్ చేసిన దుర్మార్గులకు రాజమహేంద్రవరం ఎమ్మెల్యే వత్తాసు పలకడం, సపోర్ట్ చేయడం చాలా దారుణమని అయన విమర్శించారు. ఈ విషయంలో సీఎం, డిప్యూటీ సీఎం, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి స్పందించి తక్షణమే ఆక్సిడెంట్ చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించి, డాక్టర్ ప్రియాంక కుటుంబానికి ఐదు కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చట్టాలు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నెల్లిపాక సచివాలయంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం





ప్రజావాణి ప్రతినిధి ఎటపాక మండలం 8: పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఎటపాక మండలం నెల్లిపాక, గ్రామం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లిపాక సచివాలయంలో ఆదివారం ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భూరం అంజలి, మాజీ సర్పంచ్ కొర్స భద్రమ్మ, నెల్లిపాక పేసా ఉపాధ్యక్షులు కణితి ఆదినారాయణ, కార్యదర్శి కొర్స రామకృష్ణ, బోట్లకుంట పేసా ఉపాధ్యక్షులు కొర్స ధర్మరాజు పాల్గొన్నారు. అలాగే సచివాలయ సిబ్బంది డీఏ పాయం మహేష్, వెటర్నరీ డాక్టర్ తెల్లం నాగరాజు, వైసీపీ నాయకులు చిలుకూరి నాగయ్య తదితరులు పాల్గొని ఆదివాసీ దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, భాష, జీవన విధానాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆదివాసీల హక్కులను పరిరక్షించడంతో పాటు పేసా చట్టం ద్వారా గ్రామసభలకు కల్పించిన హక్కులపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆదివాసీ సమాజ అభివృద్ధికి, హక్కుల పరిరక్షణకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే గౌతు శిరీష

● సమస్యల పరిష్కారానికి అండగా ఉంటాం: జిల్లా కలెక్టర్







పలాస ప్రజావాణి ప్రతినిధి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను పలాసలో గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలాస కేటీ రోడ్డు మీదుగా గిరిజనులు తమ సంప్రదాయ దుస్తులు ధరించి, సాంస్కృతిక నృత్యాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. సంప్రదాయ వాయిద్యాలు, నృత్యాలతో ర్యాలీ ఆద్యంతం సందడిగా సాగింది. అనంతరం పలాస రైల్వే గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌తో పాటు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గిరిజన సంప్రదాయాలు, సంస్కృతి, కళలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 200 మంది గిరిజన కళాకారులు థీంశా నృత్యాలు ప్రదర్శించి సభకు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నారు.

గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికే అనేక మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా గిరిజన ప్రాంతాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గిరిజనుల సంక్షేమం, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, కళలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

గిరిజన సంక్షేమమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్య, వైద్యం, ఉపాధి తదితర రంగాల్లో అవసరమైన సహకారం అందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. గిరిజనులు ఎదుర్కొంటున్న ఎటువంటి సమస్య అయినా తమ దృష్టికి తీసుకువస్తే, తన వంతు సహకారాన్ని అందించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు పలాసలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గిరిజనుల సంప్రదాయ నృత్యాలు, కళారూపాలు కార్యక్రమానికి హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

# ప్రతీ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన ఘనత ఆదివాసీలేదే?

- ఆనాటి స్వతంత్ర పోరులో సీతారాం రాజుకు మద్దతు నిచ్చిన ఘనత గిరిజనలకే దక్కుతుంది
- నక్సల్బరీ నుంచి నేటి మావోయిస్ట్ ఉద్యములో ముందు నడిచింది గిరిజనులే ?
- గిరిజనులు సమస్యలు పరి ష్కారం అయితే ఉద్యమాలు ఎందుకు?
- సీపీఐ ఎంఎల్ జనశక్తి రాష్ట్ర నేత కోనేరు రమేష





పలాస ప్రజావాణి ప్రతినిధి ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఆనాటి స్వతంత్ర పోరు నుంచి నేటి శ్రీకాకుళం నక్స్ బరి అలాగే మావోయిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించిన ఘనత గిరిజలకే దక్కుతుందని సిపిఐ ఎంఎల్ జనశక్తి రాష్ట్ర నేత కోనేరు రమేష్ అన్నారు.. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లాలోని మందస మండలంలో

ప్రపంచ ఆదివాసీ దినం సందర్భంగా మందస మండలం కొండ లోగాం లో గిరిజన శక్తి సంక్షేమ సంఘం, మానవ హక్కులు వేదిక, ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు కొన్ని .. డిమాండ్స్ లను తీర్మానం చేసారు. అందులో భాగంగా రహదారులు, త్రాగునీరు, అటవీ భూములు సంరక్షించుట, గ్రానైట్ క్వారీ త్రవ్వకాలు గిరిజన ప్రాంతాలు అడవి పై నిలుపుదల చేయమని, సాగులో ఉన్న భూములకు పట్టాలు మంజూరు కల్పించాలని తీర్మానాలు చేసారు. ఐటి డిఏ ప్రాజెక్ట్ నిర్మాణం శ్రీకాకుళం జిల్లా లో మందస మండలం కేంద్రంగా స్థాపించాలి. ఎస్టి గిరిజన ప్రాంతాలను ప్రత్యేకంగా " నోడల్ ఏజెన్సీ" గా ప్రకటించాలి. షెడ్యూల్ ఏరియా గిరిజన ప్రాంతాలు, శ్రీకాకుళం జిల్లా ను వెనుక బడిన ప్రాంతాలు గా గుర్తించి, సర్వే చేసి కమీషనర్ ల నియామకం చేయాలి.. గిరిజన ఉద్యమ ప్రజాహిత శ్రీకాకుళం జిల్లా ఎస్ఆర్ శంకరన్, ఐఏఎస్ కృషి భూ బదలాయింపు యాక్ట్ 1/70 ను కొనసాగించాలి. ట్రైబల్ ఏరియా లో ప్రత్యేక డీఎస్సీ రిక్రూట్మెంట్ నియామకం చేయాలి.. ఆశ్రమ పాఠశాల ల్లో ఉపాధ్యాయలకు రెగ్యులర్ చేయాలి. ఐటీడీఏ బైలా మరియు గురుకుల బైలా విద్యా సంస్థలు, గిరిజనులకే నిర్వహణ కు నియామకం చేయాలి. 5తిన్నావా షెడ్యూల్ ఉద్దేశ్యం హక్కులు నిర్వహించాలి..డబార్ సింగ్ రిజర్వ్యాయర్ నుండి కుడుమసాయి మెట్టు భూములకి లిఫ్ట్ ఇరిగేషన్ అమలు చేయాలి.. దామోదర్ సాగర్ నుండి బలియగామ్, కుసుమలా, బంసుగాం గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ అమలు చేయండి..శ్రీకాకుళం జిల్లా ను కరువు ప్రాంతం గా ప్రకటించాలి. అటవీ హక్కులు చట్టం 2006 ప్రకారం ప్రతీ గిరిజన కుటుంబంనకు.. మూడు ఎకరాలు డి .పట్టా మరియు పట్టాలను మంజూరు చేయించి అటవీ హక్కులు చట్టాన్ని మరింత ప్రతి బంధకం అమలు చేయాలి.. గిరిజన హక్కులు సంబంధించిన చట్టాలు, గిరిజనలకు అభివృద్ధి చెందిన జి.ఓ లు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా చేయడం. ఈ కార్యక్రమంలో ఇది.నరసింగ్ రావు, అధ్యక్షులు, గిరిజన శక్తి సంక్షేమ సంఘం, ఈ .నారాయణ రావు మాస్టర్, అధ్యక్షులు జిల్లా మానవ హక్కులు వేదిక, మరియు కామ్రేడ్ కోనేరు రమేష్, ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం. మరియు సవర నాగేశ్వర రావు మాస్టర్, సవర జగ్గారావు మాజీ ఎంపీటీసీ ,మాధవరావు, నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మున్నూరు కాపు కులస్తుల నూతన కమిటీ ఎన్నిక



చిలుకూరు ఆగస్టు09(ప్రజావాణి): చిలుకూరు గ్రామ మున్నూరు కాపు కులస్తుల సమావేశం కస్తూరి అప్పారావు ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు అమెరికా నుండి మున్నూరు కాపు పటేల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రజనీకాంత్ , రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయి చిలుకూరు మండల స్థాయి మున్నూరు కాపు పెద్దలు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాపు కులస్తుల అన్ని విషయాలను చర్చించడం జరిగింది అనంతరం కాపు కులస్తులు తో గ్రామ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ యొక్క కమిటీకి గ్రామ కమిటీకి అధ్యక్షులుగా శిరాపురపు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా యాలగొండ ప్రభాకర్, ఆవుల శ్రీనివాసరావు ,భద్రం రాజు పిచ్చయ్య, జనరల్ సెక్రటరీగా కస్తూరి వెంకటేశ్వర్లు(ఎల్ఐసి) కోశాధికారులుగా వేమన నరేందర్,కస్తూరి సత్యం,పూల వాసు,కార్యవర్గ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు,పోలెబోయిన రామకృష్ణ, సాగి గణేష్, భద్రరాజు వీరయ్య, చెరువు సతీష్,రాగవరపు నాగరాజు, మేకల వీరన్న రూపు వెంకన్న గౌరవ సలహాదారులుగా కస్తూరి సైదులు ,పోలె పోయిన గంగాధర్ రావు,సిరాపురపు భిక్షం, కాసారపు కృష్ణయ్య ,కస్తూరి సత్యనారాయణలను ఎన్నుకోవడం జరిగింది.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి అనూహ్యస్పందన

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం
- హాజరైన బిజెపి రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, కణంపల్లి చిరంజీవి రెడ్డి,





**అనంత పురం ఆగస్టు 09 మన ప్రజా వాణి** అనంతపురం నగరంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు రాష్ట్ర సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి , టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ సరిపూటి రమణ, రజక్ కార్పొరేషన్ డైరెక్టర్ పరమేష్ , రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్ రెడ్డి ,క్లాసికల్ డ్యాన్సర్ నేషనల్ అవార్డ్ గ్రహీత హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జీవితంలో కళ్ళు చాలా ముఖ్యమైనవి అని వాటిని అజాగ్రత్త పడితే భవిష్యత్తు అంధకారం అవుతుంది, కనుక మధ్యతరగతి కి చెందినటువంటి వారు కంటి ఆపరేషన్ కు 50 వేలు రూపాయలు పైగా ఖర్చు అవుతుంది. అలాంటి సమయంలో ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన అశోక్ రెడ్డి కి అభినందనలు తెలిపారు, అదేవిధంగా సక్ష్యం సంస్థ అనంతపురం నగరంలో 108 వ ఉచిత కంటి వైద్య శిబిరం అని, సాక్ష్యం దివ్యాంగుల సంరక్షణ కోసం పాటుపడుతున్నటువంటి సంస్థ, దాదాపు సక్ష్యం ఆధ్వర్యంలో 12,000 మంది పైగా ఉచిత కంటి పరీక్షలు చేయించిన ఏకైక సంస్థ అని వారు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరానికి చాలా గొప్ప ఆదరణ వచ్చిందని దాదాపు 250 మంది పైగా కంటి పరీక్షలు చేసుకోగా 80 మంది ఆపరేషన్ కి వాళ్లతో కావడం జరిగింది. వారిలో 40 మంది ఆపరేషన్ కు కడపలో ఉన్న పుష్పగిరి హాస్పిటల్ కి వెళ్ళారు,అదే విధంగా ప్రతి నెల రెండోవ ఆదివారం రోజు ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ను నిర్వహిస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రత్నమయ్య భాస్కర్ రెడ్డి,చంద్రశేఖర్,సాయి వివేక్ ,చంద్రమోహన్ రెడ్డి,గురు శ్రీధర్, లింగం నాయుడు, సునీల్, రవికుమార్, మురళి, మధుసూదన్, పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారము కోసము ఇంటింటికీ ఎమ్మెల్యే





**పలాస ప్రజావాణి ప్రతినిధి** సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు భరోసా స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడతానని హామీ.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాననిపలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వెల్లడిచేసారు.:ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఇంటింటి పర్యటన చేపట్టారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని కాశీబుగ్గ శాంతినగర్‌లో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో ఆమె పాల్గొని స్థానికులను నేరుగా కలుసుకున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల వద్దకే పాలన ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ..ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసు కోవడం ద్వారా వాటి పరిష్కారానికి మరింత సమర్థవంతంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. శాంతినగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధిలైట్లు తదితర స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పథకాల అమలులో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. అర్హత ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందని కుటుంబాల వివరాలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని గౌతు శిరీష పేర్కొన్నారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.

'మీ సమస్య.. నా బాధ్యత'

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనంత వరకు క్షేత్రస్థాయిలోనే సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ.. వారి సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రతి కుటుంబ సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇంటింటి పర్యటన సందర్భంగా పలువురు మహిళలు, వృద్ధులు, యువకులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. వారి నుంచి వివరాలు తెలుసుకున్న గౌతు శిరీష సంబంధిత అంశాలపై అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలతో మమేకమవుతూ ఎమ్మెల్యే చేపట్టిన ఇంటింటి పర్యటనకు స్థానిక టీడీపీ వార్డు ఇంచార్జి చెల్లూరు రామక్రిష్ణ, వజ్జ బాబురావు, పిరికర్ల విఠల్ రావు, లోడగల కామేశ్వరరావు, సూర్య నారాయణ, క్రిష్ణమూర్తి, శ్రీకాంత్, చిన్ని, సత్యం, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- సంకల్పంతో గిరిజనులు ఎదగాలి.
- ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.
- ప్రతి ఒక్కరూ తమ పిల్లలను విద్యావంతులుగా చేయాలి..
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- గిరిజన సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...
- ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప





**అనంతపురం బ్యూరో ఆగస్టు 9 : మన ప్రజా వాణి** గిరిజనుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, గిరిజనులు మంచి సంకల్పంతో అలాగే ఎదగాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబం లోనితమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని గిరిజన భవన్ లో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, రాష్ట్ర ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు సభావత్ సోమ్లా నాయక్ పాల్గొన్నారు. అలాగే వివిధ గిరిజన సంక్షేమ, అభివృద్ధి సంఘాల ప్రతినిధులు, గిరిజన గురుకుల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, పలువురు గిరిజన మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తొలుత ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ 1994 "సం" డిసెంబర్ 23న ఆదివాసుల హక్కుల పరిరక్షణ కొరకు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంను ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన నిర్వహించాలని ఐక్యరాజ్యసమితిలోని మానవ హక్కుల మరియు రక్షణ సబ్ కమిషన్ తీర్మానించి ఆమోద ముద్ర వేసిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలలోని ఆదివాసుల మానవ హక్కుల పరిరక్షణ పర్యావరణం అభివృద్ధి విద్యా మరియు వైద్య రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సహకారం అందించడమే అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ ముఖ్య ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు అనేకసంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న నేపథ్యంలో అర్హులందరూ వాటిని ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఎవరో వస్తారు, ఏదో చేస్తారని వేచిచూడకుండా ఒక సంకల్పంతో గిరిజనులు ఎదగాలని అన్నారు. తమ పిల్లలను మంచి విద్య బోధనలు నేర్పించి వారు ఉన్నత స్థాయికి వెళ్లడానికి దోహదపడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య, ఆహారం, దుస్తులు తదితర సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన గిరిజన సమాజం అర్జీలసమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖలు కృషి చేస్తున్నాయని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా బాల్యవివాహాల నిర్మూలనకు ప్రభుత్వానికి సహకరించాలని, క్షేత్రస్థాయిలో ఆయా గిరిజన ప్రాంతాల గ్రామాలలో ఉత్సవ వేడుకలు జరిగినప్పుడు గ్రామ దేవత సమక్షంలో బాల్య వివాహాలు జరిపించమని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞను పూనుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా గిరిజనలు అంటే ఒక ప్రత్యేక భావన ఉంటుందని, వారందరికీ కూడా ప్రత్యేకమైన కట్టుబాట్లు, ఆచారాలు, అలవాట్లు ఉంటాయని, ఇక్కడున్న వారందరికీ ఒక ప్రత్యేకత ఉంటుందని, మీరు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించిన మీతో పాటు మీ సాంప్రదాయాలను కట్టుబాట్లను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చదువుతున్న పిల్లలు ఎంతమంది ఉన్నా వారందరికీ తల్లికి వందనం పథకం ద్వారా ఏడాదికి రూ.15000 మంజూరు చేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అలాగే గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు, స్కిల్ డెవలప్మెంట్,ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అవసరాలను గుర్తించి గిరిజన ప్రజల సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.రైతులకు ప్రభుత్వం 100 శాతం రాయితీతో 10 ఎకరాల్లోపు ఉన్న ఇతర రైతులకు 90% రాయితీతో ఏపీఎంఐపి ద్వారా సూక్ష్మ సేద్య పరికరాల మంజూరు చేస్తున్నదని చిన్న, సన్న కారు పెద్ద కారు రైతులకు 50 శాతం రాయితీతో స్ప్రింకర్లను అందిస్తున్నట్లు తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు జరిగాయని అర్హులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం అమలవుతున్నదని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం, ప్రకృతి వ్యవసాయం, ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన పెంపొందించుకొని లబ్ధి పొందాలని సూచించారు.నిరుద్యోగులైన బి.ఈ.డి, టిటిసి చేసిన గిరిజన యువతి యువకులకు ఉచితంగా డీఎస్సీ 2024 కోచింగ్ ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. అటవీభూములు సాగులో ఉన్న గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు, గిరిజన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసులు అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ప్రభుత్వ చట్టాల పైన గిరిజనులకు అవగాహన ఉండాలని ఆదివాసుల జీవన విధానం సమాజానికి ఆదర్శం కావాలని అలాగే సాంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలని తెలిపారు. ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి సంస్కృత పరిరక్షణ కోసం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు వారి మాతృభాషలో సులభంగా అర్థమయ్యేలా బోధించి తద్వారా డ్రాపవుట్ రేట్ ను తగ్గించడం కోసం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుని అమలు చేస్తున్నదని తెలిపారు. జిల్లాలో కూడా గౌరవ జిల్లా కలెక్టర్ గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడుతున్నట్లు కొనియాడారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న గిరిజన ప్రజల అనేక సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన జిల్లా కలెక్టర్ వారి పనితీరు పట్ల అనేక సందర్భాల్లో ప్రశంసించారని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కలెక్టర్ కు గిరిజన ప్రజల తరపున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. గిరిజనులు విద్యాపరంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల జీవితాల్లో వెలుగు రేఖలు నింపడానికి ప్రోత్సహిస్తున్నదని, అర్హులకు ఉపకార వేతనాలు మంజూరు చేయడంతో పాటు రైతు భరోసా పథకం కింద గిరిజన రైతుల భూములకు ఏడాదికి పెట్టుబడి మంజూరు తద్వారా గిరిజన రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి కుష్బూ కొఠారి, ప్రిన్సిపాల్ లు మసూద్ వలి, ప్రవీణ్ కుమార్, కేశవ నాయక్, జిల్లా డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే ముసలయ్య మోహన్ గిరిజన సంఘాల నాయకులు పోలా మహేష్, సాకే వీరాంజనేయులు, మహేష్ నాయక్ బంజారా సంగ అధ్యక్షులు శివ శంకర్ నాయక్, అశ్వర్థ నాయక్, శ్రీమతి కావేటి ఉమా మహేశ్వరీ, సాకే ముసలయ్య, మల్లికార్జున నాయక్, ముత్యాలమ్మ, రవి కుమార్ నాయక్, పాల్యా రామాంజనేయులు నాయక్, రాజేష్ నాయక్, పామిడి రమేష్ నాయక్, సురేష్ నాయక్, సాకే గాయత్రి , తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రేపు బోనాల పండుగ సెలవు

రాష్ట్రంలో బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం రేపు సెలవు ప్రకటించినట్లు సమాచారం. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు సెలవు ఉండనుంది. ప్రభుత్వ కార్యాలయాలు కూడా మూసివేసే అవకాశం ఉంది. ప్రైవేట్ విద్యాసంస్థలు సైతం సెలవు ఇస్తున్నట్లు విద్యార్థులకు ఇప్పటికే సందేశాలు పంపుతున్నాయి.అయితే, 'సర్'కు రేపు చివరి తేదీ కావడంతో సంబంధిత విధుల్లో ఉన్న ఉద్యోగులు మాత్రం విధులకు హాజరై పనిచేయాల్సి ఉంటుంది.



## చిన్న మట్టపల్లి పంచాయతీ గుండు గూడెం గ్రామంలో ఘనంగా ఆదివాసి దినోత్సవం





**ప్రజావాణి ప్రతినిధి వి ఆర్ పురం మండలం ఆగస్టు 9.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ విఆర్ పురం మండలం చిన్న మట్టపల్లి పంచాయితీ గుండుగూడెం గ్రామంలో ఘనంగా ఆదివాసి దినోత్సవం జరుపుకున్న గ్రామస్తులు ముందుగా జెండా ఆవిష్కరణ చేసిన తర్వాత ర్యాలీగా బయలుదేరిన గ్రామస్తులు అలాగే ఈ సభలో ఉద్దేశించి ఆదివాసి నాయకులు పిట్టరామారావు కోటజయరాజు మాట్లాడుతూ ఆదివాసులు చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయితున్నాయని అలాగే 3జీవో 1/70 చట్టాలను కూడా పట్టిష్టంగా అమలు చేయాలని ఆదివాసులు తరఫున మేం ఖండిస్తున్నాం ఈ కార్యక్రమంలో పీసా కమిటీ సభ్యులు సాయం సత్యనారాయణ పిట్ట టింకు కరుణాకర్ కమిటీ సభ్యులు కోటం నాగిరెడ్డి సోడి శ్రీను సవలం దుర్గాప్రసాద్ కట్టి రామారావు సోడి వినోద్ కుమార్ సోడి రవి విజయ్ కుమార్ పిట్ట రాముడు మడివి బాలరాజు కోటం పాండురాజు కుంజ రామారావు ఉయిక లక్ష్మణరావు పిట్ట శంకర్ కుంజ రాజు కట్టం రమేష్ అలాగే మహిళా కమిటీ సభ్యులు సోడి మౌనిక పిట్ట కళావతి పిట్ట మౌనిక పిట్ట లక్ష్మి పాయం పాపమ్మ సుబ్బమ్మ కోడి బూబమ్మ మడివి బాయమ్మ మడివి మీనా ఉయిక వెంకటరమణ సోడి శాంతమ్మ ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు

## ఇతర రాష్ట్రాలనుంచి అక్రమంగా శ్రీకాకుళం తోపాటు పలాసకు అక్రం బంగార,నగదు దిగుమతి?..

- జిల్లాలో గుత్త వ్యాపారులు దందా నడుస్తుంది...
- గుట్టు చప్పుడు కాకుండా?దిగుమతి..?




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**బంగారం విలువతో పాటు వ్యాపార దుకాణాలను కూడా అదే రీతిలో పెరుగుతున్నాయి . ఇదే సమయాన గుత్త వ్యాపారులు గుట్టు చప్పుడు కాకుండా పెద్ద మొత్తములోబంగారం దందా సాగుతుందనీ ఇక్కడ చర్చ జరుగుతుంది. అనధికారికంగా అక్రమ దారుల్లో బంగారాన్ని తీసుకొస్తూ పెద్ద మొత్తములో.పన్నులు ఎగ్గొడుతూ వ్యాపారము చేస్తున్నారు . ఈ వ్యవహారము తెలిసిన అధికారులు పట్టించు కోవడం లేదు అన్న విమర్శలు ఉన్నాయి ..

ట్రావెల్స్ బస్సుల్లో అక్రం గోల్డ్ రవాణా?..

పలాస ,టెక్కలి ,నరసన్నపేట నాలోంచి విజయవాడ వైపు ప్రైవేట్ బస్సులోనే ఎక్కువగా బంగారం నగదు అక్రమ రవాణా సాగుతుందని తెలుస్తుంది. సాయంకాలం సమయంలోనే బస్సులు బయలుదేరేటప్పుడు ఈ కార్యక్రమం జరుగుతుంది శ్రీకాకుళం జిల్లా నుంచి కోట్ల రూపాయల నగదును వీటి ద్వారా గుట్టు చప్పుడు కాకుండా అదే మార్గన బంగారం దిగుమతి జరుగుతుందన్న సమాచారం ఉందనీ. ఇక్కడ ప్రజలు చర్చ్ నడుస్తుంది వ్యవహారంలో బస్సు సిబ్బందితో పాటు కీలకమైన వ్యక్తులు అండదండలతో సాగుతుందని చెప్పక తప్పట్లేదు ..

పట్టుబడిన అధికారులు కఠిన చర్యలు తీసుకోరట ..

తరచూ ట్రావెల్ బస్సులను అధికారులు బంగారం పట్టు పడితే సంబంధిత వ్యాపారులు మాత్రం పట్టించుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అధికారులు తనిఖీలు జగ్గంపేట వద్ద నరసన్నపేటకు చెందిన వ్యాపారికి ఐదు కోట్ల విలువైన నగదు బంగారం పట్టుబడిందినీ ప్రచారము సాగుతుంది. నరసన్నపేటకు చెందిన ఓ సిండికేట్ వ్యాపారి కార్ డ్రైవర్ బంగారం , నగదు తో పట్టుబడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ అక్రమ బంగారం నగదు ఎగుమతీ దిగుమతుల వ్యవహారము లో అధికారులు చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు ..

## పార్టీలకు అతీతంగా బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి

- బ్రాహ్మణ సమాజ పునర్నిర్మాణానికి కార్యాచరణ అవసరం: కోన రఘుపతి, మల్లాది విష్ణు




**విజయవాడ:** బ్రాహ్మణ సమాజం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉందని బ్రాహ్మణ నేతలు కోన రఘుపతి, మల్లాది విష్ణు అన్నారు. పార్టీలకు అతీతంగా బ్రాహ్మణులు రాజకీయంగా ఎదిగి, ఆయా రాజకీయ పార్టీలలో తమ ఉనికిని చాటుకునేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడుతున్న బ్రాహ్మణ సమాజ పునర్నిర్మాణానికి సమష్టిగా అడుగులు వేయాలని వారు సూచించారు. బ్రాహ్మణులకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కోవడంతో పాటు, సమాజ ప్రయోజనాలను కాపాడే విధంగా బలమైన కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు.బ్రాహ్మణుల రక్షణ కోసం ప్రత్యేకంగా 'బ్రాహ్మణ అట్రాసిటీ చట్టం' రూపొందించాలనే డిమాండ్‌ను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. బ్రాహ్మణులు కేవలం పౌరోహిత్యానికే పరిమితం కాలేదని, విద్య, వైద్యం, న్యాయ, వ్యాపార, పారిశ్రామిక, రాజకీయ, ఉద్యోగ తదితర అన్ని రంగాల్లో తమదైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ బ్రాహ్మణ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మాట్లాడుతూ దివంగత వైఎస్సార్‌తో పాటు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బ్రాహ్మణుల రాజకీయ, సామాజిక అభివృద్ధికి చేసిన పలు కార్యక్రమాలను గుర్తు చేశారు.

మల్లాది విష్ణుపై దాడిని ఖండించిన బ్రాహ్మణులుద

విజయవాడలో మల్లాది విష్ణుపై జరిగిన దాడిని ఈ సమావేశానికి హాజరైన బ్రాహ్మణ ప్రతినిధులు పార్టీలకతీతంగా ముక్తకంఠంతో ఖండించారు. బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే, ఏ రాజకీయ పార్టీ అయినా సరే బ్రాహ్మణులంతా ఏకతాటిపైకి వచ్చి తగిన విధంగా సమాధానం చెబుతామని హెచ్చరించారు.

బ్రాహ్మణ సమాజ ప్రయోజనాల కోసం రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని, సమాజ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని నేతలు పిలుపునిచ్చారు.

పలువురు బ్రాహ్మణ నాయకుల పాల్గొనడం

ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ నాయకులు వేదం హరిప్రసాద్, కొత్తపల్లి విజయ్‌కుమార్, ఓరుగంటి అనిల్‌కుమార్, ముకుందపురం నరేష్, మువ్వా ప్రసాద్, కొల్లూరు రవికిరణ్ శర్మ, నెల్లూరు సుబ్బు, జొన్నలగడ్డ కృష్ణప్రసాద్, ఎమ్మెస్‌కే ప్రసాద్, మాజీ డైరెక్టర్ కుప్పం ప్రసాద్‌రావు, మాజీ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, సీహెచ్ శేషగిరిరావు, జి.వి. ప్రసాద్, నిమ్మగడ్డ సత్యప్రకాశ్, శివప్రసాద్, చల్ల సుధాకర్, బ్రాహ్మణ మహిళా నాయకురాలు పుష్పలత, ద్రోణంరాజు అన్నపూర్ణ, కస్తూరి తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు ఇంద్రకంటి ప్రభాకర్ శర్మ, మధురభారతం సుధీర్ శర్మ, బాలాజీ శర్మ, బాలాజీ రావు, భీమ సురేంద్ర, కైప సురేంద్రబాబు శర్మ, చింతపల్లి లక్ష్మీనరసింహ, అనంతకుమార్ దీక్షితులు, ఆత్మకూరు సుబ్బారావు, కిషోర్, సనత్‌కుమార్, కే.ఎన్. శ్రీధర్, కృష్ణకాంత్ శర్మ, కృష్ణమూర్తి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో బ్రాహ్మణ బంధువులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బ్రాహ్మణ సమాజ హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం పార్టీలకతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశం పిలుపునిచ్చింది.

# పెన్షన్ దరఖాస్తుదారుల నుంచి పన్నులు వసూలు చేయడం ఆపాలి



**ప్రజావాణి ఆగస్టు 9** కమలాపూర్ మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే వారు నుంచి ఇంటి పన్ను నల్ల పన్ను చెల్లిస్తేనే దరఖాస్తులు స్వీకరిస్తామని మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ ఆరోపించాడు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే పేదల నుంచి బలవంతంగా పన్నులు వసూలు చేయడం అన్యాయం అని ఆయన పేర్కొన్నారు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు మికలాంగులు పెన్షన్ ద్వారా తమ కుటుంబాలకు ఎంతో కొంత ఆర్థిక ఆసరా లభిస్తుందని ఆశిస్తున్నారని తెలిపారు అలాంటివారు నుంచి దరఖాస్తు సమయంలోనే పన్నుల పేరుతో డబ్బులు వసూలు చేయడం వారిపై అదనపు ఆర్థిక భారం మోపడమే అన్నారు గ్రామపంచాయతీలకు పన్నులు వసూలు చేసేందుకు ప్రత్యేక వ్యవస్థ ఉందని సిబ్బంది ద్వారా ప్రతినెలా పన్నులు వసూలు చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు పెన్షన్ దరఖాస్తు చేసుకునే సమయంలోనే పేదల నుంచి అందిన కాడికి పన్నులు వసూలుచేసి ఇబ్బందులకు గురి చేయడం సరైన విధానం పెన్షన్ దరఖాస్తుదారుల నుంచి బలవంతంగా పన్నులు వసూలు చేయడం వెంటనే ఆపాలని ఇలాంటి పన్నులు చెల్లి ంపును షరతుగా పెట్టకుండా పెన్షన్ దరఖాస్తులు స్వీకరించాలని భూపతి ప్రవీణ్ డిమాండ్ చేశారుద

# జిల్లాస్థాయి రైతు మేళాను విజయవంతం చేయాలి

- నడికుడ మండల రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి
- మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ పిలుపు



**నడికుడ, ఆగస్టు 9:** హనుమకొండ జిల్లా కాళోజీ కళాక్షేత్రంలో ఈ నెల 10న నిర్వహించనున్న జిల్లాస్థాయి రైతు మేళా--2026ను విజయవంతం చేయాలని నడికుడ మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ కోరారు. మండలంలోని రైతు సోదర సోదరీమణులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో మేళాకు హాజరుకావాలని ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన సాగు పద్ధతులు, ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పించేందుకు రైతు మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగులో ఎదురవుతున్న సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు, సవాళ్లపై వ్యవసాయ నిపుణులు సూచనలు, సలహాలు అందిస్తారని పేర్కొన్నారు.మేళాలో మట్టి పరీక్షలు, సాయిల్ ప్రొఫైలింగ్, ఎరువులు--విత్తనాల సమర్థ వినియోగం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, శాస్త్రవేత్తలు, నిపుణులు పాల్గొని రైతులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తారని చెప్పారు.ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలపై సమగ్ర సమాచారం అందించడంతో పాటు, ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో వినియోగించుకునేలా ప్రోత్సహించడమే రైతు మేళా ప్రధాన ఉద్దేశమని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోరిక జైసింగ్ కోరారు.

# మన శరీరంలో అసలు విటమిన్ బి12 ఏం చేస్తుంది.. దీంతో కలిగే లాభాలేమిటి..?

విటమిన్ బి12 శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలలో ఒకటి. ఇది విటమిన్ బి కాంప్లెక్స్‌లో భాగం. ప్రపంచవ్యాప్తంగా సాధారణంగా కనిపించే పోషకాహార లోపాల్లో విటమిన్ బి12 లోపం కూడా ఒకటిగా ఉంది. మన నరాలు, ఎర్ర రక్త కణాలు ఆరోగ్యంగా ఉండటానికి ఇది ఎంతో అవసరం. శరీరంలోని అనేక ముఖ్యమైన విధుల్లో విటమిన్ బి12 కీలక పాత్ర పోషిస్తుండటంతో, దీని లోపం ఏర్పడితే వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. శరీరంలో శక్తి స్థాయిలను నిర్వహించడంలో విటమిన్ బి12 సహాయపడుతుంది. కార్బోహైడ్రేట్లను శరీరం ఉపయోగించుకోగలిగే గ్లూకోజ్‌గా మార్చే ప్రక్రియలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. విటమిన్ బి12 లోపం ఉన్నవారిలో తరచూ అలసట కనిపించడానికి ఇది కూడా ఒక కారణంగా పేర్కొంటారు. అయితే శక్తి కోసం ప్రాసెస్డ్ ఎనర్జీ డ్రింక్స్‌పై ఆధారపడటం కంటే, సహజ ఆహార వనరుల ద్వారా విటమిన్ బి12 పొందడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. మానసిక ఆరోగ్యానికి కూడా విటమిన్ బి12 ఉపయోగకరంగా ఉంటుంది. విటమిన్ డి మాదిరిగానే ఇది కూడా డిప్రెషన్ నిర్వహణలో ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొంటున్నారు. విటమిన్ బి12 లోపం ఉన్నప్పుడు చిరాకు, అలసట, నిరాశ, ఆందోళన లేదా నర్వస్‌నెస్ వంటి లక్షణాలు కనిపిస్తాయి.గుండె ఆరోగ్యానికి..గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలోనూ విటమిన్ బి12 ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రక్తంలో హోమోసిస్టీన్ స్థాయిలు అధికంగా ఉండటం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి గుండె సంబంధిత సమస్యల ప్రమాదం పెరుగుతుంది. విటమిన్ బి12 హోమోసిస్టీన్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే కొలెస్ట్రాల్, రక్తపోటును నియంత్రించడంలో, ధమనుల్లో ప్లాక్ పేరుకుపోకుండా నిరోధించడంలో కూడా ఇది సహాయపడుతుంది. జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి కూడా విటమిన్ బి12 అవసరం. శరీరంలో జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి ఇది సహాయపడుతుంది. అలాగే మంచి జీర్ణాశయ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహించడం, హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించడం ద్వారా జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చర్మం, జుట్టు, గోళ్ల ఆరోగ్యానికి కూడా విటమిన్ బి12 ఉపయోగపడుతుంది. కణాల పునరుత్పత్తిలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. చర్మంపై ఎర్రదనం, మచ్చలు, మొటిమలు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టు, గోళ్లు సులభంగా విరిగిపోకుండా బలంగా ఉండేందుకు కూడా ఇది తోడ్పడుతుంది.గర్భిణీలకు.. గర్భధారణ సమయంలో విటమిన్ బి12కి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. శరీరంలోని డీఎన్‌ఏ తయారీలో ఇది అవసరమైన పోషకం. శిశువు ఎదుగుదల, అభివృద్ధిలో డీఎన్‌ఏ కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా ఫోలేట్‌తో కలిసి పనిచేయడం ద్వారా శిశువులో కొన్ని జన్యుపరమైన లోపాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. విటమిన్ బి12 ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా అవసరం. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా రక్తహీనతను నివారించడంలో ఇది సహాయపడుతుంది. రక్తహీనత వల్ల బలహీనత, అలసట వంటి సమస్యలు కనిపిస్తాయి. అందువల్ల శరీరానికి తగినంత బి12 అందడం రక్తహీనత ప్రమాదాన్ని తగ్గించడంలో ముఖ్యమైందిగా పేర్కొంటున్నారు.క్యాన్సర్లను తగ్గించేందుకు..కొన్ని అధ్యయనాల ప్రకారం ఫోలేట్‌తో కలిపి విటమిన్ బి12 సప్లిమెంట్లను తీసుకోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ప్రోస్టేట్, పెద్దపేగు, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ల విషయంలో దీని ప్రయోజనాలపై అధ్యయనాలు ఉన్నట్లు తెలిపారు. అయితే దీనిని క్యాన్సర్‌కు నిర్ధారిత నివారణగా పరిగణించకూడదు. మెదడు, జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం వంటి కాగ్నిటివ్ ఫంక్షన్లను మెరుగ్గా ఉంచడంలో విటమిన్ బి12 పాత్ర ఉంటుంది. దీని లోపం అల్జీమర్స్, డిమెన్షియా వంటి నాడీ సంబంధిత క్షీణత సమస్యలతో సంబంధం కలిగి ఉంటుంది. వయసు పెరిగే కొద్దీ ఇటువంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో తగినంత బి12 తీసుకోవడం సహాయపడుతుంది.నిద్రలేమి సమస్య ఉంటే..నిద్ర విధానాన్ని క్రమబద్ధీకరించడంలోనూ విటమిన్ బి12 పాత్ర ఉంటుంది. శరీరంలో నిద్రకు సంబంధించిన హార్మోన్ మెలటోనిన్ ఉత్పత్తిలో ఇది సహాయపడుతుంది. విటమిన్ బి12 లోపం నిద్రలేమితో సంబంధం కలిగి ఉంటుంది.

# కురుబ సంఘం జిల్లా అధ్యక్షులుగా రాజహంస శ్రీనివాసులు

- ఓటింగ్లో 78 శాతం రాజహంసకు మద్దతిచ్చిన ఓటర్లు
- 3097 ఓట్లు సాధించిన రాజహంస





**అనంత పురం బ్యూరో ఆగస్టు 09 మన ప్రజా వాణి** అనంతపురం జిల్లా అధ్యక్షులుగా రాజహంస శ్రీనివాసులను కురుబ కులస్తులు ఓటింగ్ ద్వారా మద్దతు తెలిపారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఓటింగు జరిగింది. 4000 మంది ఓటర్లు ఎన్నికల్లో పాల్గొన్నారు. కురుబ సంఘం జిల్లా అధ్యక్షులకు రాజహంస శ్రీనివాసులు, ఎస్కే మల్లికార్జున, బోరంపల్లి ఆంజనేయులు పోటీలో ఉన్నారు. 4 వేల మంది అనంతపురం జిల్లా కురుబ కులస్తులు ఓటింగ్లో పాల్గొనగా 3097 ఓట్లు రాజా హంస శ్రీనివాసులకు వేసినట్లు తెలుస్తోంది. ఎస్కే మల్లికార్జున కు 750 ఓట్లు, బోరంపల్లి ఆంజనేయులకు 110 ఓట్లు దక్కినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రాజహంస శ్రీనివాసులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఏడు నియోజకవర్గాల వారు శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఓట్లు వేశారని తనకు 3097 ఓట్లు దక్కాయని రెండవ స్థానంలో ఎస్కే మల్లికార్జున, మూడో స్థానంలో బోరంపల్లి ఆంజనేయులు ఉన్నారని ఆయన తెలిపారు. ఎస్కే మల్లికార్జున కు 750 ఓట్లు వచ్చాయని బోరంపల్లి ఆంజనేయులుకు 110 ఓట్లు వేశారని ఆయన స్పష్టం చేశారు. తనను 3097 ఓట్లు 78%తో అతి భారీ మెజార్టీతో గెలిపించినందుకు కురుబ కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుబ కులస్తులకు అత్యధికంగా జడ్పిటిసి, ఎంపీటీసీ, మున్సిపాలిటీ, నగర పాలక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు అత్యధికంగా స్థానాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో 2029లో జరగబోవు ఎన్నికలకు రాజకీయ పార్టీలు ఒక ఎంపీ ,ఒక ఎమ్మెల్యే సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. కురుబలకు అత్యధిక స్థానాలు కేటాయించిన పార్టీకి తమ మద్దతు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు కేసి నాగన్న, పిడుగు కృష్ణమూర్తి, కొనకొండ్ల ఈశ్వరయ్య, ఎల్ఐసి వెంకటేశు, రామకృష్ణ లను ఉపాధ్యక్షులుగా, కార్యదర్శులుగా కోశాధికారిగా ఎన్నుకున్నట్లు రాజహంస శ్రీనివాసులు తెలిపారు.

# ఎంఆర్ఆర్ ఫౌండేషన్ నేతృత్వంలో ఉచితశిక్షణ దరఖాస్తుల స్వీకరన

- అభ్యర్థుల నుంచి తొలిరోజు విశేష స్పందన గెలుపే లక్ష్యంగా ముందడుగు వేయాలని అభిషేక్ రెడ్డి పిలుపు



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 09 (ప్రజావాణి)** ఎంఆర్ ఆర్ ఫౌండేషన్ మల్ రెడ్డి యువశక్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో అయన మాట్లాడుతూ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెట్టడమే కాకుండా ఇక్కడి యువతను ఉన్నతస్థాయికి చేర్చటం కూడా తన సంకల్పమని అన్నారు జీవితంలో ఎదుగుదలకు వేసేప్రతీ అడుగులో తమ సహకారం ఉంటుందని యువత కు ఆయన హామీ ఇచ్చారు. మల్ రెడ్డి యవశక్తి ఎంఅర్ఆర్ ఫౌండేషన్ నేతృత్వంలో మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి సారథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన పోలీస్ ఉద్యోగాల అభ్యర్థులకు ఉచిత శిక్షణ దృష్ట్యా ఆదివారం దరఖాస్తుల స్వీకరణ ఘనంగా ప్రారంభమైందని భవిష్యత్తు మొత్తం యువత చేతుల్లోనే ఉందని వారు సరైన మార్గంలో వెళ్తేనే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఇక్కడి యువతకు విద్య ఉద్యోగ ఉపాధి కల్పనపై దృష్టి సారించినట్లు తెలిపారు అభిషేక్ నేతృత్వంలో చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ ఉద్యోగ అభ్యర్థులంతా వినియోగించుకోవాలని సూచించారు మన జిల్లాకు పోస్టులు లేవని ఆందోళన చెందుతున్నారని కొన్ని కారణాలతోనే ఇక్కడ ప్రక్రియ ఆగినట్లు సమాచారం ఉందన్నారు ఈవిషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా నోటిఫికేషన్ వచ్చేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అప్పటి వరకు సమయం వృథాచేసుకోకుండా చదువులపై దృష్టి సారించాలని సూచించారు రేపటి జీవితానికి బలమైన పునాదివేసేలా మా ప్రయత్నం అభిషేక్ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు యువత చేస్తున్న ప్రయత్నాలకు తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని మల్ రెడ్డి యువశక్తి సారథి మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తెలిపారు. సివిల్స్ స్థాయిలో రాష్ట్ర పోలీస్ ఉద్యోగాలకు పోటీ సిలబస్ ఉన్న తరుణం లో ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా ప్రిపరేషన్ పైనే దృష్టి సారించాలని చెప్పారు ఇందుకు నిపుణుల పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తాము చేయనున్నట్లు చెప్పారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, సీఐ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు ఈసీ శేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్ రెడ్డి, నాయకులు మహిపాల్, పాండురంగారెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ భాస్కరాచారి,ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్లు, ఫిజిక్స్ ఫ్యాకల్టీ రమేశ్‌తోపాటు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు

# " బద్లావ్ జరూరి హై " - మార్పు రావాలని కరపత్రం ఆవిష్కరణ

- కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనను నిరసించండి
- సీపీఐ మండల కార్యదర్శి తీ పిరెడ్డి తిరుపతి రెడ్డి



**ఇలంతకుంట, ప్రజావాణి** కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేకత పాలన ను అరికట్టాలని అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ...ఆగస్టు 6 నుండి 14 వరకు దేశవ్యాప్త రాజకీయ ప్రచారం పాదయాత్రలకు సిపిఐ పిలుపునిచ్చింది. ఈ పాదయాత్రలు 2026 సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరగబోయే "బద్లావ్ జరూరీ హై" ( మార్పు అత్యవసరం) ర్యాలీలతో ముగుస్తాయి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగు ఈ పాదయాత్రలను సెప్టెంబర్ 1న మార్పు కోసం చలో ఢిల్లీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ పిలుపులో భాగంగా ఈ రోజు మండలంలోని పొత్తూర్ గ్రామ బస్టాండ్ అవరణలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. అలాగే రేపు జరగబోవు బైక్ ర్యాలీ జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలి. సార్వత్రిక విద్య, ఆరోగ్యం అందుబాటులోకి తేవాలి. అలాగే పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధత కల్పించాలి. ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలి. మహిళా రిజర్వేషన్ తక్షణం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను పరిరక్షించాలి అన్నారు. బ్యాలెట్ పేపరు పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించాలి అలాగే దళిత ఆదివాసీలపై దాడులను నిలిపివేయాలి. మహిళలలకు రక్షణ కల్పించాలి. నేడు భారతదేశం లో ఒక కీలకమైన మలుపులో నిలిచి ఉంది నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ దశబ్దం క్రమంగా ఆందోళన నిరషా మరియు పెరుగుతున్న కష్టాలకు దారి తీసింది ఎన్నికల సందర్భంగా బిజెపి అభివృద్ధి ఉపాధి సంక్షేమం సుపరి పాలన మరియు మెరుగైన భవిష్యత్తును అందిస్తామని వాగ్దానం చేసింది కానీ దానికి బదులుగా దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం భరించలేనీ ద్రవ్యోల్బణం ధరల పరుగుదల విస్తరిస్తున్న అసమానతలు బలహీనపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుంచించుకుపోతున్న ప్రజాస్వామ్యం మరియు ప్రభుత్వం సామాజికలను ఉద్రిక్తలను ఏరుకుంటుంది అయినాప్పటికీ మోదీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలని కోరినప్పుడల్లా ఈ చర్చను ఇతర అంశాల వైపునకు మళ్లిస్తున్నారు సామాన్య ప్రజలకు అన్యాయం చేస్తున్నారు మత విద్వేషాలతో యువతను ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాలం గడుపుతున్న పరిస్థితి ఉందన్నారు. మొన్నటికి మొన్న నీటి పరీక్ష పేపర్ లింకుతో దేశమంతటా విద్యార్థులు ఆందోళనలతో జంతర్ మంతర్ వద్ద విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని అలుపెరుగని పోరాటాలు చేస్తున్న విద్యార్థులపై దాడులు నాటి చార్జీలతో భయభ్రాంతులకు గురిచేసిన మూడు ప్రభుత్వానికి భవిష్యత్తులో తగిన గుణపాఠం ఈ దేశ ప్రజలు మహిళలు యువత విద్యార్థులు బుద్ధి చెప్తారని తెలియజేశారు. అలాగే భారత రాజ్యాంగాన్ని మార్చడం కొరకు మోడీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాను ఈ సందర్భంగా తెలియజేశారు. దేశ ప్రజలకు అన్యాయం చేస్తే వామపక్ష పార్టీలుగా పోరాటంలో ముందుండి కొట్లాటకు సిద్ధపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్ కుమార్ మరియు మండల నాయకులు బండారి చందు, దొమ్మటి శ్రీహరి, గుంటి బీరయ్య, శనిగరం శ్రీనివాస్, జుట్టు పవన్, బండారి రవి, ఇరుమళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది కుటుంబాన్ని పరామర్శించేందుకు వస్తున్న కేసీఆర్‌కు ఘన స్వాగతం

- గుడెప్పాడు వద్ద కార్యకర్తలతో ఎదురుచూసిన వంగల నారాయణరెడ్డి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాట్లు





**భూపాలపల్లి నియోజకవర్గం, కొప్పుల:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు నల్లబెల్లికి వస్తున్న సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతానికి సిద్ధమయ్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పెద్ది సుదర్శన్‌రెడ్డి తన ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో త్యాగాలు చేశారని నాయకులు గుర్తుచేసుకున్నారు. ఉద్యమ సమయంలో ఒక కన్ను కోల్పోయినప్పటికీ తెలంగాణ సాధన కోసం చివరి వరకు పోరాడిన త్యాగశీలి నాయకుడిగా ఆయనను కొనియాడారు. ఆయన మరణం తెలంగాణ ఉద్యమానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు, ఆయనకు నివాళులర్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు, కార్యకర్తలు నల్లబెల్లికి చేరుకున్నారు.ఈ క్రమంలో హనుమకొండ జిల్లా కొప్పుల గ్రామానికి చెందిన శాయంపేట మండల మాజీ జెడ్పీటీసీ రమాదేవి--నారాయణరెడ్డి దంపతులు తమ గ్రామం, మండలం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను సమీకరించి నర్సంపేటకు తరలివెళ్లారు. ప్రజా సమస్యలు, హక్కుల కోసం నిరంతరం కృషి చేసే నాయకుడిగా వంగల నారాయణరెడ్డి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని కార్యకర్తలు తెలిపారు.
కేసీఆర్ రాక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు వంగల నారాయణరెడ్డి తన అనుచరులు, కార్యకర్తలతో కలిసి మార్గమధ్యంలోని గుడెప్పాడు వద్ద వేచి ఉన్నారు. తమ అభిమాన నాయకుడు కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు, ఆయనను కలిసేందుకు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు.
పెద్ది సుదర్శన్‌రెడ్డి వంటి త్యాగశీలి నాయకుడికి నివాళు లర్పించేందుకు ప్రజలు స్వచ్ఛందంగా భారీగా తరలిరావడం ఆయనపై ఉన్న అపారమైన అభిమానానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. కేసీఆర్ రాకతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. నల్లబెల్లి పరిసర ప్రాంతాలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సందడిగా మారాయి.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు

# ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**శివ్వంపేట :** శివ్వంపేట మండలంలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన గోమారం గ్రామంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలోని గ్రామదేవతలకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. అమ్మవారికి బోనాలు సమర్పించిన అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారుపాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, వాకిటి హనుమంతు రెడ్డి, కుంట లక్ష్మణ్, బిక్షపతి రెడ్డి, నవీన్, దేవేందర్, నగేష్, విజయ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు జల్ జంగల్ జమీన్ అని నినదించిన పోరాట యోధుడు కుమ్రం భీం తెగువకు ప్రతిరూపాలు కేటీఆర్



ప్రకృతి పరిరక్షకులు, విభిన్న సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు ఆదివాసీలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అడవులను, చెట్లను, పుట్టలను, జంతువులను ప్రేమించే, పూజించే ఆదివాసీలు... 'జల్, జంగల్, జమీన్' అని నినదించిన పోరాట యోధుడు కుమ్రం భీం తెగువకు ప్రతిరూపాలు అని తెలిపారు.ఎస్టీల అభ్యున్నతి కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని, ఆ తర్వాత ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.. తండాలను, గిరిజన గూడేలను గ్రామ పంచాయితీలు చేసిందని అన్నారు..హైదరాబాద్ నడిబొడ్డున బంజారాహిల్స్‌లో ఆదివాసీ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే విధంగా.. కుమ్రం భీం ఆదివాసీ భవనాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు.

ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీం పేరు పెట్టడమే కాకుండా, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు.తండాలకు, గూడేలకు స్వచ్ఛమైన మంచినీరు సరఫరా చేయడం, ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం వంటి ఎన్నో కార్యక్రమాలు కూడా కేసీఆర్ హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా..

ఆదివాసీ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మావోయిజం లేదు డ్రగ్స్ సమస్యే

# నేడు ప్రధానం డీజీపీ సీవీ ఆనంద్



**వరంగల్ :** రాష్ట్రంలో మావోయిస్టుల ప్రముఖులతో పాటు క్యాడర్ లొంగిపోవడంతో మావోయిజం ప్రభావం ఇక లేదని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. నేడు డ్రగ్స్ సమస్య ప్రధానంగా ఉందని వెల్లడించారు. ఆదివారం వరంగల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.తన ట్రైనీ ఐపీఎస్ వరంగల్ నుంచే ప్రారంభమయ్యిందని గుర్తు చేశారు. ఆ రోజుల్లో ఇంటి నుంచి బయటకు వెళ్తే, తిరిగి వస్తామా అన్నంతగా నక్సల్స్ ప్రభావం ఉండేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 2010 నుంచి మావోయిజం తగ్గిందని అన్నారు. లొంగిపోయిన మావోలతో ములుగులో సోమవారం ఒక కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. లొంగిపోయిన, మావో బాధితుల కోసం ఒక ఆప్ తయారు చేశామని వెల్లడించారు. 1992-96 మధ్య చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా కొంత తక్కువ వచ్చిందని తమ దృష్టికి వచ్చిందని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

నార్కొటిక్ బ్యూరో, ట్రాఫిక్, సీఐడీకి చెందిన వారితో కలసి ఒక బృందంగా ఏర్పడి జిల్లాల పర్యటనలు చేస్తు న్నామని డీజీపీ ఆనంద్ తెలిపారు.

## మీకోసం అసెంబ్లీలో కొట్లాడతాం మీరు ఈ ప్రభుత్వ ద్రోహాన్ని గమనించండి విద్యార్థులతో హరీశ్‌రావు



**సిద్దిపేట:** నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థులకు అవార్డులు అందజేసి, వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు మాట్లాడు తూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీ వన్ రామ్ లాంటి మహనీయులు కల్పించిన రిజర్వేషన్ల వల్లే మనమంతా చదువుకుని ఉన్న త స్థానాల్లో ఉన్నామని తెలిపారు. ఆ రిజ ర్వేషన్ల ఫలాలతో గౌరవంగా బతుకుతున్న మనం తిరిగి సమాజానికి ఏదో ఒకటి చేయా లనే బాధ్యతను పదేళ్ల క్రితమే గుర్తించి సిద్ది పేటలో మాదిగ సామాజిక వర్గం ఉద్యో గులంతా కలిసి 'న్యూస్' సొసైటీని స్థాపించడం అభినందనీయమని కొనియాడా రు.నాకు సమాజం ఏం చేసింది అని అడిగేవాళ్లే ఎక్కువ ఉన్న ఈ రోజుల్లో, మేము సమాజానికి ఏం చేయగలం అని ఆలోచించి, ఉద్యోగులు తమ వేతనం నుంచి ప్రతినెలా వెయ్యి రూపాయలు పక్కనపెట్టి 10 లక్షల రూపాయల నిధిని ఏర్పాటు చేయడం గర్వ కారణమని హరీశ్‌రావు అన్నారు. ఫీజులు కట్టలేని పేద విద్యార్థులకు అండగా నిలబ డుతూ, ప్రతి సంవత్సరం స్కాలర్‌షిప్స్ ఇవ్వడం రాష్ట్రానికే ఆదర్శమని అన్నారు. ఐదే ళ్ల క్రితం ఫీజు కట్టలేక నా దగ్గరకు వచ్చిన హౌసింగ్ బోర్డుకు చెందిన రోహిత్ అనే అబ్బాయికి నేను సహాయం చేశానని తెలి పారు. ఇప్పుడు ఆ అబ్బాయికి ఏడాదికి 6 లక్ష ల జీతం వస్తోందని పేర్కొన్నారు. ఇచ్చాడని అన్నారు. కష్టపడి పైకొచ్చిన ఆ అబ్బాయి ఆలోచనా విధానం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు.

## సీనియర్ సిటిజన్లే టార్గెట్‌గా సైబర్ కేటుగాళ్ల

### కొత్త మోసాలకు పాల్పడుతున్నారు సీపీ సజ్జనార్



**గద్వాల:** మహారాష్ట్ర, కర్ణాటకలో వర్షాలు తగుముఖం పట్టడంతో ఆల్మట్టి, నారాయణ పూర్ డ్యాంలో నుంచి జూరాల డ్యాంకు వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో జూరాల గేట్లు మూసి వేసినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. అయితే జూరాల ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 80000 క్యూసెక్కులు వస్తుండగా దిగువకు 39 608 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఆరు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 318. 516 మీటర్లు కాగా ప్రస్తుతం 317. 51 మీటర్లుగా నమోదయింది. టీఎంసీలలో జూరాల ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 7. 663 టీఎంసీలు ఉంది. వరదలు తగ్గుముఖం పట్టడంతో జూరాల గేట్లు మూసివేశారు విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది.

## శ్రీశైలం జలాశయానికి తగ్గిన వరద



**శ్రీశైలం:** శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద తగ్గుముఖం పట్టింది. జూరాల నుంచి శ్రీశైలానికి 36,233 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం జలాశయం ప్రస్తుత నీటిమట్టం 878.20 అడుగులు. పూర్తిస్థాయి నీటమట్టం 885 అడుగులు. ప్రస్తుతం రిజర్వాయర్ నీటి నిల్వ 178 టీఎంసీలు కాగా, పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు. అధికారులు విద్యుత్ ఉత్పత్తి చేసి 38,369 క్యూసెక్కులను విడుదల చేశారు.

## ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో తప్పుడు విధానాలకు పాల్పడితే సహించం మాజీ ఎమ్మెల్యే



**సూర్యపేట :** వ్యక్తిగత కక్షలు రాజకీయ కారణాలతో మిగిలిన డబుల్ బెడ్ రూంఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియల్లో తప్పుడు విధానాలకు పాల్పడితే చూస్తూ ఊరుకో బోమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్వెల్లడించారు. ఆదివారం కోదాడలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మూడు సంవత్సరాల అనంతరం బాలాజీ నగంలోని 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను 548 లబ్ధిదారులకు అధికారులు పట్టాలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఇక మిగిలిన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అధికారులకు సూచించారు. నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలని ఆకాంక్షతో తాను శాసనసభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో పారదర్శకంగా కలెక్టర్ పర్యవేక్షణలో లబ్ధిదారులు ఎంపిక పూర్తి చేశానని తెలిపారు.అయితే అధికారుల నిర్లక్ష్యంతో పలు సాంకేతిక కారణాల దృష్ట్యా పట్టాలు పంపిణీ చేయలేకపోయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాము తక్షణమే మౌలిక వసతులు పూర్తి చేసి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని పలు మార్లు ఆందోళన చేశామన్నారు. అండర్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా నడుస్తుందని నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని విమర్శించారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్ కే నయీమ్, కౌన్సిలర్ చీమ నరేష్, ఉపేందర్ గౌడ్, అలవాల వెంకట్, ఉపేందర్, కరీముల్లా పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో 54 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత నలుగురు అరెస్టు



**యాదాద్రి భువనగిరి:** యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీగా మెఫెడ్రోన్ డ్రగ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బీబీనగర్ పోలీసులు, ఎస్‌వోటీ యాదాద్రి-భువనగిరి పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 27 కిలోల మెఫెడ్రోన్‌ను పట్టుకున్నారు. దీని విలువ సుమారు రూ.54 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో నలుగురిని అరెస్టు చేశారు. మరో నలుగురు పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు వెల్లడించారు.

యాదాద్రి భువనగిరి ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ అక్రమ తయారీ, రవాణా, విక్రయాలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం అందడంతో ఆగస్టు 8న కొండమడుగు గ్రామ శివారులో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వీఎ-49-జెఔ-1313 నంబరు గల ఫార్చ్యూనర్ కారును ఆపి తనిఖీ చేయగా 27 కిలోల మెఫెడ్రోన్‌తోపాటు సుమారు 40 కిలోల అసిటోన్ లభించింది.పోలీసుల విచారణలో కొండమడుగులోని వేటుకూరి ల్యాబ్స్‌లో ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు మెఫెడ్రోన్‌ను అక్రమంగా తయారు చేసినట్లు వెల్లడైంది. అనంతరం దాన్ని కొండమడుగు నుంచి నాగ్‌పూర్‌కు తరలించి అక్కడ పంపిణీ చేసేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల సమాచారంతో పోలీసులు వేటుకూరి ల్యాబ్స్‌లో తనిఖీలు నిర్వహించారు. డ్రగ్ తయారీలో ఉపయోగించిన రియాక్టర్, సెంట్రిఫ్యూజ్ తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత ల్యాబ్‌ను సీజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

**నలుగురి అరెస్టు**

అరెస్టయిన వారిలో మహారాష్ట్ర నాగ్‌పూర్‌కు చెందిన చేతన్ మధుకర్ మెష్రామ్ (49), అసోంలోని మారిగావ్‌కు చెందిన ముజామల్ హక్ (25), నాగ్‌పూర్‌కు చెందిన ఆకాశ్ అశో క్ గవాండే (31), హైదరాబాద్ చందా నగర్‌కు చెందిన ఉపద్రష్ట రమణమూర్తి (65) ఉన్నారు.చేతన్ డ్రగ్ తయారీకి ఆర్గనైజర్‌గా, ఆర్థిక సహకారం అందించిన వ్యక్తిగా.. ముజామల్ హక్ తయారీ ప్రక్రియలో సహ కరించిన వ్యక్తిగా.. ఆకాశ్ గవాండే అక్రమ రవాణాలో సహకరించిన వ్యక్తిగా.. రమణ మూర్తి వేటుకూరి ల్యాబ్స్ ఇన్‌చార్జిగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు.

**మరో నలుగురి కోసం గాలింపు**

ఈ కేసులో ఎం.డి. అయూబ్ అలీ (అసోం), చందా ప్రదీప్ ఠాకూర్ (నాగ్‌పూర్), గోపాల్ సిర్పట్ పటేలియా (నాగ్‌పూర్), యేటుకూరి రామరాజు (పీర్జాదిగూడ, మేడిపల్లి) పరారీలో ఉన్నారు. వీరిలో అయూబ్ అలీ ల్యాబ్ ఏర్పాటు, ముడి పదార్థాల సమీకరణ, కెమిస్ట్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించినట్లు.. ప్రదీప్ ఠాకూర్, గోపాల్ పటేలియా డ్రగ్ పెడ్లర్లుగా ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. యేటుకూరి రామరాజు ల్యాబ్ యజమానిగా ఉన్నట్లు తెలిపారు.

**భారీగా స్వాధీనం**

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో 27 కిలోల మెఫెడ్రోన్, 40 కిలోల అసిటోన్ లిక్విడ్, ఆరు సెల్‌ఫోన్లు, ఫార్చ్యూనర్ కారు, డ్రగ్ తయారీకి ఉపయోగించిన రియాక్టర్, సెంట్రిఫ్యూజ్, ఇతర పరికరాలు ఉన్నాయి. ఎన్‌డీపీఎస్ చట్ట నిబంధనలకు అనుగుణంగా, పంచుల సమక్షంలో చట్టపరమైన ప్రక్రియను పాటిస్తూ ఆపరేషన్ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన నిందితులను కోర్టులో హాజరుపరిచారు. కేసులో దర్యాప్తు కొనసాగుతోంది.

**డ్రగ్స్‌పై కఠిన చర్యలు: ఎస్పీ**

జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అక్షాంశ్ యాదవ్ తెలిపారు. కాపాడటం అందరి బాధ్యతన్నారు.

# 17 ఏళ్లకే రూ.3.5 కోట్ల స్కాలర్‌షిప్ అమెరికాలో ఫ్రీగా చదువుకునే ఛాన్స్ కొట్టేసిన తమిళనాడు విద్యార్థి

**అమెరికా:** అమెరికాలో చదువుకోవాలనేది ఇండియాలోని లక్షల మంది డ్రీమ్. అక్కడి యూనివర్సిటీల్లో అడ్మిషన్ దొరకడమే కష్టం. ఒకవేళ దొరికినా బోలెడంత డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. చాలా కుటుంబాలకు ఇది భారం. అలాంటిది తమిళనాడుకు చెందిన 17 ఏళ్ల ఒక విద్యార్థి అమెరికాలోని టాప్ యూనివర్సిటీల్లో ఒకటైన బ్రౌన్ యూనివర్సిటీలో చదువుకునే ఛాన్స్ కొట్టేశాడు. అది కూడా రూ.3.55 కోట్ల స్కాలర్‌షిప్‌తో. అంటే.. నాలుగేళ్ల చదువు పూర్తి ఉచితం. ఈ ఘనత సాధించింది తమిళనాడులోని ఈరోడ్‌కు చెందిన ప్రణవ్ ఇలాంగో అనే 17 ఏళ్ల విద్యార్థి.

ప్రణవ్‌కు చాలాకాలంగా విదేశాల్లో.. అందులోనూ అమెరికాలోని ప్రముఖ యూనివ ర్సిటల్లో చదువుకోవాలనే కోరిక ఉండేది. దీనికి అనుగుణంగా అతడు 13 ఏళ్ల వయసు నుంచే అక్కడి యూనవర్సిటీల్లో అడ్మిషన్లు,





స్కాలర్‌షిప్‌ల ప్రక్రియ గురించి తెలుసుకున్నాడు. ఇదే సమయంలో తన అకడమిక్, టెక్నికల్ స్కిల్స్ కూడా పెంచుకున్నాడు. దీనిలో భాగంగా డెక్స్‌టెరిటీ గ్లోబల్ నేషనల్ స్కాలర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో చేరాడు. తన నైపుణ్యాన్ని పెంచుకున్నాడు. మ్యాథమెటిక్స్, పబ్లిక్ హెల్త్‌ను కలపాలన్న తన ఆలోచనకు అనుగుణంగా చదువుకున్నాడు. ఇదే అంశంలో అతడు అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీలో ప్రతిభ కనిబరిచాడు. రూ.3.55 కోట్ల స్కాలర్‌షిప్ గెలుచుకున్నాడు. 8 ప్రైవేటు యూనివర్సిటీలతో కలిపి ఐవీ లీగ్ యూనివర్సిటీ పేరిట చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రణవ్ ఈ స్కాలర్‌షిప్‌నకు ఎంపి దీని ప్రకారం ప్రణవ్ నాలుగేళ్లపాటు బ్రౌన్ యూనివర్సిటీలో అండర్‌గ్రాడ్యుయేషన్ కోర్స్ చేసేందుకు అనుమతి, సహకారం లభిస్తుంది. ఈ రూ.3.55 కోట్లను యూనివర్సిటీలో చదువుకు, అక్కడ ఉండటానికి, ఇతర ఖర్చులకు కేటాయిస్తారు.

అంటే ట్యూషన్ ఫీజుతో పాటు, నివాస ఖర్చుల కింద నాలుగేళ్లపాటు ఈ మొత్తాన్ని అందిస్తారు.

దీంతో అతడు అక్కడ ఎలాంటి ఖర్చూ లేకుండా చదువు కోవచ్చు.

# లష్కరే తోయిబా సీనియర్ కమాండర్ అనుమానాస్పద మృతి

పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన సీనియర్ కమాండర్ ఖారీ సయీద్ అబ్దుల్ అజీజ్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. లష్కరేకు చెందిన ముసుగు సంస్థ జమాత్ ఉద్ దవాలో ఇతడు కీలక పాత్ర పోషిస్తున్నాడు. ప్రార్థనామందిరం ప్రవేశ ద్వారం వద్ద అతడు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఆ తర్వాత కోలుకో లేదు. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగానా, లేదా విషప్రయోగం కారణంగా మరణించాడా అనేది కచ్చితంగా తెలియరాలేదు. అబ్దుల్ అజీజ్ జమ్మూకశ్మీర్‌లో ప్రవేశించే ఉగ్రవాదులకు సేఫ్ హౌసలు, ఆర్థిక సాయం, తప్పుడు పత్రాలు సమకూర్చడం వంటివి చేస్తుంటాడు. నీలమ్ వ్యాలీ, ముజఫరాబాద్ మీదుగా ఉగ్రవాదులను పంపుతుంటాడు. ఎన్‌కౌంటర్లలో మరణించిన ఉగ్రవాదుల కుటుంబాలకు ఆర్థిక సాయం సమకూర్చడం కూడా ఇతడి బాధ్యత. ఇటీవల లష్కరేకు చెందిన సభ్యుడు రిజ్వాన్ హనీఫ్ ఓ వీడియో విడుదల చేశాడు. తమ సంస్థకు చెందిన 30 మంది సభ్యులను గురు



తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు ఆరోపించాడు. వీరంతా గత నాలుగేళ్లలో పాక్, పీవోకేలో మరణించినట్లు పేర్కొన్నాడు. ఇటువంటి హత్యలు జరుగుతున్నట్లు లష్కరే బహిరంగంగా అంగీకరించడం ఇదే తొలిసారి.

# పీజీ హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థిని మెడకు వైరు చుట్టి సెక్యూరిటీ గార్డు అత్యాచారం

**గాంధీనగర్:** ఒక విద్యార్థిని పీజీ వసతి గృహంలో నివసిస్తున్నది. రాత్రి వేళ వాకింగ్ కోసం టెర్రస్‌పైకి ఆమె వెళ్లింది. అక్కడ ఉన్న సెక్యూరిటీ గార్డు ఆ యువతి మెడకు వైరు బిగించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అక్కడి నుంచి పారిపోయిన ఆ నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. ఒక యువతి ఇంటీరియర్ డిజైనింగ్ చదువుతున్నది. ఆనంద్‌నగర్ ప్రాంతంలోని పేయింగ్ గెస్ట్ (పీజీ) వసతి గృహంలో ఆమె నివసిస్తున్నది. కాగా, ఆగస్ట్ 8న డిన్నర్ తర్వాత వాకింగ్ కోసం రాత్రి 10 గంటల సమయంలో హాస్టల్ బిల్డింగ్ టెర్రస్‌పైకి ఆ యువతి వెళ్లింది. అక్కడ సెక్యూరిటీ గార్డు ఉండటంతో కిందకు వచ్చేందుకు ఆమె ప్రయత్నించింది. అయితే సెక్యూరిటీ గార్డు ఆ మహిళ మెడకు వైరు చుట్టి బంధించాడు. ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. గాయాలతో ఉన్న ఆ యువతిని గుర్తించి ఆసుపత్రికి తరలించి చికి





త్స అందిస్తున్నారు. మరోవైపు ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే స్పందిం చారు. పీజీ హాస్టల్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. అక్కడ సెక్యూ రిటీ గార్డుగా పనిచేస్తున్న ధరమ్ సింగ్‌ను నిం దితుడిగా గుర్తించారు. శనివారం రాత్రంగా వెతికిన పోలీసులు చివరకు ఆదివారం ఉదయం అతడ్ని అరెస్ట్ చేశారు. నిందితుడు ధరమ్ సింగ్ ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాకు చెందిన వ్యక్తిని అని పోలీస్ అధికారి తెలిపారు. కొద్ది రోజుల కిందటే ఆ పీజీ హాస్టల్‌లో సెక్యూరిటీ గార్డుగా అతడు చేరినట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు

# జేపీఎస్‌సీ పరీక్ష రద్దుకు సిద్ధం కీలక డిమాండ్లపై

## సానుకూలం విద్యార్థులు చర్చకు రావాలన్న సీఎం

జార్ఖండ్‌లో జేపీఎస్‌సీ-జేఎస్ఎస్‌సీ పరీక్షలు రద్దు చేయాలంటూ విద్యార్థులు చేపట్టిన నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఇటీవల ఈ అంశంపై ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి విద్యార్థులతో చర్చిస్తామంటూ ప్రభుత్వం ప్రకటించింది. ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ పాల్గొన్నారు. విద్యార్థుల ఆందోళనపై మాట్లాడారు. "జేపీఎస్‌సీ-జేఎస్ఎస్‌సీ పరీక్షల అంశంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. పేపర్ లీకేజీ అంశంలో అవకతవకలకు పాల్పడిన నింది తుల్ని గుర్తించాం. వారికి కఠిన శిక్షలు పడతాయి. జార్ఖండ్‌కు చెందిన అన్ని వర్గాల ప్రజలు, యువత ఆందోళనల్ని మేం పరిగణనలోకి తీసుకుంటాం. బల ప్రయోగం చేయడం, సైన్యాన్ని, బుల్లెట్లు వాడటంకంటే చర్చల ద్వారా పరిష్కారం సాధ్యమవుతుందని మేం నమ్ముతాం." అని హేమంత్ వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో విద్యార్థుల ఉద్యమాన్ని రాజకీయ పార్టీలు ప్రభావితం చేస్తున్నా



యని ఆయన విమర్శించారు. విద్యార్థులు తమ హక్కులు సాధించుకునేందుకు రాజకీయ జోక్యాన్ని నివారించాలని, రాజకీయ పార్టీలు విద్యార్థుల్ని తప్పుదోవపట్టిస్తాయని ఆయన సూచించారు. ఈ పేపర్ లీకేజీలకు సంబంధించి ప్రధానంగా విద్యార్థులు డిమాండ్ చేస్తున్న కీలక విషయం.. ఇటీవల నిర్వహించిన పరీక్షను పూర్తిగా రద్దు చేయడం. రెండోది వీటిపై సీబీఐ విచారణ జరిపించడం. వీటిలో పరీక్షల రద్దుకు ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, సీబీఐ విచారణకే ప్రభుత్వం అంగీకరించడం లేదు. మరోవైపు.. సీఎం మాటల్ని నమ్మి, ప్రభుత్వంతో విద్యార్థులు మళ్లీ చర్చలు జరపాలని జార్ఖండ్ గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ కోరారు. సీఎం హామీపై విశ్వాసం ఉంచాలని ఆయన సూచించారు. విద్యార్థుల భవిష్యత్ విషయంలో ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల ఆందోళన 16వ రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో విద్యార్థులతో మరోసారి చర్చలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

# లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐకి ఆహ్వానం

## వ్యతిరేకిస్తూ 450 మంది విద్యార్థుల సంతకాలు

**హైదరాబాద్:** హైదరాబాద్ లోని ప్రముఖ నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవం అంశంపై వివాదం మొదలైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్‌ను యూనివర్సిటీ ఆహ్వానించింది. అయితే, సీజేఐని ఆహ్వానించడాన్ని ఇక్కడి విద్యార్థులు వ్యతిరేకిస్తున్నారు. ఈ మేరకు యూనివర్సిటీ వీసీకి 450 మంది విద్యార్థులు లేఖ కూడా రాశారు. హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవం ఇటీవల జరగాల్సి ఉంది. 2026లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న లా విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేసే స్నాతకోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడానికి యూనివర్సిటీ ఏర్పాట్లు చేసింది. దీనికి సీజేఐ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా యూనివర్సిటీ వర్గాలు గత నెలలో ఆహ్వానించాయి. అయితే, స్నాతకోత్సవానికి ఆయనను ఆహ్వానించడాన్ని యూనివర్సిటీకి






చెందిన అత్యధిక మంది విద్యార్థులు వ్యతిరేకిస్తున్నారు. దీనికి కారణం గత నెలలో జరిగిన పరిణామాలు. జూలై 20న సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో విద్యార్థులు నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళన సందర్భంగా అనేక మంది విద్యార్థులు గాయపడ్డారు. వాటికి సంబంధించి సుప్రీంకోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. ఈ కేసుల విషయంలో సీజేఐ వ్యవహరించిన తీరును నల్సార్ విద్యార్థులు వ్యతిరేకిస్తున్నారు. విద్యార్థుల తరఫు వాదనల్ని సీజేఐ సరిగ్గా పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ఆయనను ఆహ్వానించకూడదని నల్సార్ విద్యార్థులు నిర్ణయించారు. ఆయన చేతుల మీదుగా డిగ్రీ పట్టాలు తీసుకోవడాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు. ఈ అంశంపై 450 మంది విద్యార్థులు.. తమ సంతకాలతో యూనివర్సిటీ వీసీకి లేఖ రాశారు. స్నాతకోత్సవానికి సీజేఐని ఆహ్వానించాలన్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని వారు లేఖలో కోరారు. ఆయన రావడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. వీసీ సహా అధికారులతో ఈ అంశంపై చర్చించేందుకు సిద్ధమన్నారు. వీరి లేఖ కారణంగానే ఈ కార్యక్రమం వాయిదా పడినట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో సీజేఐని ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తే ఆందోళనలు, ఘర్షణ తలెత్తే అవకాశం కూడా ఉందని సమాచారం. అయితే, స్నాతకోత్సవానికి సంబంధించిన డేట్ ఇంకా ఖరారు కాలేదనే మరో ప్రచారం కూడా జరుగుతోంది. ఇక, ఈ అంశంపై ఇప్పటివరకు నల్సార్ యూనివర్సిటీ అధికారికంగా స్పందించలేదు.

# నేను ప్రధానిగా ఉన్నంతకాలం పాలస్తీనా దేశంగా ఉండదు

## ట్రంప్ ప్రతిపాదన తిరస్కరించిన నెతన్యాహు



తాను ప్రధానిగా ఉన్నంతకాలం పాలస్తీనా దేశంగా ఉండబోదని స్పష్టం చేశారు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు. ఈ అంశంలో ట్రంప్ ప్రతిపాదనను కూడా నెతన్యాహు తిరస్కరించారు. ఇది ట్రంప్‌నకు పెద్ద ఎదురుదెబ్బే అని చెప్పాలి. గాజాపై ఇజ్రాయెల్ చాలాకాలంగా దాడి చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గాజాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 15 అంశాల ప్రణాళికతో ఒక రోడ్ మ్యాప్ ప్రకటించారు. హమాస్, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందానికి రావాలన్నది వాటిలో ఒకటి. ఈ ప్రణాళికకు పాలస్తీనాతోపాటు, ఇతర గల్ఫ్ దేశాలు అంగీకరించాయి. ఇదే సమయంలో హమాస్ సంస్థ కూడా సానుకూలంగా స్పందించింది. అయితే, ఇజ్రాయెల్ తమ డిమాండ్లకు అంగీకరించాలని హమాస్ కోరింది. కానీ, ఈ ప్రతిపాదనను ఇజ్రాయెల్ పీఎం వ్యతిరేకించారు. ట్రంప్ ప్రతిపాదనకు అంగీకరించేది లేదన్నారు. తాను ప్రధానిగా ఉన్నంతకాలం పాలస్తీనాను ఒక దేశంగా గుర్తించబోమన్నారు. గాజాలో లేదా వెస్ట్‌బ్యాంక్‌లో ఎక్కడా పాలస్తీనా దేశాన్ని అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ట్రంప్ ప్రతిపాదనల్లో పాలస్తీనా దేశం ఏర్పాటు కూడా ఒకటి. అయితే, దీన్ని నెతన్యాహు వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు.. ట్రంప్ ప్రతిపాదనను నెతన్యాహు వ్యతిరేకించడాన్ని 8 దేశాలు వ్యతికేస్తున్నాయి. యూఏఈ, ఖతార్, జోర్డాన్, ఇండోనేసియా, పాకిస్తాన్, తుర్కియే, సౌదీ అరేబియా, ఈజిప్టులు నెతన్యాహు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. గాజాలో ఇంకా ఎంతకాలం ఇజ్రాయెల్ దాడులు చేస్తుందని ప్రశ్నిస్తున్నాయి.

ఇజ్రాయెల్ ఈ శాంతి ఒప్పందానికి అంగీకరించకుంటే తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించాయి. గాజా నుంచి ఇజ్రాయెల్ దళాల్ని ఉపసంహరించేది లేదన్నారు. హమాస్ ఉగ్రవాదులు పూర్తి నిరాయుధులుగా మారేంతవరకు తమ దళాలు అక్కడే ఉంటాయన్నారు. ఇదే సమయంలో ఇరాన్‌పై కూడా భారీ దాడికి ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే ఇజ్రాయెల్ సైన్యానికి సెలవులు రద్దు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల ఇరాన్‌పై దాడికి ముందు కూడా ఇలాగే సెలవులు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

# కెనడాలో విజృంభిస్తున్న కార్చిచ్చు 20000 మందికి ముప్పు బ్రిటీష్ కొలంబియాలో ఎమర్జెన్సీ ప్రకటన

కెనడాలో కార్చిచ్చు విజృంభిస్తోంది. కొద్ది రోజులుగా బ్రిటీష్ కొలంబియా ప్రాంతంలో కొనసాగుతున్న కార్చిచ్చు మరింత వేగంగా విస్తరిస్తోంది. వేల ఎకరాల అడవి తగలబడిపోతోంది. దీంతో కెనడా ప్రభుత్వం బ్రిటీష్ కొలంబియాలో ఎమర్జెన్సీ ప్రకటించింది. ఈ ప్రాంతంలోని 20,000 మందిని సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలివెళ్లాలని ఆదేశించింది. బాధితుల్ని రక్షించే సహాయక చర్యల్ని కొనసాగిస్తోంది. కార్చిచ్చు వేగంగా విస్తరిస్తుండటం వల్ల బ్రిటీష్ కొలంబియాలో ఎమర్జెన్సీ ప్రకటిం చామని అధికారులు తెలిపారు. అక్కడి అధికారుల వివరాల ప్రకారం.. ప్రస్తుతం ఈ ప్రాంతంలో 100 అడుగులు (30 మీటర్లు) ఎత్తులో మంటలు ఎగసిపడుతున్నాయి. ఇవి 200 అడుగుల వరకు



కూడా చేరుకునే అవకాశం ఉంది. పైగా ఈ మంటలు కృత్రిమ వాతావరణాన్ని సృష్టించి, మెరుపులు ఏర్పడేలా కూడా చేస్తుంది. కార్చిచ్చు విస్తరిస్తుండటంతో ఇప్పటికే భారీ ఆస్తి నష్టం జరిగింది. అనేక ఇళ్లు, కార్లు, ఆస్తులు కాలి బూడిదయ్యాయి. కొన్నిచోట్ల మంటలు వేగంగా వ్యాపించడంతో చాలా మంది మధ్యలో చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం కొన్నిచోట్ల మంటలు మొదలవ్వగా, అర్ధరాత్రి వరకు భారీగా వ్యాపించాయి. శనివారం ఒక్క రోజే 9,500 హెక్టార్ల (23,500 ఎకరాలు)కు మంటలు వ్యాపించాయి. దీంతో 12,000 మంది పౌరులు ఇక్కడినుంచి తరలి వెళ్లాల్సి వచ్చింది. ముఖ్యంగా సమ్మర్‌ల్యాండ్‌లో మొదలైన కార్చిచ్చు చాలా ప్రమాదకరంగా మారింది.

గత వారం నుంచి ఇక్కడ 70 చోట్ల కార్చిచ్చు వ్యాపించింది. అంతకుముందు వాటితో కలిపి 105 చోట్ల కార్చిచ్చు కొనసాగుతోందని బ్రిటీష్ కొలంబియా అటవీ శాఖ మంత్రి రవి పర్మార్ ప్రకటించారు. ఈ ఏడాదిలో కెనడాలో అనేకచోట్ల కార్చిచ్చు వ్యాపించి, భారీ నష్టాన్ని కలిగించింది.

2026లో 4 మిలియన్ల హెక్టార్లలో కార్చిచ్చు వ్యాపించి, వినాశనం సృష్టించింది. ముఖ్యంగా ఒంటారియో, క్యూబె క్ వంటి వేడిగా, పొడిగా ఉండే ప్రదేశాల్లోని అటవీ ప్రాంతాలు తగలబడిపోయాయి. కొన్నే ళ్లుగా దేశంలో కార్చిచ్చు ఘటనలు ఎక్కువగా జరుగుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

# అరామ్‌కో చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్ దాడి

## తామే చేశామని ప్రకటించిన హౌతీలు

సౌదీ అరేబియా లోని జజాన్‌లో ఉన్న అరామ్‌కో చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్ దాడి చేసినట్లు హౌతీలుప్రకటించారు. ఈ దాడికి తామే కారణమని హౌతీ సైనిక ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ యహ్యా సరీ తెలిపారు. తమ గగనతలంలో సౌదీ డ్రోన్ల చొరబాటుకు ప్రతిస్పందనగానే దాడి చేసినట్లు వెల్లడించారు. సౌదీ 'మినిస్ట్రీ ఆఫ్ ఎనర్జీ' కూడా ఆదివారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగినట్లు ధ్రువీకరించింది. అయితే అగ్నిమాపకసిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొంది. ఓ వైపు అమెరికా-ఇరాన్ ఘర్షణలతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఈ దాడి ప్రపంచ




వ్యాప్తంగా ఆందోళనకు గురిచేసింది. ఈ ఘటనకు కొద్ది రోజుల ముందే పాకిస్థాన్, సౌదీ అరేబియా, తుర్కియే దేశాలు 'మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్' పై సంతకాలు చేశాయి. మూడు దేశాల్లో ఏదైనా ఒకదానిపై సాయుధ దాడి జరిగితే మూడింటిపై జరిగిన దాడిగానే పరిగణించేలా ఒప్పందంలో పేర్కొన్నారు. ప్రాంతీయ భద్రతపై ఉద్రిక్తతలు పెరుగుతున్న ప్రాధాన్యం సంతరించుకుంది.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## తిరుపతికి చెందిన యువకుడు మృతి



**అమెరికా:** అమెరికాలో విషాదం నెలకొంది. ఒహాయో రాష్ట్రంలోని క్లీవ్‌లాండ్‌లో జరిగిన యాక్సిడెంట్‌లో ఏపీకి చెందిన తెలుగు విద్యార్థి మృతిచెందాడు. అతను ప్రయాణిస్తున్న కారును ఓ పికప్ ట్రక్కు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

వివరాల్లోకి వెళ్తే.. తిరుపతి జిల్లా చిట్వేల్ మండలం జెట్టివారిపాలెం గ్రామానికి చెందిన దిలీప్ కుమార్ కొన్నేళ్ల క్రితం ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాడు. కెంట్ స్టేట్ యూనివర్సిటీలో ఎంఎస్ చేస్తున్నాడు. ఈ క్రమంలో అతను రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇదిలా ఉంటే ఈ ప్రమాదంపై న్యూయార్క్‌లోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. దిలీప్ కుమార్ అకాల మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి తోడుగా ఉంటామని తెలిపింది. దిలీప్ కుటుంబసభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నామని.. మృతదేహాన్ని వీలైనంత తొందరగా స్వగ్రామానికి చేర్చేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

# ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మెడికో విద్యార్థి ప్రియాంక మృతి



**హైదరాబాద్ :** మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులు కారుతో ఢీ కొన్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డ మెడికోవిద్యార్థి ప్రియాంక ఆదివారం సాయంత్రం మృతి చెందింది. గత వారం రోజులుగా సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న ఆమె పరిస్థితి మరింత విషమించి మృతి చెందింది. ఏపీలోని రాజమహేంద్రవరంలో ఈనెల 3న రాత్రి సినిమామాల్ నుంచి తన స్నేహితుడితో బయటకు వచ్చిన ప్రియాంక వాహనాన్ని మద్యం మత్తులో ఉన్న దస్వంత్, ఆండ్రూ జోసఫ్ కారుతో ఢీ కొట్టారు. దీంతో ప్రియాంక తలకు తీవ్ర గాయాలతో ఆమెను స్థానిక ఆసుపత్రిలో అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. అప్పటి నుంచి ఆమెకు వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందజేశారు. ఆమెను బతికించేందుకు వైద్యులు శతవిధాలా ప్రయత్నించినప్పటికీ ఆరోగ్యం సహకరించక పోవడంతో ఆమె తుదిశ్వాస విడిచింది. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా వారికి 14 రోజుల పాటు రిమాండ్ విధించింది.

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

## ఆక్టోపస్ భవనం వరకు క్యూలైన్‌లో భక్తులు



**తిరుమల :** గోవిందా హరి గోవిందా.. గోకుల నందా గోవిందా అంటూ తిరుమల లో భక్తులు స్వామివారి దర్శనం కోసం భారీ సంఖ్యలో క్యూలైన్‌లలో నిలబడ్డారు. వారాంతపు సెలవు దినాలు కావడంతో శని, ఆదివారాలు భక్తులతో కిటకిటలాడాయి. శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండిపోయి ఆక్టోపస్ భవనం వరకు క్యూలైన్‌లో నిలబడ్డారు. వేంకటేశ్వరస్వామిని 87,658 మంది భక్తులు దర్శించుకోగా 40,606 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు చెల్లించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.13 కోట్ల ఆదాయం వచ్చిందని టీటీడీ ఆలయ అధికారులు తెలిపారు.

4.15 లక్షల లడ్డూలను విక్రయించామని, 3.09 లక్షల మందికి అన్న ప్రసాదం అందించామని వివరించారు.

# నాటు బాంబులు వేసి చోరీకి యత్నం

## అడ్డుకున్న వాచ్‌మెన్ దారుణ హత్య



**చిత్తూరు జిల్లా** ఏపీలోని చిత్తూరు జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. అర్ధరాత్రి నాటు బాంబులు వేసి ఫాంహౌస్‌లో దోపిడీకి ప్రయత్నించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిత్రూరు గ్రామీణ మండలం మంగాపురానికి చెందిన పట్టాభి నాయుడు అమెరికాలో స్థిరపడ్డాడు. ఆయన స్వగ్రామంలో ఉన్న మామిడి తోటలో ఫాంహౌస్ నిర్మించుకున్నాడు. దానిని తన చెల్లి విజయ, బావ వెంటకేష్ నాయుడు చూస్తున్నారు. కాగా, అర్ధరాత్రి ఫాంహౌస్‌లోకి చొరబడిన దుండగులు రెండు కుక్కలకు మత్తు మందు ఇచ్చి చోరీకి ప్రయత్నించారు. ఈ క్రమంలో వాచ్‌మెన్ ఆనందరావు(52) అడ్డుకోవడంతో గొంతుకోసి హతమార్చారు. అనంతరం కిటికీపై నాటు బాంబులు వేశారు. భయపడిపోయిన విజయ దంపతులు గట్టిగా అరవడంతో దుండగులు పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మహిళా ఎస్ఐపై దాడి కేసు వైసీపీ నేత చింతాడ

## రవికుమార్‌కు ఆగస్టు 21 వరకు రిమాండ్



**శ్రీకాకుళం:** మహిళా ఎస్ఐపై దాడి కేసులో వైసీపీ నేత చింతాడ రవికుమార్‌కు ఆగస్టు 21వ తేదీ వరకు శ్రీకాకుళం కోర్టు రిమాండ్ విధించింది. 13 రోజుల పాటు మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారు. అనంతరం రవికు మార్‌ను జిల్లా జైలుకు పోలీసులు తరలించారు. అతడిని రోడ్డుపై నడిపించుకుంటూ శ్రీకాకుళం కోర్టుకు పోలీసులు తీసుకుచ్చారు. పాతపట్నంలో వైద్య పరీక్షల అనంతరం న్యాయస్థానంలో పోలీసులు హాజరుపరిచారు. మహిళా ఎస్ఐపై దాడి చేసిన కేసులో నిన్న చింతాడరవిని పోలీసులుఅరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# శ్రీశైల మల్లన్న భక్తులకు అలర్ట్

## ఆ సేవలు నిలిపివేత



**నంద్యాల:** శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తులు పోటెత్తారు. వరుస సెలవుల నేపథ్యంలో భక్తులు భారీగా ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. భక్తులు భారీగా తరలి రావడంతో స్వామివారి దర్శనానికి సుమారు 2 గంటల సమయం పడుతుంది. అలాగే, వరుణయాగం సందర్భంగా ఈరోజు , ఆర్జిత సేవలు, స్పర్శ దర్శనాలు నిలిపివేశారు. భక్తుల వాహనాలు ఎక్కువగా రావడంతో శ్రీశైలంలో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. దీంతో శ్రీశైలం రహదారుల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. శ్రీశైలం టోల్‌గేట్ నుంచి ముఖ ద్వారం వరకు వాహనాల రాకపోకలు స్తంభించాయి. కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోయి భక్తులు ఇబ్బందులు పడు తున్నారు.

# అరాచకాలు అక్రమాలు చేసే వైసీపీ

## కనుమరుగైపోయింది మంత్రి డీబీవీ స్వామి



**ప్రకాశం జిల్లా :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పారదర్శకంగా జరిగిన డీఎస్సీలో వైసీపీ నేతలు నానాయాగి చేస్తున్నారని ధ్వజమెత్తారు. డీఎస్సీ అడ్డుకోవడం కోసం 350కు పైగా కేసులను వైసీపీ నేతలు వేశారని ఆగ్రహించారు. ఆ కేసులన్నీ కోర్టులు పరిష్కరించాయని వెల్లడించారు. ఈరోజు పకాశం జిల్లాలో మంత్రి డీబీవీ స్వామి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎప్పుడు డీఎస్సీ ఇచ్చిన తెలుగుదేశం ప్రభుత్వంలోనే ఇచ్చామని వ్యాఖ్యానించారు.

9 నెలలు ఉద్యోగాలు చేసిన తర్వాత ఏదో అన్యాయం జరిగిందని వైసీపీ నాయకులు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. ఏపీ హైకోర్టు కూడా వైసీపీ నేత డీఎస్సీపై వేసిన పిల్‌ను కొట్టివేసిందని ప్రస్తావించారు. పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం పెడితే అక్కడ కూడా తిరస్కరించారని చెప్పుకొచ్చారు. అన్యాయం జరిగిందని ఒక్క డీఎస్సీ అభ్యర్థి కూడా బయటకు రావడం లేదని.. కానీ డీఎస్సీపై ఆయా గ్రామాల్లో వైసీపీ నాయకులే ర్యాలీలు చేయడం విడ్డూరంగా ఉందని సెటైర్లు గుప్పించారు.

వైసీపీ అక్రమాలపై ఉద్యోగస్తులు తిరగపడుతున్నారని మంత్రి అన్నారు. అరాచకాలు, అక్రమాలు చేసే ఆ పార్టీ కనుమరుగైపో యిందని విమర్శించారు. మంత్రి నారా లోకేశ్ రాజీనామా అడిగే ముందు వైసీపీ నాయకులకు అసలు బుద్ధుందా అని ప్రశ్నించారు. తలకిందులుగా తపస్సు చేసినా వైసీపీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని మంత్రి డోలా బాల వీరాంజనే యస్వామి పేర్కొన్నారు.

# ఘోర విషాదం పిడుగు పడి ఇద్దరు మహిళలు మృతి



**శ్రీకాకుళం:** జిల్లాలో ఇవాళ భారీ వర్షాలతో కూడిన పిడుగులు బీభత్సం సృష్టించాయి. మందస ఏజెన్సీ ప్రాంతంలోని పాతకోటలో పిడుగు పడి ఇద్దరు మహిళలు మృతిచెందగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులను కట్ట సుమిద్రి, సవర జోరాగా గుర్తించారు. బాధితులంతా వ్యవసాయ పనులు చేస్తుండగా.. ఒక్కసారిగా పిడుగు పడింది. దీంతో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. క్షతగాత్రులను స్థానికులు వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో పాతకోటలో విషాదఛాయలు అలుముకోగా.. మృతుల కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కాగా, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఉత్తరాంధ్రలో వాతావరణం మారింది. శ్రీకాకుళం జిల్లాతో పాటు పలుచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాల కింద ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచిస్తున్నారు.

# తెల్ల దుస్తులు ధరించి ఏనుగులకు

## కనిపించొద్దు డీఎఫ్‌వో ప్రసన్న



**బొబ్బిలి:** విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పిరిడి గ్రామ చెరువులో అడవి ఏనుగుల గుంపు తిష్టవేసింది. ఈ మేరకు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. తెల్లని దుస్తులు ధరిస్తే గజరాజులకు కనిపించకుండా ఉండాలని, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని సూచించారు. వాటిని గ్రామాల నుంచి దూరంగా తరిమేందుకు శిక్షణ పొందిన కుంకి ఏనుగులను రంగంలోకి దించినట్లు డీఎఫ్‌వో ప్రసన్న పేర్కొన్నారు. వాటిని చూడగానే అడవి ఏనుగులు భయంతో పరుగులు తీస్తున్నట్లు గుర్తించామన్నారు. శిక్షణ పొందిన ఏనుగుల సహాయంతో అడవి ఏనుగులను మచ్చిక చేసే పరిస్థితిని కల్పిస్తున్నామని డీఎఫ్‌వో ప్రసన్న తెలిపారు. ప్రస్తుతం పిరిడి చెరువు పరిసర ప్రాంతాల్లో ఏనుగుల కదలికలను అటవీశాఖ సిబ్బంది నిశితంగా పరిశీలిస్తోందని పేర్కొన్నారు. గ్రామాల వైపు అవి రాకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. రెండు రోజుల పాటు ఏనుగులు సంచరిస్తున్న పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎఫ్‌వో సూచించారు. ఏనుగులు కనిపించినప్పుడు వాటి వద్దకు వెళ్లడం, ఫొటోలు లేదా వీడియోల కోసం దగ్గరగా వెళ్లడం చేయరాదని హెచ్చరించారు. గుంపుగా వెళ్లి ఏనుగులను తరిమేందుకు అందించాలని డీఎఫ్‌వో ప్రసన్న సూచించారు.

# ఆదివాసీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబే

## ప్రధాన కారణం మంత్రి సంధ్యారాణి




**విజయవాడ:** నేడు ఆదివాసీలు గౌరవంగా జీవిస్తున్నారంటే అందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాన కారణమని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం అనేది గతంలో ఎవరూ చూడలేదన్నారు. సీఎం చంద్రబాబు వచ్చాకే.. ఆదివాసీ దినోత్సవం సంబరంగా జరుగుతుందని గుర్తు చేశారు. నేడు గిరిజనులు బాగా చదువుకుని అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. నాడు ఎన్టీఆర్, తరువాత చంద్రబాబు హయాంలోనే గిరిజనులకు మేలు జరిగిందని చెప్పారు. స్కూల్ అఫ్ ఎక్సలెన్సీ, కాలేజీ ఆఫ్ ఎక్సలెన్సీ ద్వారా రెండు లక్షల మంది గిరిజనులు చదువుకొంటున్నారని వివరించారు. నేడు ప్రతి క్లాస్‌కి ఓ టీచర్ ఉన్నారంటే అందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కారణమని పేర్కొన్నారు. యాభై ఏళ్లకే గిరిజనులకు సీఎం చంద్రబాబు పెన్షన్ ఇచ్చారని అన్నారు. గత ప్రభుత్వం 18 పథకాలను రద్దు చేసి గిరిజనులు పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ సీఎంగా చంద్రబాబు వచ్చాక ఆ 18 పథకాలను మళ్లీ అమలు చేశారని చెప్పారు. ఈ రెండేళ్లల్లో రాష్ట్రంలో రూ. 2,500 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో రహదార్లు, మౌలిక సౌకర్యాలు కల్పించారని చెప్పారు. ఫీడర్ అంబులెన్స్‌ల సృష్టికర్త చంద్రబాబు అని అన్నారు.

# కోకాబుర్రా బంతులు శ్రీలంక పిచ్‌లు

## పడిక్కల్ శతక రహస్యమిదే

'నయావాల్' ఛతేశ్వర్ పూజారా వీడ్కోలు అనంతరం మూడో స్థానంలో నిఖార్సైన ఆటగాడి కోసం ఎదురుచూస్తున్న భారత జట్టు నిరీక్షణకు తెరపడేలా ఉంది. సాయి సుదర్శన్ గాయంతో శ్రీలంక పర్యటనకు దూరమవ్వగా.. అవకాశాన్ని అందిపుచ్చుకున్న దేవ్‌దత్ పడిక్కలశతకంతో చెలరేగాడు. ఓపెనర్లు విఫలమైనా గోడలా వికెట్ల పతనాన్ని అడ్డుకుంటూ.. కీలక భాగస్వామ్యాలు నెలకొల్పుతూ లంక బౌలర్ల భరతం పట్టిన పడిక్కల్ నేను సరైనోడిని అని నిరూపించుకున్నాడు. లంకపై అంతలా విజయవంతమవ్వడానికి పక్కా ప్లాన్‌తో సాధన చేశాడీ లెఫ్ట్ హ్యాండర్.



విదేశీ పర్యటనల్లో రాణించాలంటే అక్కడి పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ప్రత్యర్థి బౌలర్ల బల హీనతలను పసిగట్టి.. జట్టును ఆదుకునే ఇన్నింగ్స్‌లు ఆడాలి. మూడో స్థానంపై కన్నేసిన సాయి సుదర్శన్ గాయం నుంచి కోలుకోలేదు. కరుణ్ నాయర్, వాషింగ్టన్ సుందర్‌లు సైతం స్క్వాడ్‌లో లేరు. ఈ పరిస్థితుల్లో భారీ సెంచరీ కొడితే.. జట్టును గట్టెక్కిస్తే చాలు మరిన్ని అవకాశాలు వస్తాయి. వామప్ మ్యాచ్‌లో దేవ్‌దత్ పడిక్కల్ అదే పని చేశాడు.

లంక పర్యటనకు ఎంపికవ్వగానే అతడు తన బ్యాటింగ్ సన్నద్ధతను మార్చాడు. బెంగళూరులో తన చిన్నప్పటి కోచ్ మొహమ్మద్ నసీరుద్దీన్ తో కలిసి వర్కవుట్ చేశాడు. కోకాబుర్రా బంతులు, శ్రీలంక తరహా పిచ్‌లను తయారు చేయించుకొని బ్యాటింగ్ చేయడం ద్వారా అతడు వామప్ మ్యాచ్‌లో శతకం సాధించగలిగాడు.

# హై జంప్‌లో భారత్‌కు తొలి రజతం

## చరిత్ర సృష్టించిన బసంత్

అమెరికాలోని ఒరెగా వేదికగా జరుగుతున్న అండర్ 20 ఛాంపియన్‌షిప్స్ 2026లో భారత అథ్లెట్లు పతకాల వేట కొనసాగిస్తున్నారు. జావెలిన్ త్రోలో పదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ అశిష్ యాదవ్‌రజతం కొల్లగొట్టగా.. హై జంప్‌లో బసంత్ కుమార్ మేఘ్వాల్ చరిత్ర సృష్టించాడు. పురుషుల ఫైనల్లో సత్తా చాటిన బసంత్ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో వెండి వెలుగులు విరజిమ్మాడు.
అండర్ 20 ఛాంపియన్‌షిప్స్‌లో భారత కుర్రాళ్లు రికార్డులు పట్టేస్తున్నారు. జావెలిన్ త్రోలో భావి తారగా ఎదుగుతున్న అశీష్ యాదవ్ సిల్వర్ మెడల్ సాధించిన మరునాడే.. హై జంపర్ బసంత్ కుమార్ మేఘ్వాల్ సైతం వెం






డి పతకం గెలుపొందాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో భారత అథ్లెట్ రెండో ప్రయత్నంలో ఏకంగా 2.21 మీటర్ల ఎత్తు దూకాడు. తద్వారా వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ అందుకున్నాడు. అండర్ 20 ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు హై జంప్‌లో తొలి పతకం సాధించిన బసంత్ చరిత్రకెక్కాడు. లాంగ్ జంప్‌లో షహన్వాజ్ ఖాన్ కాంస్యంతో మెరిశాడు. శనివారం పురుషుల జావెలిన్ త్రో ఫైనల్లో అశీష్ యాద వ్ 74.09 మీటర్ల దూరం ఈటెను విసిరి రెండో స్థానంతో రజతం పట్టేసిన విషయం తెలిసిందే. పదేళ్ల క్రితం నీరజ్ పసిడి గెలిచిన ఈ టోర్నీలో అశీష్ అంచనాలు అందుకుంటూ మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాడు.

# షేర్-ఇ-పంజాబ్ టీ20 లీగ్‌లో అభిషేక్ శర్మ గిల్

## ఏ జట్ల తరపున ఆడనున్నారంటే

పంజాబ్ క్రికెట్ సంఘం (పీసీఏ) ఆధ్వర్యంలో తొలిసారిగా జరగనున్న షేర్-ఇ-పంజాబ్ టీ20 లీగ్‌కు స్టార్ క్రికెటర్లు సిద్ధమయ్యారు. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, యువ సంచలనం అభిషేక్ శర్మలను అధికారులు మార్కీ ప్లేయర్లుగా ప్రకటించారు. దీంతో తొలి సీజన్‌లోనే ఈ లీగ్‌కు భారీ క్రేజ్ లభించింది. గిల్ ఫజిల్కా ఫాల్కన్స్ తరఫున బరిలోకి దిగనుండగా.. అభిషేక్ శర్మ అమృత్‌సర్ సూర్మాస్‌కు ప్రాతినిధ్యం వహించనున్నాడు. వీరితో పాటు స్టార్ ప్లేయర్లు అర్ష్‌దీప్ సింగ్, ప్రభ్‌సిమ్రన్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్‌లు కూడా మార్కీ ప్లేయర్లుగా వివిధ జట్లకు ఎంపికయ్యారు. ఆరు జట్లతో జరగనున్న ఈ టోర్నీలో మొత్తం 27 మ్యాచ్‌లు ఉంటాయి. ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 13 వరకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. న్యూ చండీగఢ్‌లోని పీసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్







స్టేడియంలో లీగ్‌ను అధికారికంగా ప్రారంభించారు. పంజాబ్ నుంచి మరింత మంది ప్రతిభావంతులైన క్రికెటర్లను వెలుగులోకి తీసుకురావడమే ఈ లీగ్ ప్రధాన లక్ష్యమని పీసీఏ పేర్కొంది. తన స్వస్థలం ఫజిల్కాకు చెందిన గిల్ కూడా ఈ టోర్నీపై ఆశాభావం వ్యక్తం చేశాడు. 'పంజాబ్ ఎప్పటినుంచో గొప్ప క్రికెటర్లను భారత జట్టుకు అందిస్తోంది. ఈ లీగ్ ద్వారా మరింత మంది ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని నమ్ముతున్నా' అని గిల్ తెలిపాడు.

**అదే లక్ష్యం..**

షేర్-ఇ-పంజాబ్ టీ20 లీగ్‌లో రౌండ్ రాబిన్ విధానంలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఒక్కో ఫ్రాంచైజీకి ఒక మార్కీ ప్లేయర్‌తో పాటు కనీసం ఇద్దరు ఐకాన్ ప్లేయర్లను తీసుకునే అవకాశం ఉంటుంది. ప్రతి జట్టుకు రూ.45 లక్షల బడ్జెట్ కేటాయించగా.. గరిష్ఠంగా 20 మంది ఆటగాళ్లతో స్క్వాడ్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు.
యువ క్రికెటర్లకు స్టార్ ఆటగాళ్లతో కలిసి ఆడే అవకాశం కల్పించి.. వారిని ఉన్న త స్థాయి క్రికెట్‌కు సిద్ధం చేయడమే ఈ లీగ్ ప్రధాన ఉద్దేశమని పీసీఏ భావిస్తోంది.
పం జాబ్ క్రికెట్‌కు మరింత మంది ప్రతిభావంతులను అందించే వేదికగా షేర్-ఇ-పంజాబ్ టీ20 లీగ్‌ను తీర్చిదిద్దాలని భావిస్తోంది.

# ఢిల్లీ క్యాపిటల్స్‌లో కీలక మార్పులు కోచింగ్

## బృందంలో గంగూలీ యువరాజ్ సింగ్

ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. భారత క్రికెట్ దిగ్గజాలు సౌరభ్ గంగూలీ, యువరాజ్ సింగ్ బెంగళూరులోని జస్ట్ క్రికెట్ అకాడమీలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో కనిపించడంతో ఈ చర్చ మొదలైంది. డీసీ హెడ్ ఆఫ్ క్రికెట్‌గా గంగూలీ మళ్లీ బాధ్యతలు నిర్వర్తించనున్నాడంటూ గత కొంతకాలంగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా యువీ, గంగూలీ ఢిల్లీ శిక్షణ శిబిరంలో కనిపించడంతో సహాయక బృందంలో భారీ మార్పులు ఉండొచ్చన్న వార్తలకు మరింత బలం చేకూరింది. ఈ శిక్షణ శిబిరంలో యువరాజ్ నెట్స్ వద్దే ఉండి యువ బ్యాటర్లకు సాంకేతిక సూచనలు చేశాడు. ముఖ్యంగా పవర్ హిట్టింగ్ మెరుగుపరుచుకోవడంపై




ప్లేయర్లకు సలహాలు ఇస్తూ కనిపించాడు. మరోవైపు గంగూలీ జట్టు కూర్పు, భవిష్యత్ ప్రణాళికలపై దృష్టి సారించినట్లు సమాచారం. భారత మాజీ లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా కూడా శిబిరంలో పాల్గొని స్థానిక బౌలర్ల ప్రతిభను పరిశీలించాడు. అయితే ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ మాత్రం ఈ విషయం గురించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కాగా గంగూలీ మరో సారి జట్టులో కీలక బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ ఆఫ్ క్రికెట్‌గా వ్యూహాత్మక వ్యవహారాలను పర్యవేక్షించే అవకాశం ఉంది. ఇక యువరాజ్ సింగ్ ఐపీఎల్‌లో తొలిసారి బ్యాటింగ్ మెంటార్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.
ఇటీవల కాలంలో యువరాజ్ సింగ్ పలువురు యువ బ్యాటర్లకు మెంటార్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ వంటి ఆటగాళ్లు అతడి సూచనలను ప్రశంసించారు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటింగ్ విభాగానికి యువరాజ్ మార్గదర్శకత్వం కలిసొస్తుందని ఫ్రాంచైజీ భావిస్తున్నట్లు సమాచారం. వచ్చే సీజన్ నుంచి జేఎస్‌డబ్ల్యూ సంస్థ పూర్తిస్థాయి నిర్వహణ బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో సపోర్ట్ స్టాఫ్‌తో పాటు ఆటగాళ్ల ఎంపికలోనూ భారీ మార్పులు ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఐపీఎల్ టైటిల్ గెలవని ఢిల్లీ క్యాపిటల్స్.. ఈసారి పక్కా ప్రణాళికతో బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఢిల్లీ అభిమానులకు మరో గుడ్ న్యూస్ కూడా ఉంది. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నుంచి స్టార్ ప్లేయర్ రిషభ్ పంత్‌ను తిరిగి జట్టులోకి తీసుకొచ్చే ప్రక్రియను ఫ్రాంచైజీ పూర్తి చేసింది. గంగూలీ వ్యూహాలు.. యువరాజ్ బ్యాటింగ్ మంత్రాలు.. పంత్ నాయకత్వం కలిస్తే ఢిల్లీ క్యాపిటల్స్ రూపురేఖలు పూర్తిగా మారే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది.

# టీమిండియా ఇన్నింగ్స్ డిక్లేర్

## నబీ సిరాజ్ చెలరేగేనా




వామప్ మ్యాచ్‌లో దేవ్‌దత్ పడిక్కల్(142 నాటౌట్) భారీ శతకంతో కోలుకున్న భారత జట్టు ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. రెండోరోజు ఓవర్ నైట్ స్కోర్ 357/6 వద్దే ఆటను ఆపేసిన టీమిండియా.. శ్రీలంకను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన లంకను పేసర్లు అకీబ్ నబీ, సిరాజ్‌లు వికెట్ల వేటతో దెబ్బకొడితే మ్యాచ్‌పై భారత్ పట్టు సాధించడం ఖాయం.
శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌కు సన్నాహక మ్యాచ్‌లో భారత జట్టు ఆదిలో తడబడినా చివరకు నిలబడింది. మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా(142 నాటౌట్) భారీ శతకంతో రెచ్చిపోయాడు. కేఎల్ రాహుల్(41), రవీంద్ర జడేజా(63 రిటైర్డ్ హర్ట్)లతో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన పడిక్కల్.. ఆఖరి ఓవర్ వరకూ క్రీజునంటుకుపోయాడు.
మానవ్ సుతార్(41) సైతం గొప్పగా ఆడడంతో టీమిండియాను ఆలౌట్ చేయాలనుకున్న లంక బౌలర్ల ఆశలు ఆవిరయ్యాయి. ఓవర్‌నైట్ స్కోర్ 357/6తో రెండో రోజు ఆటను ముగించిన భారత్.. మూడో రోజు తొలి బంతికి ముందే ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలెట్టిన లంక 3 ఓవర్లకు ఏడు పరుగులు చేసింది. ప్రస్తుతానికి లంక 13 పరుగుల ఆధిక్యంలో ఉంది.

# శ్రీలంక ఎలెవన్‌తో వార్మప్ మ్యాచ్

## టీమిండియా ఘన విజయం




శ్రీలంక ఎలెవన్‌తో కొలంబో వేదికగా జరిగిన మూడు రోజుల వార్మప్ టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మూడో రోజు 207 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా.. 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. యశస్వి జైస్వాల్(61లి) హాఫ్ సెంచరీ చేసి రిటైర్డ్ హర్ట్ అయ్యాడు. గాయం బారిన పడిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్(44) నేడు బ్యాట్ పట్టాడు. స్టార్ బౌలర్ సిరాజ్(32లి) కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆఖరిలో హ్యాట్రిక్ సిక్సర్లు బాది ఆశ్చర్యపరిచాడు. శ్రీలంక ఎలెవన్ బౌలర్లలో కేషారా 2 విశ్వా ఫెర్నాండో, రమేశ్ మెండీస్ తలొక వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక ఎలెవన్ 363/8 వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. తొలి రోజు వికెట్లు తీయడానికి ఇబ్బంది పడిన భారత బౌలర్లు.. రెండో రోజు రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 357/6 వద్ద డిక్లేర్ ఇచ్చింది. దేవదత్ పడిక్కల్(142లి) సూపర్ సెంచరీ చేశాడు. రవీంద్ర జడేజా(63లి) రాణించాడు. రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక ఎలెవన్ 200/6 వద్ద డిక్లేర్ ప్రకటించింది. తొలి ఇన్నింగ్స్‌తో కలిపి 207 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా.. అద్భుతంగా ఛేదించింది.

# బంగ్లాదేశ్ పర్యటనకు టీమిండియా

## కేంద్రం అనుమతి కోరనున్న బీసీసీఐ

భారత క్రికెట్ జట్టు బంగ్లాదేశ్ పర్యటనపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరాలని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో బోర్డు సొంతంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, త్వరలోనే కేంద్రాన్ని సంప్రదించనున్నట్లు బీసీసీఐ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. అయితే తమ దేశానికి రావాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) ఇప్పటికే బీసీసీఐకి లేఖ రాసిన సంగతి తెలిసిందే. రెండు దేశాల క్రికెట్ బోర్డుల మధ్య నిరంతరం సంప్రదింపులు జరుగుతున్నాయని బీసీసీఐ అధికారి తెలిపారు. త్వరలోనే పర్యటనపై మరింత స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 15 వరకు భారత్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌కు బంగ్లాదేశ్ షెడ్యూల్ విండోను కేటాయించింది. ఇందులో మూడు వన్డేలు, మూడు టీ20లు ఉన్నాయి. సెప్టెంబర్ 1, 3, 6 తేదీల్లో వన్డేలు.. సెప్టెంబర్ 9, 12, 13 తేదీల్లో టీ20లు జరగాల్సి ఉంది. ఆగస్టు 28న భారత జట్టు బంగ్లాదేశ్‌కు చేరుకోవాల్సి ఉంది. అయితే కేంద్ర ప్రభుత్వ అనుమతిపైనే పర్యటన ఆధారపడి ఉన్నట్లు సమాచారం.

**ముస్తాఫిజుర్ వివాదంతోనే..**

భారత్-బంగ్లాదేశ్ క్రికెట్ సంబంధాల్లో గత కొంతకాలంగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ పర్యటనపై అనిశ్చితి కొనసాగుతోంది. 2026 ఐపీఎల్ వేలంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ రూ.9.20 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే ఆ తర్వాత బీసీసీఐ ఆదేశాలతో అతడిని జట్టు నుంచి విడుదల చేయాల్సి వచ్చింది. ఈ పరిణామంపై బంగ్లాదేశ్ తీవ్రంగా స్పందించింది. అనంతరం భద్రతా కారణాలను చూపుతూ 2026 టీ20 ప్రపంచకప్ కోసం భారత పర్యటనకు తమ




జట్టు రాదని బీసీబీ ప్రకటించింది. బంగ్లాదేశ్ మ్యాచ్‌లను భారత్ నుంచి ఇతర వేదికలకు మార్చాలని ఐసీసీని కోరింది. ఈ వివాదం అంతర్జాతీయ క్రికెట్‌కే పరిమితం కాలేదు. ముస్తాఫిజుర్ వ్యవహారం నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారం, ప్రచారాన్ని ఆ దేశ ప్రభుత్వం నిరవధికంగా నిలిపివేసింది.

**గతంలోనూ వాయిదా..**

భారత జట్టు 2025 ఆగస్టులో బంగ్లాదేశ్‌లో మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే అంతర్జాతీయ క్రికెట్ కట్టుబాట్లు, షెడ్యూల్ సౌలభ్యం కారణంగా ఆ పర్యటనను 2026 సెప్టెంబర్‌కు వాయిదా వేశారు. ఇప్పుడు ఈ సిరీస్ ఇరు దేశాల క్రికెట్ సంబంధాలకు కీలకంగా మారింది. బంగ్లా-భారత్ మధ్య మ్యాచ్ నిర్వహించాలని బీసీబీ పట్టుదలగా ఉంది. ఇరు బోర్డుల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్రం నుంచి వచ్చే నిర్ణయంపైనే సిరీస్ భవితవ్యం ఆధారపడి ఉంది. ఈ పర్యటన జరిగితే గత కొంతకాలంగా దెబ్బతిన్న భారత్-బంగ్లాదేశ్ క్రికెట్ సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావడానికి ఉపయోగపడుతుందని బీసీబీ ఆశిస్తోంది.

## విజయ్ సేతుపతి స్లమ్ డాగ్ నుంచి అదిరిపోయే

## అప్డేట్ ఇంటెన్స్ లుక్‌లో టబు

కోలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్లమ్ డాగ్'పై మరోసారి ఆసక్తి పెరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన సమయంలోనే విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబినేషన్ కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే సినిమా నిర్మాణం అనుకున్న దానికంటే ఎక్కువ సమయం తీసుకోవడంతో విడుదల ఆలస్యమవుతూ వచ్చింది. కొంతకాలం పాటు చిత్రబృందం నుంచి ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో సినిమాపై చర్చ కూడా తగ్గిపోయింది. తాజాగా మేకర్స్ మళ్లీ ప్రమోషన్ మొదలు పెట్టడంతో 'స్లమ్ డాగ్' మరోసారి వార్తల్లో నిలుస్తోంది. ఈ సినిమా నుంచి తాజాగా సీనియర్ నటి టబుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్న టబును 'గౌరి హెగ్డే' అనే పాత్రలో పరిచయం చేశారు. పోస్టర్‌ను పరిశీలిస్తే టబు పాత్ర సినిమాకు చాలా కీలకంగా ఉండబోతుందనే ఆసక్తి కలుగుతోంది. ఆమె పాత్ర స్వభావం, కథలో ఎలాంటి మలుపులు తీసుకురాబోతుందనే విషయాలను మాత్రం మేకర్స్ ప్రస్తుతానికి సీక్రెట్‌గా ఉంచారు. అంతేకాదు.. టబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్‌ను ఆగస్టు 10న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ గ్లింప్స్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం సాలిడ్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. పూరి జగన్నాథ్ సినిమాల్లో కనిపించే మాస్ ఎలిమెంట్స్‌కు విజయ్ సేతుపతి నటన తోడవడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే మంచి బజ్ ఉంది. ఈ సినిమాను జేబీ మోషన్ పిక్చర్స్, ఛార్మి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటివరకు ఆలస్యం కారణంగా సైలెంట్‌గా ఉన్న 'స్లమ్ డాగ్' నుంచి వరుస అప్‌డేట్స్ రాబోతున్నట్లు తెలుస్తోంది. టబు గ్లింప్స్‌తో మొదలైన ఈ కొత్త ప్రమోషన్ క్యాంపెయిన్.. రాబోయే రోజుల్లో మరిన్ని ఆసక్తికరమైన అప్డేట్స్‌తో సినిమాపై హైప్‌ను పెంచే అవకాశం ఉంది.







## ఓటీటీలోకి స్పైడర్ మ్యాన్ బ్రాండ్ న్యూ డే రూ.12 వేల

### కోట్ల వసూళ్లతో దూసుకెళ్తున్న మూవీ స్ట్రీమింగ్ ఎప్పుడంటే

మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ సోనీ పిక్చర్స్ కాంబినేషన్‌లో టామ్ హాలండ్ హీరోగా తెరకెక్కిన మోస్ట్ అవైటెడ్ సూపర్ హీరో మూవీ 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ముఖ్యంగా భారతదేశంలోనూ స్పైడర్ మ్యాన్‌కు ఉన్న క్రేజ్ మరోసారి స్పష్టమైంది. భారత్‌లో ఐమాక్స్ స్క్రీన్లు అందుబాటులో లేకపోయినప్పటికీ 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' తొలి మూడు రోజుల్లోనే సుమారు రూ.309 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు సమాచారం. దీంతో ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లోనూ స్పైడీ దూకుడు కొనసాగుతోంది. విడుదలైన వారం రోజులు పూర్తికాకముందే ఈ చిత్రం 1 బిలియన్ డాలర్ల గ్రాస్ మార్క్‌ను అందుకున్నట్లు తెలుస్తోంది. 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' తర్వాత ఇంత వేగంగా ఈ మైలురాయిని చేరుకున్న చిత్రాల్లో ఇదొకటిగా నిలిచింది. ప్రస్తుతం ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.12 వేల కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు సమాచారం. ఇదే జోరు కొనసాగితే త్వరలోనే 2 బిలియన్



డాలర్ల క్లబ్‌లోకి కూడా అడుగుపెట్టే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. థియేటర్లలో రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకెళ్తున్న 'బ్రాండ్ న్యూ డే' ఓటీటీ రిలీజ్‌పై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా సెప్టెంబర్ చివరి వారంలో లేదా అక్టోబర్ 2026లో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే, థియేట్రికల్ రన్ ఎంతకాలం కొనసాగుతుందనే దానిపై ఓటీటీ విడుదల తేదీ ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం సినిమా భారీ వసూళ్లు సాధిస్తున్న నేపథ్యంలో డిజిటల్ రిలీజ్‌ను కొంత ఆలస్యం చేసే అవకాశం కూడా ఉందనే ప్రచారం జరుగుతోంది. సోనీ పిక్చర్స్‌కు సంబంధించిన గ్లోబల్ డిజిటల్ డీల్ ప్రకారం ఈ సినిమా థియేట్రికల్ రన్ పూర్తైన తర్వాత నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే భారతదేశానికి సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ విషయంలో మాత్రం పరిస్థితి కొంత భిన్నంగా ఉండొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఇండియాలో మార్వెల్‌కు సంబంధించిన పలు సినిమాలు, ముఖ్యంగా వీజఖ కంటెంట్ జియోహాట్‌స్టార్‌లో అందుబాటులో ఉంది. 'స్పైడర్ మ్యాన్: నో వే హోమ్' కూడా అక్కడే స్ట్రీమింగ్ అవుతోంది. దీంతో 'బ్రాండ్ న్యూ డే' కూడా భారతీయ ప్రేక్షకుల కోసం జియోహాట్‌స్టార్‌లోకి వచ్చే అవకాశాలను కొట్టిపారేయలేమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అయితే నెట్‌ఫ్లిక్స్, జియో హాట్‌స్టార్‌లో ఏ ప్లాట్‌ఫామ్ ఈ సినిమా డిజి టల్ హక్కులను దక్కించుకుంటుందనే విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## మహేశ్‌బాబు పుట్టినరోజు వేళ శుభాకాంక్షల వెల్లువ

## చిరంజీవి పవన్ వెంకటేష్ ప్రత్యేక విషెస్

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేశ్‌బాబు పుట్టిన రోజు సందర్భంగా సోషల్ మీడియా మొత్తం శుభాకాంక్షలతో హోరెత్తుతోంది. ఆగస్టు 9న మహేశ్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని సినీ ప్రముఖులు, అభిమానులు ఆయనకు ప్రత్యేకంగా విషెస్ చెబుతున్నారు. మహేశ్ సినీ ప్రయాణం, సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ పలువురు స్టార్ హీరోలు ఆయనపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి మహేశ్‌బాబుకు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్ ఎదుగుదలను ఎన్నో ఏళ్లుగా చూస్తూ రావడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని చిరంజీవి పేర్కొన్నారు. భారతీయ సినిమాలో అత్యంత ప్రేమాభిమానాలు పొందుతున్న ప్రముఖ నటుల్లో ఒకరిగా మహేశ్ ఎదగడం గర్వంగా ఉందని అన్నారు. భగవంతుడు ఎల్లప్పుడూ మహేశ్‌ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు చిరంజీవి తెలిపారు. మరోవైపు మహేశ్‌బాబుకు శుభాకాంక్షలు చెబుతూ పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ కూడా ప్రత్యేక సందేశాన్ని పంచుకుంది. సూపర్‌స్టార్ మహేశ్‌బాబుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఆయనకు మంచి ఆరోగ్యం, సంతోషం, మరెన్నో విజయాలు దక్కాలని ఆకాంక్షించింది. ముఖ్యంగా మహేశ్‌బాబు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రశంసించారు. చిన్నారులకు సహాయం చేయడంలో ఆయన చూపిస్తున్న నిబద్ధత, మానవతా దృక్పథం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోందని పేర్కొన్నారువిక్టరీ వెంకటేష్ కూడా తనదైన శైలిలో మహేశ్‌బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'నా చిన్నోడు మహేష్' అంటూ ఆప్యాయంగా సంబోధించిన వెంకటేష్.. మహేశ్ జీవితంలో ఎల్లప్పుడూ ప్రేమ, నవ్వులు నిండాలని ఆకాంక్షించారు. అంతేకాదు, మహేశ్ నటిస్తున్న 'వారణాసి'పై కూడా వెంకటేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమాలో రుద్ర పాత్రలో మహేశ్ రగ్గడ్‌గా, హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నాడని ప్రశంసించారు. వచ్చే ఏడాది 'వారణాసి'తో మహేశ్ ప్రపంచాన్ని ఏలబోతున్నాడని పేర్కొంటూ.. ఆ సినిమాను చూసేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు. మహేశ్‌బాబు ప్రస్తుతం దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి'లో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మహేశ్ లుక్స్ ఇప్పటికే అభిమానుల్లో భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. రుద్ర పాత్రలో మహేశ్ కనిపించిన తీరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా అభిమానులు కూడా భారీ ఎత్తున సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్నారు. థియేటర్లలో ఆయన పాత సినిమాల రీ-రిలీజ్‌లు, ప్రత్యేక కార్యక్రమాలు, సోషల్ మీడియాలో ట్రెండ్స్‌తో సూపర్‌స్టార్ బర్త్‌డేను ఘనంగా జరుపుకుంటున్నారు.



## వైజాగ్ సినీ ప్రియులకు గుడ్ న్యూస్

### విశాఖలో ఏఏఏ సినిమాస్'ని ఘనంగా ప్రారంభించిన అల్లు అర్జున్



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన థియేటర్ల వ్యాపారాన్ని మరింత విస్తరిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ నగరమైన విశాఖపట్నంలో అత్యాధునిక హంగులతో కూడిన 'ఏఏఏ సినిమాస్' మల్టీప్లెక్స్‌ను ప్రారంభించారు. వైజాగ్‌లోని ఇనార్బిట్ మాల్ వేదికగా ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక థియేటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఏషియన్ సినిమాస్ తో కలిసి అల్లు అర్జున్ ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకువెళ్తున్నారు. ఈ మల్టీప్లెక్స్ విశాఖ సినీ ప్రియులకు ఒక సరికొత్త మరియు ప్రపంచస్థాయి సినిమా అనుభూతిని అందించనుంది.

ఇది ఆంధ్రప్రదేశ్లోనే అతిపెద్ద ఎల్ఈడీ సినిమా స్క్రీన్ అని తెలుస్తుంది. భారత దేశంలోనే మొట్టమొదటి ఎల్ఈడీ ప్రొజెక్షన్ క్యూ-లక్సన్ స్క్రీన్‌ను ఇందులో అమర్చారు. మొత్తం 8 స్క్రీన్లతో, 1,556 సీటింగ్ సామర్థ్యంతో పాటు విఐపి అతిథుల కోసం ప్రత్యేకంగా 'ఐకాన్ స్టార్ లాంజ్' మరియు '82 లాంజ్'లను ఏర్పాటు చేశారు.

## అల్లరి నరేష్ కొత్త సినిమా రంభ

## ఊర్వశి మేనక టీజర్ డేట్ ఫిక్స్

టాలీవుడ్ కామెడీ కింగ్ అల్లరి నరేష్ తన సిగ్నేచర్ కామెడీ జోనర్‌తో మరోసారి ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడానికి సిద్ధమయ్యారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక' ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్‌ను విడుదల చేశారు. ఈ సినిమా నుంచి ఆగస్టు 11న టీజర్ విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. టీజర్ డేట్‌లో మాత్రమే చిన్న సర్దుబాటు... ఎంటర్‌టైన్‌మెంట్‌లో మాత్రం ఎలాంటి సర్దుబాట్లు ఉండవు" అంటూ చిత్ర యూనిట్ ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. ఈ చిత్రానికి సంబంధించిన మోస్ట్ అవేటెడ్ టీజర్ ఆగష్టు 11న గ్రాండ్‌గా లాంచ్ కానుంది. అల్లరి నరేష్ పాత కామెడీ టైమింగ్‌ను గుర్తుచేసేలా ఈ సినిమా ఉండబోతుందని పోస్టర్లు చూస్తేనే అర్థమవుతోంది. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరసన సురభి హీరోయిన్‌గా నటిస్తుండగా, చంద్రమోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. హాస్య మూవీస్ మరియు అన్నపూర్ణ స్టూడియోస్ పతాకాలపై రాజేష్ దండా, లెమన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అల్లరి నరేష్ మార్క్ ఫుల్-ఆన్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో రాబోతున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 4, 2026న ఘనంగా విడుదల కానుంది. థియేటర్లలో నవ్వుల వర్షం కురిపించేందుకు రెడీ అవుతున్న ఈ సినిమా టీజర్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## వీసా కారణంగా సిడ్నీ స్టేజ్ షో రద్దు అభిమానులకు

## క్షమాపణలు చెప్పిన మోహన్ లాల్

ఆస్ట్రేలియాలోని సిడ్నీ వేదికగా జరగాల్సిన తన లైవ్ స్టేజ్ షో వీసా సమస్య కారణంగా వాయిదా పడటంతో మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఊహించని పరిణామం పట్ల ఆయన అభిమానులకు, నిర్వాహకులకు క్షమాపణలు చెబుతూ సింగపూర్ నుండి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. తన 50 ఏళ్ల సినీ కెరీర్‌లో ఇలాంటి పరిస్థితి ఎదురు కావడం ఇదే మొదటిసారి అని ఆయన పేర్కొన్నారు. సింగపూర్ లో ఉన్న తనకు ఆస్ట్రేలియా వీసా సమయానికి రాకపోవడం వల్లనే తాను సిడ్నీ వెళ్లలేకపోయానని, అయితే సింగర్ కేఎస్ చిత్రతో సహా మిగతా బృందమంతా ఇప్పటికే సిడ్నీ చేరుకున్నారని ఆయన తెలిపారు. ఇది టెక్నికల్ లేదా క్లెరికల్ పొరపాటు కావచ్చని, దీనికి ఎవరిని తాను బ్లేమ్ చేయదలచుకోలేదని, ఈ తప్పు పూర్తిగా తనదేనంటూ మొత్తం బాధ్యతను తానే మోస్తున్నట్లు మోహన్ లాల్ స్పష్టం చేశారు. ఈ ప్రదర్శన కోసం చాలా దూరం నుండి డ్రైవ్ చేసుకుని వచ్చిన ప్రేక్షకులకు హృదయపూర్వక క్షమాపణలు తెలుపుతున్నానని, తాను పూర్తిగా అసహాయ స్థితిలో ఉన్నానని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. త్వరలోనే అదే టీమ్‌తో మళ్లీ సిడ్నీకి వచ్చి అద్భుతమైన షోను నిర్వహిస్తామని ఆయన అభిమానులకు గట్టి హామీ ఇచ్చారు.



## వెండితెరను వణికించేందుకు రాబోతున్న మీర్జాపూర్ ట్రైలర్ వచ్చేది ఆరోజే

భారతీయ ఓటీటీ చరిత్రలో సరికొత్త సంచలనాలు సృష్టించి, ప్రేక్షకులను విపరీతంగా అలరించిన మోస్ట్ పాపులర్ క్రైమ్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ 'మీర్జాపూర్' ఇప్పుడు బిగ్ స్క్రీన్ పైకి దూసుకొస్తోంది. ఓటీటీ నుంచి నేరుగా వెండితెరపైకి అడుగుపెడుతున్న ఈ భారీ చిత్రం 'మీర్జాపూర్: ది మూవీ' కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్నారుకాగా, సినిమాపై అంచనాలను తారాస్థాయికి తీసుకువెళ్లేందుకు మేకర్స్ తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి సంబంధించిన మోస్ట్ అవేటెడ్ ట్రైలర్‌ను ఆగష్టు 11న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో సోషల్ మీడియాలో అభిమానుల ఉత్సాహం తారస్థాయికి చేరింది. కాలీన్ భయ్యా (పంకజ్ త్రిపాఠి), గుడ్డు పండిట్ (అలీ ఫజల్) మరియు అందరితో పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే మున్నా భయ్యా (దివ్యేందు) వంటి ఐకనిక్ పాత్రలతో ఈ సినిమా తెరకెక్కుతోంది. కేవలం డిజిటల్ స్క్రీన్‌లకే పరిమితం కాకుండా, ఈసారి ఏకంగా వెండితెరపై పవర్-ప్యాక్డ్ యాక్షన్‌తోకానుంది.

## కొరియన్ కనకరాజు దూకుడు కొడుకు

### సినిమా హిట్‌పై నాగబాబు ఎమోషనల్ ట్వీట్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద జోరు చూపిస్తోంది. రాయలసీమ నేటివిటీకి కొరియన్ కల్చర్‌ను జోడించి తెరకెక్కించిన ఈ విభిన్నమైన కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఆగస్టు 7న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాకు తొలి షో నుంచే మంచి స్పందన రావడంతో కలెక్షన్ల పరంగా కూడా దూసుకెళ్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా.. సత్య తన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నారు. అనంతపురం జిల్లా పెనుగొండ నేపథ్యంలో సాగే ఈ కథలో కనకరాజు అనే పల్లెటూరి యువకుడిని ఓ కొరియన్ ఆత్మ ఆవహిస్తుంది. ఆ తర్వాత అతడి జీవితంలో చోటుచేసుకునే విచిత్రమైన పరిణామాలు, కామెడీ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. 'కొరియన్ కనకరాజు' విడుదలైన తొలి రోజే దాదాపు రూ.10.2 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మంచి ఆక్యుపెన్సీతో కొనసాగింది.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com